ప్రతి అక్షరం ప్రజల కోసం
www.prajapaksham.in
# ప్రజాపక్షం
PRAJAPAKSHAM ★★★★





ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

03

సంపుటి 08, సంచిక: 301 | బుధవారం | 01-10-2025 | ఖమ్మం
Published from: **Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar**
పేజీలు: 12+8 | వెల రూ. 5.00



# ట్యాంక్‌బండ్ పూలవనం

అంబరాన్నంటిన బతుకమ్మ ముగింపు వేడుకలు

700 బతుకమ్మలతో మహిళలు ప్రదర్శన

ఆకట్టుకున్న సచివాలయంపై '3డి మ్యాప్ లేజర్ షో'

ప్రజాపక్షం/హైదరాబాద్

రంగురంగుల పువ్వులతో 'సద్దుల బతుకమ్మ' అంగరంగ వైభవంగా జరిగింది. చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ మంగళవారంతో ముగిసింది. అరమరికలేని సంతోషం, పూల పరిమళం, బతుకమ్మల అందాలు కలిసిపోయి ట్యాంక్‌బండ్ తీరం ఒక పూల మేళవింపుగా కనిపించింది. ముగింపు రోజున ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్ని తాకాయి. అమర వీరుల స్మారకం నుంచి ట్యాంక్‌బండ్ వద్ద బతుకమ్మ ఘాట్ వరకు దాదాపు 700 బతుకమ్మలతో మహిళలు ప్రదర్శన నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ, టూరిజం కార్పొరేషన్ ఎండి క్రాంతి, సంగీత నాటక అకాడమీ చైర్మన్ అలేఖ్య పుంజాల, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారధ, హైదరాబాద్ కలెక్టర్ హరి చందన, తరువాయి 12లో





## లద్దాఖ్ సమస్య పరిష్కరించాలి

సిపిఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ నారాయణ

**న్యూఢిల్లీ:** లద్దాఖ్ సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సిపిఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ దిశగా వెంటనే సంబంధిత వాటాదారులతో సంప్రదింపులు జరపాలని సూచించారు. లద్దాఖ్‌లో కొనసాగుతున్న ఉద్రిక్తత, పాలనాపరమైన అనిశ్చితి స్థానిక ప్రజల జీవనోపాధి , ప్రజాస్వామ్య హక్కులను ప్రభావితం చేస్తోందని నారాయణ పేర్కొన్నారు. ప్రభుత్వం రాజ్యాంగ రక్షణ, తరువాయి 2లో



## సాధారణం కంటే 8 శాతం అధికం

- ఫలవంతంగా ముగిసిన నాలుగు నెలల్లో వర్షాకాలం
- ఈ ఏడాది 937.2 మి.మీ. వర్షపాతం నమోదు

**న్యూఢిల్లీ:** నాలుగు నెలల వర్షరుతువు ఈ ఏడాది ఎంతో ఫలవంతంగా ముగిసింది. ఈ ఏడాది వర్షాలు తారెత్తించి కొంత నష్టం చేసినాగానీ సాధారణంకంటే ఎనిమిదిశాతం అధికవర్షపాతం నమోదైంది. భారత వాతావరణ శాఖ అధిపతి మృత్యుంజయ్ మహాపాత్ర మంగళవారం తరువాయి 2లో



## మళ్లీ ఉప్పొంగిన గోదావరి

- ప్రస్తుతం నీటి మట్టం 51 అడుగులు
- 3వ ప్రమాద హెచ్చరిక చేరువలో..

ప్రజాపక్షం/భద్రాచలం

భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాలుస్తోంది. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా నదికి వరద పోటెత్తడంగా మంగళవారం కడపటి వార్తలు అందే సమయానికి భద్రాచలం వద్ద 51 అడుగుల వరద నమోదైంది. మరో రెండు అడుగులు పెరిగి 53 అడుగులకు చేరుకుంటే చివరిదైన మూడో ప్రమాదహెచ్చరిక తరువాయి 2లో



మహానగరంలో

## మాంసం, మద్యం బంద్

దసరా రోజే గాంధీ జయంతి రావడంతో విక్రయాలపై నిషేధం విధించిన జిహెచ్ఎంసి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** దసరా పండుగ రోజున మాంసం, మద్యం బంద్ కానుంది. అదే రోజున గాంధీ జయంతి రావడంతో వీటిపై నిషేధం ఉండనుంది. ఆ రోజున నగర వ్యాప్తంగా మాంసం విక్రయాలపై సంపూర్ణ నిషేధం విధిస్తున్నట్లు జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఉత్తర్వులు తరువాయి 2లో

## లద్దాఖ్ ప్రజలకు మోదీ తీవ్ర ద్రోహం

కాల్పుల్లో నలుగురు నిరసనకారులు మృతిచెందడంపై న్యాయ విచారణ జరపాలి : కాంగ్రెస్ డిమాండ్



**న్యూఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లద్దాఖ్ ప్రజలకు తీవ్ర ద్రోహం చేశారని కాంగ్రెస్ ఆరోపించింది. కేంద్రపాలిత ప్రాంతంలో పోలీసుల జరిపిన కాల్పుల్లో నలుగురు నిరసనకారుల మృతిచెందడంపై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. బుధవారం లద్దాఖ్‌లో చెలరేగిన హింసాకాండలో మృతిచెందిన వారిలో కార్గిల్ యుద్ధవీరుడు తేవాంగ్ థార్చిన్ కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో తార్చిన్ మృతి పట్ల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్‌గాంధీ ఇద్దరూ తమ సోషల్ మీడియా మీడియాలో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. లద్దాఖ్ దుఃఖం మొత్తం దేశం దుఃఖమని పేర్కొన్న తార్చిన్ తండ్రి ఎక్స్‌లో పోస్టు చేసిన వీడియోను ఖర్గే పోస్టు షేర్ చేశారు. 'షాహీద్ తేవాంగ్ థార్చిన్ కార్గిల్ యుద్ధంలో భారత మాత పట్ల తన విధిని నెరవేర్చాడు... దానికి ప్రతిఫలంగా అతనికి ఏమి లభించింది? లడాఖ్‌లో మోదీ ప్రభుత్వం నుండి బుల్లెట్ వర్షం కురిసింది. తండ్రి కూడా సైన్యంలో ఉన్నాడు. కొడుకు కూడా సైన్యంలో ఉన్నాడు' అని ఖర్గే అన్నారు. గల్వాన్‌లోని లద్దాఖ్‌లో ఎల్ఏసి వద్ద 20 మంది సాహస సైనికులు దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసినా కూడా మోదీ జీ స్వయంగా చైనాకు క్లీన్ చిట్ ఇచ్చారు! ఆయన మన ధైర్య సైనికుల పరాక్రమాన్ని గుర్తుంచుకోకపోతే, ఇప్పుడు ఏ అవకాశం ఉంది? చైనాకు క్లీన్ చిట్ ఇవ్వగలిగిన వారు, మన తేవాంగ్ థార్చిన్ వంటి ధైర్య సైనికుల బలిదానానికి వారు ఎలాంటి గౌరవం చూపుతారు! ' అని ఖర్గే ప్రశ్నించారు. ఇది బిజెపి శూన్య జాతీయవాదమని పేర్కొన్నారు. దక్షిణ అమెరికాలో నాలుగు దేశాల పర్యటనలో ఉన్న రాహుల్‌గాంధీ కూడా థార్చిన్ తండ్రి వీడియోను పోస్ట్ చేశారు. 'తండ్రి సైన్యంలో, కొడుకు సైన్యంలో దేశభక్తి వారి రక్తంలో ప్రవహిస్తుంది. అతను లడాఖ్, హక్కుల కోసం తరువాయి 2లో



## రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు తగ్గాయ్

- నిర్మూలనకు ముందస్తు చర్యలు చేపట్టడం వల్లేనని ఆరోగ్యశాఖ వెల్లడి
- పవర్‌పాయింట్ ద్వారా ప్రభుత్వ చర్యలు మంత్రి రాజనర్సింహకు వెల్లడి

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలో సీజనల్ వ్యాధుల నిర్మూలనకు ముందస్తు నివారణ చర్యలు తీసుకోవడం ద్వారా కేసుల సంఖ్య తగ్గుముఖం పట్టిందని వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించింది. సీజనల్ వ్యాధుల నివారణపై హైదరాబాద్‌లోని రాజీవ్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ కార్యాలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని సీజనల్ వ్యాధుల నివారణ , ప్రభుత్వం తీసుకున్న చర్యలపైన పవర్ పాయింట్ ద్వారా మంత్రికి అధికారులు వివరించారు. సీజనల్ వ్యాధులు పూర్తి నియంత్రణలో ఉన్నాయని, గత సంవత్సరంతో పోలిస్తే సీజనల్ వ్యాధుల కేసులు తగ్గుముఖం పట్టాయని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీందర్ కుమార్ వెల్లడించారు. ఆరోగ్య శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజలల్లో అవగాహనను కల్పించామని వివరించారు. రాష్ట్రంలో అన్ని ఆసుపత్రులలో సీజనల్ రోగాలకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని వైద్య శాఖ తెలిపింది. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్ మాట్లాడుతూ సీజనల్ కేసులు నమోదు రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలని ఆదేశించారు.

## ఆర్థిక నేరగాళ్ల భరతం పడతాం

- తరచూ నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్
- భూ కబ్జాలపట్ల కఠినం
- చిన్నారులు, మహిళల జోలికి వస్తే ఊరుకునేది లేదు
- రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం
- హైదరాబాద్ సిపి సజ్జనార్ హెచ్చరిక

ప్రజాపక్షం/హైదరాబాద్



పీపుల్ వెల్ఫేర్ పోలీసు (పిడబ్ల్యూపి)నినాదంతో ముందుకెళ్తామని హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన విసి సజ్జనార్ అన్నారు. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంగళవారం ఆయన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..శాంతి భద్రతల విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. సైబర్ నేరాలపై అవగాహన, అప్రమత్తత కొరవడటంతో పాటు అత్యాశకు చాలామంది నష్టపోతున్నారని 'డబ్బులు ఊరికే రావు' కష్టపడి పనిచేసుకోవాల్సిందేనని సజ్జనార్ స్పష్టం చేశారు. నగరంలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటని, కానీ ఇక్కడ మనం డ్రగ్స్ సమస్యను ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. డ్రగ్స్ సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని సజ్జనార్ అన్నారు. ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న వారిపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. తరుచు నేరాలకు పాల్పడుతున్న వారిపై పిడి యాక్ట్ కూడా ప్రయోగిస్తామని సజ్జనార్ హెచ్చరించారు. భూ కబ్జాలకు పాల్పడే వారిపై కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. పాత నేరస్తులపై నిఘా పెట్టడంతో పాటు ఇతర రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకుని ముందుకు వెళతామని ఆయన అన్నారు.

**కల్తీపై యుద్ధం..**

మార్కెట్ ఇంటెలిజెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేసి కల్తీ నేరగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని సజ్జనార్ తెలిపారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని ఆయన అన్నారు. ట్రాఫిక్ సమస్యను తగ్గించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ సమస్య వల్ల సమయం తరువాయి 2లో

## హామీలు నెరవేరిస్తే బాకీ పడినట్లా!

- మిగులు రాష్ట్రాన్ని బిఆర్ఎస్ అప్పుల కుప్పగా మార్చింది
- ఆ పార్టీకి బకాయి అనే పదం ఎత్తే అర్హత లేదు
- టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం




ప్రజాపక్షం/హైదరాబాద్

మిగులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బిఆర్ఎస్‌కు బకాయి అనే పదం కూడా ఎత్తే అర్హత లేదని టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. బిఆర్ఎస్ చేసిన అప్పులు, వడ్డీలు కాంగ్రెస్ ప్రభుత్వం కడుతోందన్నారు. బకాయి కార్డు ప్రచారం ప్రజలు హాస్యాస్పదంగా చూస్తున్నారన్నారు. కాంగ్రెస్‌పై కుట్రపూరితంగా విష్రచారం చేస్తున్నాయని మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. గాంధీ భవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని మాజీ సిఎం కెసిఆర్ అప్పుల పాల్జేశారని విమర్శించారు. కెసిఆర్ చేసిన బాకీలను తమ ప్రభుత్వం కడుతోందన్నారు. మిగులు తెలంగాణ రాష్ట్రాన్ని బాకీ రాష్ట్రంగా మార్చిన ఘనత కెసిఆర్‌కే దక్కుతోందని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడం బాకీ పడినట్లా? అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు నెరవేరిస్తే బాకీ పడినట్లా? అని నిలదీశారు. తెలంగాణ ప్రజల ఆత్మహత్యలకు కారణం కెసిఆర్ ప్రభుత్వమేనని ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకులు డ్రామాలు చేస్తే ప్రజలు తిరుగబడతారని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. బిజెపితో బిఆర్ఎస్ కలిసే సంసారం చేస్తోందని విమర్శించారు. బిఆర్ఎస్, బిజెపి రెండు పార్టీలు కలిసి పదేళ్ల కాపురం చేశాయన్నారు. ఇప్పటికీ బిఆర్ఎస్, తరువాయి 2లో

# యుద్ధం ముగింపునకు సిద్ధం

- గాజాపై అమెరికా పరిష్కారానికి నెతన్యాహూ అంగీకారం
- ప్రజలు గాజా వదిలి ఎక్కడికీ వెళ్ళక్కరలేదు
- 72 గంటల్లో బందీలందరినీ విడుదల చేయాలి
- అంగీకరించకపోతే హమాస్ నిర్మూలనకు ట్రంప్ మద్దతు
- స్వతంత్ర పాలస్తీనాకు నెతన్యాహూ తిరస్కృతి
- ఖతార్ ప్రధానమంత్రికి క్షమాపణ



**వాషింగ్టన్:** గాజాలో యుద్ధం విరమణకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్,ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహూ అంగీకరించారు. గాజాలో యుద్ధ విరమణ, తదనంతరం పాలస్తినా పరిపాలన తీరుతెన్నులపై ట్రంప్ రూపొందించిన 20 అంశాల ప్రణాళికను నెతన్యాహూ అంగీకరించారు. ట్రంప్ ప్రణాళిక ప్రకారం గాజాలో పాలనకు ఒక తాత్కాలిక గవర్నమెంట్ బోర్డు ఏర్పాటు చేస్తారు. ఈ గవర్నమెంట్ బోర్డుకు ట్రంప్‌తో పాటు బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్ కూడా నాయకత్వ బాధ్యతల్లో ఉంటారు. గాజా ప్రజలు తమ స్వస్థలాన్ని వదిలి ఎక్కడికీ వలసలు వెళ్ళాల్సిన అవసరంలేదు. వారి వారి నివాస ప్రాంతాలలోనే ప్రజలు ఉండవచ్చు. ఈ ప్రణాళిక ఒప్పందాన్ని అంగీకరించిన 72 గంటల వ్యవధిలో బందీలందరినీ స్వాధీనం చేయాలి. ఇక ఈ ప్రణాళికకు హమాస్ అగ్రనాయకులు ఆమోదం తెలియజేయాల్సి ఉంది. ఒకవేళ ఈ ఒప్పంద ప్రణాళికను అంగీకరించకపోతే హమాస్‌ను సంపూర్ణంగా ఓడించి నిర్మూలించడానికి ఇజ్రాయెల్‌కు అమెరికా పూర్తి మద్దతు ఇస్తుంది. ఈ విషయాన్నే ట్రంప్ ఉద్ఘాటిస్తూ, హమాస్ గనుక ఈ శాంతి ప్రణాళికను అంగీకరించకపోతే వారిని తుడిచిపెట్టేందుకు ఇజ్రాయెల్ తీసుకునే చర్యలకు తాము పూర్తి మద్దతు ఇస్తామన్నారు. ఈ ప్రణాళికను అంగీకరించేందుకు హమాస్‌కు ట్రంప్ మూడు లేదా తరువాయి 2లో



## జూబ్లీహిల్స్ ఓటర్లు 3,98,982 మంది

జాబితా విడుదల చేసిన జిల్లా ఎన్నికల అధికారి కర్ణన్

ఉప ఎన్నికకు రాజకీయ పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి

ప్రజాపక్షం/హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం ఎన్నికల కమిషన్ కసరత్తు పూర్తి చేసింది. ఈ మేరకు ఉపఎన్నిక జరిగే నియోజకవర్గంలో తుది ఓటర్ల జాబితా విడుదలైంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలు స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక, పారదర్శక వాతావరణంలో జరగాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్ అన్నారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఆయన అధ్యక్షతన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కర్ణన్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం తరువాయి 12లో



# ప్రపంచం
WORLD NEWS

## పాకిస్థాన్‌లో పేలుడు
### పదిమంది మృతి

**కరాచీ :** పాకిస్థాన్ నైరుతీ ప్రాంతంలో మంగళవారం జరిగిన బాంబు దాడిలో పదిమంది మరణించారు. మరో 32 మంది గాయపడ్డారు. సమస్యాత్మకమైన బలూచిస్థాన్ రాష్ట్రంలో పారామిలిటరీకి వ్యతిరేకంగా ఈ బాంబుదాడి జరిగింది. బలూచిస్థాన్ రాజధాని క్వెట్టాలోని సరిహద్దు కానిస్టేబులరీ కేంద్ర కార్యాలయానికి సమీపంలో ఉన్న వీధిలో ఈ బాంబు పేలుడు సంభవించింది. గాయపడినవారిని వెంటనే ఆసుపత్రులకు తరలించారు. క్వెట్టా సివిల్ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ ప్రకటించారు. టెలివిజన్ ఫూటేజీ ప్రకారం ఈ ప్రాంతంలో చాలా బలమైన పేలుడు విస్ఫోటనం సంభవించింది. ఐతే ఈ దాడికి తామే కారణమని ఇంతవరకూ ఎవరూ ప్రకటించుకోలేదు. బలూచిస్థాన్‌లో తిరుగుబాటు గ్రూపులు తరచు విధ్వంసాలకు పాల్పడుతున్నాయి. భద్రతా దళాలపైన, ప్రభుత్వ ప్రాజెక్టులపైన దాడులు చేస్తున్నాయి.



## జావాలో కుప్పకూలిన స్కూలు భవంతి
### భారీగా మృతులు : శిథిల్లాల్లోంచి ఆర్తనాదాలు

**జావా :** ఇండోనేసియా తూర్పు జావాలో ఒక స్కూలు భవంతి కుప్పకూలిపోయింది. ఈ స్కూలులో చదువుతున్నవారంతా 12– 17 వయసుగల విద్యార్థినీ విద్యార్థులే. ఈ ప్రమాదంలో ముగ్గురు మరణించగా, మరో 99 మంది గాయపడ్డారు. 38 మంది గల్లంతయ్యారు. వీరంతా శిథిలాల్లో చిక్కుకున్నారు. శిథిల్లాలోంచి పిల్లల ఏడుపులు, దీనమైన అరుపులు బిగ్గరగా వినిపిస్తున్నాయి. గాయపడిన వారందరినీ ఆసుపత్రికి తరించి చికిత్స చేస్తున్నారు. వీరిలో చాలామంది పరిస్థితి విషమంగా ఉంది. శిథిల్లాల్లో చాలామంది ఉండిపోయారు. అందువల్ల మృతులసంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. సోమవారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. పెద్దసంఖ్యలో సహాయ సిబ్బంది శిథిలాలను తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. భారీ క్రేన్లు, తవ్వకం యంత్రాలను అక్కడికి రప్పించారు.

తూర్పుజావా పట్టణం సిడోయార్జోలోని అల్ ఖొజినీ ఇస్లామిక్ బోర్డింగ్ స్కూలు కుప్పకూలిన ఘటనలో 38 మంది టీనేజ్ కుర్రాళ్ళు శిథిలాల్లో చిక్కుకుపోయారు. వారిని వెలికితీసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఐతే వందలసంఖ్యలో విద్యార్థులు మరణించాల్సిన పెద్ద ప్రమాదం తప్పిపోయింది. ఒకవైపు భవంతి కూలిపోయిన సమయంలో అక్కడ చదువుకునే బాలికలు అనేకమంది కొంచెం దూరంగా ఉన్న గ్రౌండ్‌లో ప్రార్థనా కార్యక్రమంలో నిమగ్నమై ఉండటం వల్ల ఆ బాలికలందరూ ప్రాణాపాయం నుండి తప్పించుకున్నారు. ఇప్పటికే రెండు అంతస్తులో ఉన్న ఈ స్కూలు భవనం మరో రెండు అంతస్తులను భరించడానికి ఎంతమాత్రం బలంగా లేదు. పునాదులు బలహీనంగా ఉన్న కారణంగా స్కూలు భవనం కుప్పకూలిపోయింది.

## మోదీ తీవ్ర ద్రోహం
(మొదటి పేజీ తరువాయి)

నిలబడినప్పటికీ బిజెపి ప్రభుత్వం ఈ ధైర్యవంతుడైన దేశ కుమారుడిని కాల్చి చంపింది. తండ్రి బాధతో నిండిన కళ్ళు ఒక ప్రశ్న అడుగుతున్నాయి. ఈ రోజు దేశానికి సేవ చేసినందుకు ఇదేనా ప్రతిఫలం అని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు హిందీలో తన పోస్ట్‌లో అన్నారు. లడాఖ్‌లో జరిగిన ఈ హత్యలపై నిష్పాక్షిక న్యాయ విచారణ నిర్వహించాలని, దోషులకు అత్యంత కఠినమైన శిక్ష విధించాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. 'ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీ... మీరు లడాఖ్ ప్రజలను మోసం చేశారు. వారు వారి హక్కులను డిమాండ్ చేస్తున్నారు. వారితో సంభాషించండి హింస, భయం రాజకీయాలను ఆపండి' అని లోక్‌సభలో ప్రతిపక్షనేత హితవు పలికారు. లడాఖ్‌లో భద్రతా దళాల కాల్పుల్లో మరణించిన వారిలో మాజీ సైనికుడు థార్చిన్ కూడా ఉండటం దారుణమని కాంగ్రెస్ సోమవారం పేర్కొంది. థార్చిన్ సియాచిన్ హిమానీనదంలో పనిచేశారని, 1999 కార్గిల్ యుద్ధంలో ధైర్యంగా పోరాడారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ ఎక్స్‌లో పేర్కొన్నారు. లడాఖ్‌కు రాష్ట్ర హోదా, ఆరవ షెడ్యూల్ చేర్చాలని థార్చిన్ శాంతియుతంగా నిరసన తెలిపారని, అయితే కాల్పుల్లో ఆయనతో పాటు మరో ముగ్గురు మరణించడం అత్యంత బాధ, ఆగ్రహానికి గురిచేసే విషయమని రమేష్ అన్నారు.

## లద్దాఖ్ సమస్య పరిష్కరించాలి
(మొదటి పేజీ తరువాయి)

పర్యావరణ పరిరక్షణ, లద్దాఖ్ ప్రజలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. లద్దాఖ్ ప్రజల ఆందోళనలను విస్మరించినట్లయితే మరింత నైరాశ్యం, అశాంతికి దారితీస్తుందని నారాయణ హెచ్చరించారు. సమాఖ్య సూత్రాలు , ప్రజాస్వామ్య స్ఫూర్తికి అనుగుణంగా రాష్ట్ర హోదా, ఆరవ షెడ్యూల్ వర్తింపు, సమానాభివద్ధి డిమాండ్లను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చర్చలు స్వేచ్ఛాయుత వాతావరణంలో న్యాయబద్ధంగా జరిగేందుకు వీలు కల్పిస్తూ... నిర్ణీత చర్చల సమావేశానికి ముందే అరెస్టు చేయబడిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. లద్దాఖ్ ప్రజలలో స్థిరత్వం, విశ్వాసాన్ని కొనసాగించడానికి ప్రజాస్వామ్యయుత చర్చల ద్వారా శాంతియుత పరిష్కారం ఏకైక మార్గమన్న సీపీఐ దృఢవైఖరిని ఆయన పునరుద్ఘాటించారు.

## మద్యం బంద్ (మొదటి పేజీ తరువాయి)

జారీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అన్ని రిటైల్ మాంసం దుకాణాలు, చికెన్ సెంటర్లు, స్లాటర్ హౌస్‌లను (కబేళాలు) అక్టోబర్ 2న తప్పనిసరిగా మూసి ఉంచాలని ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు.మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా ఈ నిబంధనను పాటిస్తున్నట్లు కమిషనర్ తన ప్రకటనలో గుర్తుచేశారు. జిహెచ్ఎంసి చట్టం 1955, సెక్షన్ 533B కింద స్టాండింగ్ కమిటీ చేసిన తీర్మానం ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. ఈ ఉత్తర్వులను కఠినంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సాధారణంగా దసరా పండుగ రోజు మాంసం అమ్మకాలు అత్యధికంగా ఉంటాయి. ఈసారి గాంధీ జయంతి కారణంగా దుకాణాలు మూసివేయాలన్న ఆదేశాలు రావడంతో విక్రయదారులు ఆందోళన చెందుతున్నారు. పండుగ సీజన్‌లో వ్యాపారంపై తీవ్ర ప్రభావం పడుతుందని వారు వాపోతున్నారు. దీంతో మాంసం ప్రియులు దసరా వేడుకల కోసం ఒకరోజు ముందుగానే మాంసం కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.అదే విధంగా మద్యం షాప్‌లు కూడా బంద్ పాటించాలని ఎక్సైజ్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

(మొదటి పేజీ తరువాయి)

నాలుగు రోజులు గడువు విధించారు.

గాజాలో శాంతి సాధనకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ట్రంప్ తన ప్రణాళికను మొదట అరబ్, ముస్లిం దేశాల నాయకుల ముందుంచారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 80వ వార్షికోత్సవ సమావేశాల సందర్భంగా న్యూయార్క్‌లో విడిగా సెప్టెంబరు 23వ తేదీన జరిగిన సమావేశంలో గాజా యుద్ధ విరమణ, శాంతి ప్రణాళికకు అరబ్ ముస్లిం దేశాల నాయకులు అంగీకారం తెలియజేశారు. దీనిపై చర్చించేందుకు సోమవారం నెతన్యాహూ వాషింగ్టన్ వెళ్ళారు. ట్రంప్‌తో ముఖాముఖీ సమావేశంలో ఈ ప్రణాళికకు ఆయన అమోదం తెలియజేశారు. ఐతే పాలస్తీనా రాజ్యస్థాపనకు అంగీకరించలేదని, ఈ విషయంలో తాను విభేదించాననీ సమావేశానంతరం మీడియాతో నెతన్యాహూ చెప్పారు.

''నా ఉద్దేశం ప్రకారం మేం గాజాలో శాంతి సాధనకు చాలా దగ్గరకు వచ్చాం'' అని ట్రంప్ చెప్పారు. గాజాలో పాలస్తీనియన్లకు ఇలాంటి గతి పట్టినందుకు ప్రజలు బాధ్యత తీసుకోవాలని ట్రంప్ అన్నారు. ''ఒకవేళ ట్రంప్ ప్రణాళికను హమాస్ తిరస్కరిస్తే ఇజ్రాయెల్ తన పని పూర్తిచేస్తుంది, మేం ఈ పని పూర్తిచేయకుండా ఊరికే కూర్చోం, కఠినతర మార్గాల్లో హమాస్‌ను లొంగదీస్తాం'' అన్నారు.

**ఖతార్ ప్రధానమంత్రికి నెతన్యాహూ క్షమాపణ**
**త్వరలో ట్రంప్ రాజీ సమావేశం**

దోహాపై సెప్టెంబరు 9వ తేదీన సైనికదాడి చేసినందుకు

# యుద్ధం ముగింపునకు సిద్ధం

గాను ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమన్ నెతన్యాహూ ఖతార్ ప్రధానమంత్రి అల్ థానీకి క్షమాపణ తెలియజేశారు. ఇకమీదట ఇలాంటి దాడులు జరగబోవని హామీ ఇచ్చారు. దీంతో ఖతార్ ప్రధానమంత్రి హర్షం ప్రకటించారు. మధ్యప్రాచ్య ప్రాంతీయ భద్రతకు, స్థిరత్వానికి ఖతార్ అర్థవంతమైన మద్దతు ఇస్తుందని ఈ సందర్భంగా అల్ థానీ చెప్పారు. ట్రంప్‌తో సమావేశమైన సందర్భంగా అల్ థానీతో నెతన్యాహూ ఫోన్ ద్వారా మాట్లాడారు. వారిద్దరు హృదయపూర్వకంగా మాట్లాడుకున్నారని తర్వాత మీడియాకు ట్రంప్ చెప్పారు.

తప్పును సరిదిద్దుకోవడంలో భాగంగా నెతన్యాహూ తొలి అడుగువేసి ఖతార్ ప్రధానమంత్రికి క్షమాపణ చెప్పారని వైట్‌హౌస్ ప్రకటించింది. ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో ఖతార్‌కు చెందిన భద్రతాధికారులు మరణించారు. అందుకుగాను నెతన్యాహూ తీవ్ర సంతాపం తెలియజేశారు. తాము కేవలం హమాస్ నాయకులను లక్ష్యంగా చేసుకుని మాత్రమే దాడులు చేశామని, మరే దురుద్దేశం లేదని వివరణ ఇచ్చారు. ప్రపంచదేశాలన్నీ పాలస్తినాకు మద్దతుగా నిలబడిన తరుణంలో ఇజ్రాయెల్ ఏకాకిగా మిగిలిపోతున్న పరిస్థితుల్లో దిక్కుతోచనిస్థితిలో నెతన్యాహూ ట్రంప్ పెద్దరికాన్ని అడ్డుపెట్టుకుని దిద్దుబాటు చర్యలకు దిగారు. ఖతార్‌పై దాడులు చేయడంపట్ల ఒక దశలో ట్రంప్ కూడా నెతన్యాహూపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కానీ అధికారంలోకి వచ్చినప్పటి నుండీ ఎన్ని సమస్యలు ఎదురైనాగానీ యుద్ధంలో ట్రంప్ ఇజ్రాయెల్‌కు బాసటగా నిలిచి ఆ దేశాన్ని సమర్థిస్తూ వచ్చారు.

ఇదిలా ఉండగా సమస్య పూర్తి పరిష్కారానికి ఖతార్–ఇజ్రాయెల్ మధ్య త్వరలో డోనాల్డ్ ట్రంప్ ఒక రాజీ సమావేశం ఏర్పాటు చేయబోతున్నారు. గాజాలో శాంతి సాధనకు హమాస్–ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం కుదర్చడంలో ఖతార్ కీలక మధ్యవర్తిత్వపాత్ర నిర్వహిస్తోంది. హమాస్ నాయకులను శాంతి ఒప్పందంపై అంగీకరింపజేసేందుకు ఖతార్–ఈజిప్టు మధ్యవర్తులుగా ప్రయత్నం చేస్తుండగా, ఇజ్రాయెల్ తరపున ట్రంప్ మధ్యవర్తిత్వం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో సమస్య పక్కదారి పట్టకుండా ఖతార్‌ను శాంతిపజేసేందుకు ట్రంప్ ఒక రాజీ సమావేశం నిర్వహించబోతున్నారు. దీనిని రాజీ సమావేశంగా పిలవకుండా, అమెరికా–ఇజ్రాయెల్–ఖతార్ మధ్య త్రైపాక్షిక సమావేశంగా దీనిని ట్రంప్ అభివర్ణించారు. సెప్టెంబరు 9వ తేదీన ఖతార్ రాజధాని దోహాలో హమాస్ అగ్రనాయకులు సమావేశమైన కేంద్ర కార్యాలయ భవంతిపై ఇజ్రాయెల్ సైన్యాలు దాడి చేయడంతో ప్రపంచవ్యాప్తంగా తీవ్ర నిరసన, ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. తమ దేశ సార్వభౌమత్వాన్ని, స్వయంప్రతిపత్తిని ఇజ్రాయెల్ ఉల్లంఘించిందని ఖతార్ పాలకుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయగా అరబ్ ప్రపంచంతోపాటు అనేక దేశాలు ఖతార్‌కు మద్దతుగా నిలిచి సంఘీభావం ప్రకటించాయి. కేవలం హమాస్ ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకే తాము దోహాలో దాడులు చేశాం తప్ప ఖతార్ పట్ల గౌరవం లేక కాదని, ఖతార్‌పట్ల తమకు అపారమైన గౌరవం ఉందని వాషింగ్టన్‌లో సోమవారం ట్రంప్‌తో చర్చల సందర్భంగా నెతన్యాహూ స్పష్టం చేశారు. ఇకపై ఇంకెప్పుడూ ఇలాంటి దాడులు ఖతార్‌పై చేయబోమని కూడా నెతన్యాహూ ఖతార్ పాలకులకు హామీ ఇచ్చారు. భవిష్యత్‌లో ఇంకెప్పుడూ ఖతార్‌పై ఇలాంటి దాడులు చేయదని ఇజ్రాయెల్ తరపున డోనాల్డ్ ట్రంప్ కూడా భరోసా ఇచ్చారు. ఖతార్ తమ ప్రియ మిత్రదేశమని, ఆ దేశంతో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని ఇప్పటికే నెతన్యాహూకు ట్రంప్ పలుసార్లు హెచ్చరికలు చేశారు. సెప్టెంబరు రెండోవారంలో దోహాపై దాడి తమ ప్రమేయం లేకుండా జరిగిందని ట్రంప్ తప్పించుకున్నారు. కానీ వాషింగ్టన్‌కు పూర్తి సమాచారం తెలియజేసిన తర్వాతే తాము దోహాలో దాడులు చేశామని ఇజ్రాయెల్ ఉన్నతాధికారులు ప్రకటించడం ఆనాడు వివాదాస్పదమైంది. కాగా నెతన్యాహూ చర్యలను ఇజ్రాయెల్ ప్రభుత్వంలో భాగస్వామ్యపార్టీ నాయకుడు ఇతామర్ బెన్–గవిర్ ఆహ్వానించారు. ఇది మంచి పరిణామం అన్నారు.

## స్వాగతించిన మోదీ

**న్యూఢిల్లీ :** గాజాలో యుద్ధ నివారణ, శాంతి సాధనకు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించిన 20 అంశాల శాంతి ప్రణాళికను భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వాగతించారు. ఈ ప్రణాళిక ఒక దీర్ఘకాలిక శాంతి, భద్రత, పాలస్తినా–ఇజ్రాయెల్ ప్రజలమధ్య సంబంధాల అభివృద్ధిలో ఒక ఆచరణీయమైన దీర్ఘకాలిక మార్గాన్ని ఇస్తుందని హర్షం ప్రకటించారు. ఈ ప్రణాళికవల్ల పశ్చిమ ఆసియా ప్రాంతానికి కూడా విస్తారమైన ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఎక్స్ వేదికగా నరేంద్ర మోదీ మంగళవారం ఈ పోస్టింగ్ పెట్టారు. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహూ సమక్షంలో ఆయనతో ముఖాముఖీ సమావేశం సందర్భంగా ట్రంప్ ప్రకటన చేసిన తర్వాత మోదీ పైవిధంగా స్పందించారు. ఈ సమస్యతో సంబంధం ఉన్నవారంతా ట్రంప్ చొరవతో ఒక్కచోట చేరి ఆయన కృషికి మద్దతు ఇచ్చి, గాజా సమస్య పరిష్కారానికి, శాంతి,భద్రతల సాధనకు కృషి చేయగలరన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ట్రంప్–నెతన్యాహూ సోమవారం వైట్‌హౌస్‌లో సమావేశమైన సందర్భంగా గాజాలో యుద్ధం ముగించేందుకు శాంతి సాధనకు ప్రణాళికను అంగీకరించారు. ''ట్రంప్ ప్రకటనను స్వాగతిస్తున్నాం, యుద్ధ నివారణకు ఆయన సమగ్ర ప్రణాళిక ప్రకటించారు, శాంతికి, స్థిరత్వ సాధనకు ఈ ప్రణాళిక ఒక ఆచరణీయమైన మార్గాన్ని చూపిస్తుంది, పశ్చిమ ఆసియాకు విస్తారమైన మేలు జరుగుతుంది'' అని మోదీ ఎక్స్ పోస్టింగ్‌లో పేర్కొన్నారు.

## ట్రంప్ శాంతి ప్రణాళికపట్ల చైనా హర్షం

**బీజింగ్ :** గాజాలో యుద్ధం ముగించేందుకు ట్రంప్ ప్రకటించిన 20 అంశాల ప్రణాళికను చైనా ప్రభుత్వం స్వాగతించింది. వైట్‌హౌస్‌లో ట్రంప్‌తో నెతన్యాహూ సమావేశం తర్వాత హర్షం ప్రకటిస్తూ చైనా ఒక ప్రకటన చేసింది. ''పాలస్తినా–ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలను సడలించేందుకు ఒక సానుకూలమైన వాతావరణం ఏర్పాటు చేసేందుకు చేసిన అన్ని రకాల కృషినీ చైనా స్వాగతిస్తోంది, తక్షణం రెండు దేశాలమధ్యా శత్రుత్వ నివారణకు ఈ ప్రణాళిక దోహదపడుతుంది, సజీవంగా ఉన్న 20 మంది ఇజ్రాయెలీ బందీలను విడుదల చేయడానికి ఈ ప్రణాళిక ప్రయోజనకరంగా ఉంటుంది'' అని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి గుయో జియాకున్ మంగళవారం బీజింగ్‌లో పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. వీలైనంత త్వరగా ఈ సమస్యతో సంబంధం ఉన్న ప్రతినిధులు అందరూ ఒక్కచోట చేరాలని, ఐక్యరాజ్యసమితి చేసిన చెల్లుబాటైన తీర్మానాలను అమలు చేయాలని ఆయన కోరారు. తక్షణం కాల్పుల విరమణ ద్వారా సమగ్ర చర్యలు తీసుకోవాలన్నారు. బందీలను, ఇజ్రాయెల్ జైళ్ళనుండి ఖైదీలను విడుదల చేయాలని కోరారు. కాగా షాంఘై ఇంటర్నేషనల్ స్టడీస్ యూనివర్సిటీ మధ్యాసియా అధ్యయనాల సంస్థ ప్రొఫెసర్ లియో ఝొంగ్‌మిన్ ఈ పరిణామాలపై స్పందిస్తూ, గాజా యుద్ధం సమీపంలో ముగిసేట్టు కనిపిస్తోందని, ట్రంప్ అందరితో చర్చించి ఈ 20 సూత్రాల ప్రణాళికను రూపొందించారని అన్నారు.

## ట్రంప్ ప్రణాళికపై ఎనిమిది అరబ్–ముస్లిం దేశాల హర్షం

**దుబాయ్ :** గాజాలో యుద్ధం ముగించేందుకు, మధ్యప్రాచ్యంలో శాంతి సాధనకు వీలుగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించిన 20 అంశాల ప్రణాళికను ఎనిమిది అరబ్, ముస్లిం దేశాలు స్వాగతించాయి. జోర్డాన్, ఖతార్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇండోనేసియా, పాకిస్థాన్, టర్కీ, సౌదీ అరేబియా, ఈజిప్టు దేశాలకు చెందిన విదేశాంగమంత్రులు వేరు వేరు ప్రకటనలలో హర్షం ప్రకటించారు. ఈ ప్రాంతంలో శాంతి సాధనలో అమెరికా ప్రాధాన్యతను వారు నొక్కి చెప్పారు. యుద్ధం ముగించేందుకు, గాజాను పునర్నిర్మించేందుకు ట్రంప్ చేసిన ప్రతిపాదనలను స్వాగతించారు. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహూతో సోమవారం సమావేశం తర్వాత యుద్ధం ముగిసే సూచనలు కనిపించడంతో ప్రపంచ నాయకులు హర్షాతిరేకాలు ప్రకటిస్తున్నారు. ఐతే ఈ ప్రణాళికపై హమాస్ ఇంకా స్పందించాల్సి ఉంది. ఈ ఒప్పందాన్ని ఒకవేళ హమాస్ అంగీకరించకపోతే ఇజ్రాయెల్ తీసుకునే హమాస్ నిర్మూలన చర్యలకు అమెరికా మద్దతుగా ఉంటుందని కూడా ట్రంప్ సోమవారం నెతన్యాహూతో చర్చల సందర్భంగా చెప్పారు. దీంతో హమాస్ అనివార్యంగా తలొగ్గాల్సిన పరిస్థితులు వచ్చాయి. 2023 అక్టోబరు ఏడో తేదీన ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన సామూహిక దాడి, మారణకాండ చర్యలను ఇటీవల ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశం తీవ్రంగా ఖండించింది.

# అఫ్గానిస్థాన్‌లో టెలికాం, ఇంటర్నెట్ బ్లాకౌట్

ఎనిమిది విమానాలు రద్దు
ఆన్‌లైన్ విద్యావకాశాలు కోల్పోయిన స్త్రీలు
కారణమేంటో, ఎప్పుడు పునరుద్ధరిస్తారో తెలియదు

**కాబూల్ :** అఫ్గానిస్థాన్‌లో తాలిబన్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఇంటర్నెట్ సేవలను నిరవధికంగా స్తంభింపజేసింది. దీనికి ప్రభుత్వం సరైన కారణం ఇప్పటివరకూ చెప్పకపోయినప్పటికీ ఇంటర్నెట్ ద్వారా సమాజంలో అనైతిక పద్ధతులు ప్రజల్లో వ్యాప్తి చెందుతాయన్న ఉద్దేశంతోనే ఈ నిషేధం విధించారన్నది ఒక సమాచారం. బాల్ఖ్ రాష్ట్రంలో గవర్నర్ తరపు అధికార ప్రతినిధి ఒకరు ఈనెలారంభంలో ఎక్స్‌వేదికగా పోస్టింగ్ పెడుతూ, దేశంలో చెడు, తప్పుడు ఆలోచనలను నిర్మూలించేందుకు ఫైబర్ ఆప్టిక్ ఇంటర్నెట్‌ను రద్దుచేస్తున్నామని, ప్రభుత్వం దీనికి ప్రత్యామ్నాయాలు వెదకుతోందని పేర్కొన్నారు. దీంతో తాలిబన్ కూడా ఈ జాబితాలో ఉత్తర కొరియా సరసన చేరింది. గతకొద్ది వారాలుగా వివిధ రాష్ట్రాలలో ఈ ఇంటర్నెట్ కేబుల్స్ తొలగింపు ప్రక్రియ కొనసాగుతూ వచ్చింది. మొబైల్ ఇంటర్నెట్, శాటిలైట్ టీవీ వ్యవస్థలకు కూడా అఫ్గానిస్థాన్‌తో సంబంధాలు తెగిపోయాయి. సోమవారం సాయంత్రం వర్కింగ్ డే పూర్తయిన తర్వాత ఈ సేవలు రద్దయ్యాయి.దీంతో చాలామందికి మంగళవారం ఉదయం వరకూ బ్లాకౌట్ గురించి సమాచారం తెలియదు. గడచిన కొద్దివారాలుగా అనేక రాష్ట్రాలకు చెందిన యూజర్లు ఇంటర్నెట్ స్లోగా ఉందని, పనిచేయడంలేదని ఫిర్యాదులు చేస్తువస్తున్నారు.



దేశవ్యాప్తంగా పూర్తిగా టెలికాం,ఇంటర్నెట్ సేవలు పూర్తిగా స్తంభించిపోవడంతో ఇప్పటికే స్త్రీ విద్యపై నిషేధం విధించడంవల్ల అయోమయంలో పడిన చదువుకున్న యువతుల భవిత్యం పూర్తిగా శూన్యంగా మారిపోయింది. దీనివల్ల దేశంలో విమానాలరాకపోకలల్లో సమస్యలు తలెత్తాయి. మీడియాకు అంతర్జాతీయ ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. అఫ్గానిస్థాన్‌లో ఏం జరుగుతోందో కూడా ఇకమీదట బాహ్యప్రపంచానికి తెలిసే అవకాశం ఉండదు. ఈ సేవలను ఎప్పుడు పునరుద్ధరిస్తారన్న విషయం కూడా ఎవరికీ తెలియదు. ఎలాంటి కారణం చెప్పకుండా, తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకూ ఈ బ్లాకౌట్ అమలులో ఉంటుందని తాలిబన్ ప్రభుత్వం ప్రకటించింది. ఒక అంతర్జాతీయ మీడియా సంస్థ సమాచారం ప్రకారం, తాలిబన్ ప్రభుత్వం దేశంలో అనైతిక పద్ధతులను పరిశీలించి ఇంటర్నెట్ ద్వారా ఏ మేరకు ఈ అనైతికత వ్యాపిస్తోందో వడగట్టేందుకు ఒక తనిఖీ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తన పర్యవేక్షణ పూర్తిచేసి ఏవైనా కొత్త నిబంధనలు అమలు చేసేందుకు ప్రకటించేవరకూ ఈ పరిస్థితి కొనసాగే అవకాశాలు ఉన్నాయి. ఫ్లయిట్ ట్రాఫికింగ్ సర్వీసెస్ ఫ్లయిట్ ట్రేడ్24 సమాచారం ప్రకారం మంగళవారం ఉదయం కాబూల్ నుండి బయలుదేరాల్సిన, రావాల్సిన ఎనిమిది విమానాల రాకపోకలు రద్దయ్యాయి.

2021లో తాలిబన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండీ ఇస్లాం ఛాంధసవాద షరియా చట్ట నిబంధనలు అమలులోకి తెచ్చి ప్రజల స్వేచ్ఛను హరించింది. షరియత్ చట్టం కింద దేశంలో అనేక కఠోరమైన నిబంధనలను అమలులోకి తీసుకువచ్చింది. స్త్రీలు ఇళ్ళకే పరిమితమై ఉండాలని, వారు ఉద్యోగాలు చేయకూడదని, వారు చదువుకోవడానికి అనర్హులనీ మతపరమైన ఆదేశాలను అమలు చేయడం ప్రారంభించింది. చివరకు మహిళలు రాసిన పుస్తకాలను కూడా ఎవరూ చదవకూడదనీ, ప్రచురించకూడదనీ ఆంక్షలు విధించింది. ఈ మేరకు కొందరు స్త్రీలు రాసిన పుస్తకాలను నిషేధించింది. గడచిన కొద్దివారాలుగా దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఫైబర్ ఆప్టికల్ వ్యవస్థల అనుసంధానాన్ని తాలిబన్ ప్రభుత్వం తొలగించడం ప్రారంభించి ఆ ప్రక్రియ పూర్తిచేయడంతో ఎన్నో ఆశలతో ఉన్నతస్థానాలకు ఎదగాలని కలలుకన్న అఫ్గానిస్థాన్ యువతుల చదువు మధ్యలోనే ఆగిపోయాయి. అలాంటివారంతా ఇప్పటివరకూ ఆన్‌లైన్ ద్వారా ఉన్నత చదువులు చదువుతుండగా ఇప్పుడు ఇంటర్నెట్ బ్లాకౌట్‌తో వారిలో ఆ ఆశకూడా చచ్చిపోయింది. ఇకమీదట అఫ్గానిస్థాన్‌లో చదువుకున్న కొద్దిమంది స్త్రీలు కూడా వంటింటి కుదేళ్ళుగా జీవించే పరిస్థితులు దాపురించనున్నాయని అంతర్జాతీయ మీడియా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

## భరతం పడతాం
(మొదటి పేజీ తరువాయి)

వృథా కావడంతో పాటు ఆరోగ్యం కూడా పాడవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులు, మహిళలపై అఘాయిత్యానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**ఆడపిల్లల జోలికి వస్తే ఖబర్దార్...**
మహిళలను మనమందరం గౌరవించాలని, ఈవ్‌టీజింగ్‌లకు పాల్పడే వారిపై బస్టాప్‌లు, కళాశాలలు, మార్కెట్ ప్రాంతాలు, రద్దీ ప్రాంతాల్లో నిరంతర నిఘా ఉంటుందన్నారు. రానున్న కాలంలో షీటీమ్‌లను మరింత బలోపేతం చేస్తామన్నారు.ఈవ్‌టీజింగ్‌కు పాల్పడిన వారిపై సీరియస్ చర్యలు ఉంటాయన్నారు. షోషల్ మీడియాలో కూడా మహిళలను అగౌరపరుస్తూ చేసే పోస్టులపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు.

**డ్రంకన్‌డ్రైవ్, హెల్మెట్‌పై తప్పనిసరి..**
రోడ్డు ప్రమాదాల నివారణ కోసం డ్రంకన్‌డ్రైవ్‌తో పాటు హెల్మెట్ తప్పనిసరి చేస్తామన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, తద్వారా ఆయా కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అలాగే ట్రాఫిక్ రద్దీని క్రమబద్ధీకరించేందుకు శాస్త్రీయ అధ్యయనం చేసి ట్రాఫిక్ కష్టాలు తీరుస్తామన్నారు.

**ప్రజలకు అందుబాటులో ఉంటా..**
సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని సజ్జనార్ స్పష్టం చేశారు. సమస్యలను ఎదుర్కొంటున్న బాధితులు ఠాణాకు వెళ్లి ఫిర్యాదు చేయాలని, ఎసిపి, డిసిపిలను సైతం కలిసి తమ సమస్యలను విన్నవించవచ్చన్నారు. అక్కడ కూడా ఫిర్యాదు దారుడు సంతృప్తి చెందకపోతే తనను కలవచ్చునన్నారు. అవినీతికి పాల్పడిన పోలీసులను సైతం ఉపేక్షించేది లేదని కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

**ప్రతి భవనంపై సిసిటివి..**నేరాలను ఛేదించడంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్న సిసిటివి వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామన్నారు. ప్రతి ప్రైయివేటు భవనంపై సిసిటివి ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. నగరంలో పనిచేయని సిసిటివిలను మెరుగుపరుస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు సిపి .పి.విశ్వప్రసాద్, ఐపిఎస్, జాయింట్ సిపి ట్రాఫిక్ డి.జోయల్ డెవిస్ , జాయింట్ సిపి అడ్మిన్ పరిమళ హానా నూతన్ తో పాటు డిసిపిలు పాల్గొన్నారు.

## బాకీ పడినట్లా!

బిజెపి కలిసే ఉన్నాయని విమర్శించారు.

పదేళ్ళు నవాబు పాలన సాగించిన బిఆర్ఎస్..

పదేళ్ల బిఆర్ఎస్ పాలన నవాబు పాలన మాదిరిగా సాగి, తెలంగాణను సర్వ నాశనం చేసిందని మండిపడ్డారు. ప్రతి ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం అని చెప్పి ఎంత మందికి బిఆర్ఎస్ హయంలో ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. ఎంతమందికి దళిత బంధు ఇచ్చారు?, మూ డెకరాల భూమి ఎంతమందికి ఇచ్చారో చెప్పాలని, కెజి టూ పిజి ఉచిత విద్య, ముస్లీంలు, గిరిజనులకు రిజర్వేషన్లు వంటి హామీలు అమలు చేశారా అని ప్రశ్నించారు. కాళేశ్వరం, ఫార్ములా ఈ కార్ రేస్, పలు ప్రభుత్వ పథకాల్లో స్కాంలు చేసిన బిఆర్ఎస్ బండారం ఒక్కొక్కటి బయట పడుతుండడంతో దిక్కుతోచక 'బాకీ కార్డు' పేరుతో మోసపూరిత ప్రచారం చే స్తుందని విమర్శించారు. తెలంగాణలో 40 లక్షల మందికి రేషన్ కార్డులు బాకీ పడ్డది మీరు అని విమర్శించారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు రూ.500 సబ్సిడీతో గ్యాస్ సిలిండర్ ఇవ్వడం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వడం బకాయి పడ్డట్టా?, ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంచడం బకాయి పడ్డట్టా?, నిరుద్యోగుల కలలు సాకారం చేసి ఇప్పటికే వేలాది ఉద్యోగాలివ్వడం బాకీ పడ్డట్టా?' అని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణ మాఫీ చేయడం, రైతు భరోసా ఇవ్వడం, వరికి బోనస్ ఇవ్వడం బకాయి పడ్డట్టా? రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం బకాయి పడ్డట్టా? అని బిఆర్ఎస్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజల మనసులో కాంగ్రెస్ పార్టీ ఉందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 85 శాతం పైగా సీట్లు గెలుచుకుంటామని, జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో మంచి మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

బిసిల పేర్లతో ఓట్లు అడిగిన ఈటల రాజేందర్ ఇప్పుడు నోరు తెరవడం లేదు..

జీవితాంతం బిసిల పేర్లతో ఓట్లు అడిగిన వారు ఇప్పుడు ఎందుకు నోరు తెరవడం లేదని బిజెపి ఎంపి ఈటల రాజేందర్‌ను మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బిసి రిజర్వేషన్‌ల పెంపు ఎక్కడ ఆగిందో ఈటల రాజేందర్ చెప్పాలని నిలదీశారు. ఈటల రాజేందర్ తాను ముదిరాజ్ బిడ్డనని అంటారని, ఇప్పుడు బిసిల కోసం ఎందుకు మాట్లాడటం లేదని మండిపడ్డారు. బిసిల నోటి దగ్గర ముద్ద లాక్కుంటున్నా ఈటల, బండి సంజయ్ ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. బిజెపి, బిఆర్ఎస్ నాయకులు కలిసి కోర్టులో పిల్స్ వేస్తున్నారని మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆదిత్య కన్‌స్ట్రక్షన్ నిర్మాణంపై లోతుగా అధ్యయనం చేయాలి..

ఆదిత్య కన్‌స్ట్రక్షన్ నిర్మాణంపై లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. హైడ్రా రూపకల్పన దూరదృష్టితో తీసుకున్న నిర్ణయమన్నారు. హైడ్రాను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని అన్నారు.

## 8 శాతం అధికం
(మొదటి పేజీ తరువాయి)

మీడియాకు ఈ విషయం వెల్లడించారు. ఈ వర్షాకాలంలో అనేక ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పటికీ దేశానికి మేలు చేసేవిధంగా విజయవంతంగా ముగిసిందని చెప్పారు. కారుమబ్బుల ఆకస్మిక విస్ఫోటనాలు, కొండచరియలు విరిగిపడటం వంటి అనేక ప్రకృతి విలయాలు సంభవించి అనేకమంది మరణించారు. పంజాబ్ వంటి ప్రాంతాలలో అపారనష్టం సంభవించింది. ఐనప్పటికీ విజయవంతంగా 937.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని, ప్రతి సంవత్సరం సాధారణంగా 868.6 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదవుతుందని ఈసారి దేశానికి ఎనిమిదీశాతం అదనపు వర్షపాతం లభించిందనీ మహాపాత్ర చెప్పారు. దేశంలోని తూర్పు, ఈశాన్య ప్రాంత రాష్ట్రాలలో ఈ నాలుగు నెలలలో 20 శాతం తక్కువగా 1089.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు చెప్పారు. ప్రతి సంవత్సరం ఈ ప్రాంతాలలో సాధారణంగా 1367.3 మి.మీ వర్షపాతం నమోదవుతుంది. బిహార్, అరుణాచల్ ప్రదేశ్, అసోం, మేఘాలయ రాష్ట్రాలలో నాలుగు నెలలకుగాను మూడునెలల్లో తక్కువ వర్షం కురిసింది. ''తూర్పు, ఈశాన్యప్రాంతాలలో ఈ వర్షాకాలంలో 1901 తర్వాత రెండోసారి అతితక్కువగా 1065.7 మి.మీ వర్షం కురిసింది. 2013లో కూడా ఇదేస్థాయిలో వర్షపాతం ఈ ప్రాంతాలలో నమోదైంది. 2020 నుండీ ఈ ప్రాంతాలలో వర్షపాతం క్రమంగా తగ్గుతూ వస్తోందని చెప్పారు. గడచిన ఇరవై సంవత్సరాలలో ఈ ప్రాంతాలలో వర్షం తగ్గుతూ వస్తోందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయన్నారు. భారత వాయువ్య ప్రాంతంలో ఈ వర్షాకాలం నాలుగు నెలల్లో 747.9 మి.మీ వర్షం కురిసింది. ఇది సాధారణ 587.6 మి.మీ వర్షం కంటే 27.3 శాతం ఎక్కువ. 2001 సంవత్సరం తర్వాత వాయువ్యభారత రాష్ట్రాలలో ఈ ఏడాదే అత్యధికంగా వర్షం కురిసింది. 1901 సంవత్సరం తర్వాత నుండీ చూస్తే రెండోసారి మళ్ళీ ఈ విధంగా అధికవర్షపాతం వాయువ్యప్రాంత రాష్ట్రాలలో నమోదైంది. జూన్,జులై,ఆగస్టు అన్ని మాసాలలోనూ వాయువ్యప్రాంతంలో ఉన్న అన్ని రాష్ట్రాలలోనూ అధికవర్షపాతం నమోదైంది. ఇక మధ్యభారతదేశ రాష్ట్రాలలో 15.1 శాతంఅత్యధిక వర్షపాతం నమోదైంది. ఈ ప్రాంతాలలో సాధారణ వర్షపాతం 978 మి.మీ కాగా, ఈ ఏడాది నాలుగునెలల్లో 1125.3 మి.మీ వర్షపాతం కురిసింది. ఇక దక్షిణ భారత దక్కన్‌పీఠభూమి ప్రాంతంలో ఈ ఏడాది 9.9 శాతం అధికవర్షపాతం కురిసింది. ఈ ప్రాంతంలో సాధారణంకంటే ఎక్కువగా 716.2 మి.మీ వర్షపాతం కురిసింది.

## ఉప్పొంగిన గోదావరి
(మొదటి పేజీ తరువాయి)

జారీ చేయనున్నారు. ఇప్పటికే 48 అడుగుల దాటి ప్రవహిస్తుండటంతో రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. వరద మరి కొద్దిగా పెరిగి తగ్గే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గోదావరికి వరద తాకిడి కారణంగా చర్ల, కూనవరం రహదార్లపైకి వరద నీరు వచ్చి చేరింది. గత మూడు మాసాకాలు గోదావరి తగ్గుతూ పెరుగుతూ దోబూచులాడుతోంది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గోదావరి వరద పరిస్థితి సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట పరిశీలించారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ తనిఖీ



**ప్రజాపక్షం/హైదరాబాద్:** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మంగళవారం సికింద్రాబాద్ డివిజన్‌లోని హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ తనిఖీ సమయంలో ఆయనతో పాటు సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్ ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. ఈ స్టేషన్‌లో అందుబాటులో ఉన్న ప్రయాణీకుల సౌకర్యాలతో పాటు వసతులను సమీక్షించారు.అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా జరుగుతున్న పునరాభివృద్ధి పనుల పురోగతిని కూడా జనరల్ మేనేజర్ పరిశీలించారు. పునరాభివృద్ధి పనుల పురోగతిపై డివిజనల్ అధికారులు వివరణాత్మక నివేదికను సమర్పించారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని జనరల్ మేనేజర్ అధికారులను ఆదేశించారు.

## కనీస వేతన సలహా మండలి బోర్డు చైర్మన్, కార్యదర్శిని
# పదవుల నుంచి తొలగించాలి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** బోర్డు సభ్యులకు తెలియకుండానే బోర్డు సమావేశాన్ని నిర్వహిస్తున్నారని, రాష్ట్రంలో కోటి 20 లక్షల మంది కార్మికుల నోట్లో దుమ్ముకొట్టటానికి కుట్రలకు పాల్పడుతున్న కనీస వేతన సలహా మండలి బోర్డు చైర్మన్ జనక ప్రసాద్‌ను, బోర్డ్ కార్యదర్శి సంజయ్ జాజును ఆపదవుల నుంచి తొలగించాలని ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు, కనీస వేతనాల సలహా మండలి బోర్డు సభ్యులు ఎండి.యూసుఫ్ డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే అన్ని కార్మిక సంఘాలను కలుపుకుని ఎఐటియుసి పోరాటాలకు సిద్ధపడుతుందని హెచ్చరించారు. కనీస వేతనాలు పెంచుతూ అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2007 నుండి 2012 వరకు 73 జిఒలను జారీ చేసిందని, కనీస వేతన చట్టం ప్రకారం ప్రతి జిఒను ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి సవరించాలని, కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏ ఒక్క సారి కూడా ఆ జిఒను సవరించలేదని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బోర్డును ఏర్పాటు చేయాలని కార్మిక సంఘాలు కోర్టును ఆశ్రయించిన తర్వాతనే బోర్డును పునరుద్ధరించారని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2021 జూన్ 25వ తేదీ నుండి 30వ తేదీ వరకు 5 జిఒలను జారీ చేసిందని, కానీ మళ్లీ యాజమాన్యాలు అభ్యంతరం చెబుతున్నాయనే సాకుతో వాటిని పెండింగ్‌లో పెట్టారని మండిపడ్డారు. ఆ ఐదు జిఒలను వెంటనే అమలు చేయాలన్నారు. కనీస వేతనాల బోర్డు దాదాపు పది సార్లు సమావేశమైందని, ఈ సందర్భంగా ప్రతి నెలా అన్‌స్కిల్ కార్మికులకు రూ.20,257లు, సెమి స్కిల్ కార్మికులకురూ. 23,296 లు, స్కిల్ కార్మికులకు రూ. 26,324 లు, హై స్కిల్ కార్మికులకు రూ. 28,430లను చెల్లించాలని బోర్డ్‌లో నిర్ణయించామని ఎం.డి.యూసుఫ్ వివరించారు. బోర్డులో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సులు చేసినట్టు ఆయన తెలిపారు. కార్మికులకు పెంచిన వేతనాలను తగ్గించాలనే కుట్రతో బోర్డు చైర్మెన్ జనకప్రసాద్,బోర్డు కార్యదర్శి సంజయ్ జాజ్ బోర్డు సభ్యులకు తెలువకుండానే గతంలోనే ఒక సమావేశాన్ని నిర్వహించారని, యాజమాన్య సంఘాలతో తాజాగా ఈ నెల 29న (సోమవారం) మరొక సమావేశాన్ని నిర్వహించారని తెలిపారు. ఈ సమావేశం లో బోర్డ్ సభ్యులు కానివారిని కూడా ఆహ్వానించారని, ఈ విషయం పత్రికల ద్వారా తెలిసిందని వివరించారు. బోర్డ్ సభ్యులకు తెలుపకుండా, ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా సమావేశాలను ఎలా నిర్వహిస్తారని ఆయన ప్రశ్నించారు. మొదటి నుండి వేతనాలు తగ్గించాలని చెబుతున్న ఐఎల్‌ఒను ఎందుకు ప్రొత్సహిస్తున్నారని ఎండి. యూసుఫ్ మండిపడ్డారు.

## ఈనెల 7న వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో
# పాలస్తీనా సంఘీభావ ర్యాలీ

**పాలస్తీనాపై ఇజ్రాయెల్ గత రెండేళ్లుగా కొనసాగిస్తున్న దాష్టీకాలను ఖండించిన వామపక్ష పార్టీల నాయకులు**



**ప్రజాపక్షం/హైదరాబాద్:** పాలస్తీనాపై ఇజ్రాయెల్ గత రెండేళ్లుగా కొనసాగిస్తున్న దాష్టీకాలను వామపక్ష పార్టీల నాయకులు తీవ్రంగా ఖండించారు. పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులకు పాల్పడుతుండడం ఈనెల 7వ తేదీ నాటికి రెండేళ్లు పూర్తి కానున్నాయని ఆ దాడులను ఖండిస్తూ పాలస్తీనాకు సంఘీభావంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 7న హైదరాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వామపక్ష పార్టీల నాయకులు తెలిపారు. ఈ ర్యాలీలో వామపక్ష పార్టీలు,ప్రజాస్వామ్య లౌకిక రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ప్రజలు, ప్రజాతంత్రవాదులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని సిపిఎం రాష్ట్రకార్యాలయం ఎంబి భవన్‌లో మంగళవారం సిపిఐ(ఎం) రాష్ట్రకార్యదర్శి జాన్‌వెస్లీ అధ్యక్షతన వామపక్ష పార్టీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటి నర్సింహ, సిపిఐ (ఎం) రాష్ట్ర నాయకులు డిజి నరసింహారావు, సిపిఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్రకార్యదర్శి పోటు రంగారావు, నాయకులు రమ, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు జెవి చలపతిరావు, ఎంసిపిఐ(యు) రాష్ట్ర నాయకులు వనం సుధాకర్, ఆర్ఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు, ఎస్‌యుసిఐ(సి) రాష్ట్రనాయకులు భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ పాలస్తీనాపై ఇజ్రాయెల్ గత రెండేళ్లుగా జాతి హత్యాకాండను కొనసాగిస్తూ ఎడతెరపి లేకుండా గాజా భూభాగం మీద బాంబులు కురిపిస్తూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతాన్యాహుల కలిసి గాజా నుండి పాలస్తీనియన్లను తరిమివేసి ఆ భూభాగాన్ని ఆక్రమించుకోవాలనే లక్ష్యం స్పష్టంగా కనబడుతుందన్నారు. అంతర్జాతీయ న్యాయసూత్రాలు, రాయబార ప్రమాణాలను అతిక్రమిస్తున్న ఇజ్రాయెల్‌కు బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరిస్తోందని, దీనిని సమావేశం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. పాలస్తీనాకు సంఘీభావ కార్యక్రమంతో పాటు మన దేశంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధిస్తున్న టారిఫ్‌లకు నిరసనగా చేపట్టాల్సిన కార్యక్రమంపై సమావేశంలో చర్చించినట్లు వెల్లడించారు. త్వరలో భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని వారు ప్రకటించారు.

## తిలక్ వర్మకు ప్రభుత్వ సత్కారం



**ప్రజాపక్షం / హైదరాబాద్:** దుబాయ్ వేదికగా జరిగిన ఆసియా కప్–2025 ఫైనల్లో పాకిస్థాన్‌పై భారత జట్టు విజయానికి కీలకంగా నిలిచిన హైదరాబాద్ యువ క్రికెటర్ తిలక్ వర్మను తెలంగాణ ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంగళవారం తిలక్ వర్మ సిఎం నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు స్వీకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ..తిలక్ వర్మ ప్రదర్శించిన క్రీడాస్ఫూర్తి అనేకమంది యువతకు ఆదర్శప్రాయంగా నిలుస్తుందన్నారు. దేశం గర్వించే ప్రతిభావంతులైన క్రీడాకారులను తెలంగాణ గడ్డ ఎల్లప్పుడూ అందిస్తోంది అని తెలిపారు. సిఎంను మర్యాదపూర్వకంగా కలిసిన తిలక్ వర్మ, క్రికెట్ బ్యాట్‌ను బహుమతిగా అందించారు. తిలక్ వర్మ కోచ్ సలాం, ఆయన ప్రాక్టీస్ చేసిన గ్రౌండ్ ఇన్‌చార్జి పృధ్వీలను కూడా సిఎం అభినందించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడలు, యువజన సేవల మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, ఎండి డాక్టర్ సోనిబాల దేవి, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మకు గిన్నిస్ వరల్డ్ రికార్డుపై సిఎంకు మంత్రి జూపల్లి కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సరూర్‌నగర్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం గిన్నిస్ వరల్ రికార్డులు సాధించిన నేపథ్యంలో సిఎం ఎ.రేవంత్‌రెడ్డికి పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంగళవారం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండి వల్లూరు క్రాంతితో కలిసి జూపల్లి కృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిసారు. అతిపెద్ద బతుకమ్మగా, అతిపెద్ద జానపద నృత్యంగా గిన్నిస్ రికార్డు పత్రాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చూపించారు.

## హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సివి.ఆనంద్ బాధ్యతలు

**ప్రజాపక్షం / హైదరాబాద్:** తెలంగాణ హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐపిఎస్ అధికారి సివి ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర సచివాలయంలో ఆయన మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావును మర్యాదపూర్వకంగా కలిశారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సివి ఆనంద్‌కు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల ప్రభుత్వం పలువురు ఐపిఎస్, ఐఎఎస్‌లను బదిలీ చేసిన సంగతి తెలిసిందే. ఈ బదిలీల్లో భాగంగా హైదరాబాద్ సిటీ కమిషనర్‌గా విధులు నిర్వహించిన సివి ఆనంద్‌ను హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బదిలీ చేయగా ఇప్పటి వరకు ఈ బాధ్యతలు నిర్వహించిన రవి గుప్తాకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సిజిజి) ఎగ్జిక్యూటీవ్ వైస్ చైర్మన్గా బాధ్యతలు అప్పగించింది.



## డిజిపి జితేందర్‌కు ఘనంగా వీడ్కోలు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** దేశంలోనే తెలంగాణ పోలీస్ నంబర్ వన్ స్థానంలో ఉందని, జాతీయ స్థాయిలో రాష్ట్ర పోలీసులకు మంచి గుర్తింపు వచ్చిందని డిజిపి జితేందర్ అన్నారు. డిజిపి జితేందర్ పదవి విరమణ కార్యక్రమం తెలంగాణ పోలీస్ అకాడమీలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ... తనకు డిజిపిగా అవకాశం కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తాను డిజిపిగా ఉన్న 15 నెలల్లో శాంతి భద్రతలు అదుపులోకి తేగలిగామని, రాష్ట్రంలో నేరాల రేటు తగ్గించేందుకు పలు చర్యలు చేపట్టామన్నారు. కామారెడ్డి, నిజామాబాద్ వరదల్లో అనేక మంది ప్రాణాలను కాపాడామన్నారు. బెట్టింగ్ మాఫియాపైనా లోతుగా దర్యాప్తు చేస్తున్నామని, నార్కొటిక్స్, సైబర్ క్రైమ్ నేరాల కట్టడికి నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. నేరాల ఛేదనలో టెక్నాలజీ చాలా కీలకంగా మారిందని, రాష్ట్రంలో 10 లక్షల సిసి కెమెరాలతో నిఘా ఉందన్నారు. సంచలనం సృష్టించిన పలు కేసులను 48 గంటల్లోనే ఛేందించామన్నారు. ఈ కార్యక్రమంలో కాబోయే ఇన్‌ఛార్జి డిజిపి శివధర్‌రెడ్డి, అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్, సీనియర్ ఐపిఎస్ అధికారులు మహేష్ మురళీధర్ భగవత్, ఎం.మహేందర్‌రెడ్డి, వై.నాగిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, అంజనీకుమార్, స్వాతిలక్రా, విజి సజ్జనార్, చారు సిన్హా, స్టిఫెన్ రవీంద్ర, అవినాష్ మహంతి, సుదీర్‌బాబు, సుమతి, రమేష్, తఫ్సీర్ ఎక్బాల్, సిహెచ్ శ్రీనివాస్‌తో పాటు పలువురు ఐపిఎస్ అధికారులు పాల్గొన్నారు.

**కంట తడిపెట్టిన జితేందర్..**

ఈ సందర్భంగా తన తల్లిదండ్రులను గుర్తుచేసుకుని జితేందర్ భావోద్వేగానికి లోనయ్యారు. తాను తల్లి, తండ్రిని ఇద్దరినీ కోల్పోవడం చాలా బాధ కలిగించిందన్నారు. ఈ సందర్భంగా తన తల్లిని గుర్తు చేసుకుని ఆయన కన్నీళ్లు పెట్టుకున్నారు. ఉద్యోగ రీత్యా కుటుంబానికి, బంధువులకు దూరంగా ఉండాల్సి వచ్చిందని ఇన్నాళ్లు తనకు సహకరించిన కుటుంబ సభ్యులకు, బంధువులు, మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.





# రాష్ట్రంలో మళ్లీ భారీ వర్షాలు

**మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం : హైదరాబాద్ వాతావరణ కేంద్రం**



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో మరి కొన్నిరోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేశామన్నారు. ఉపరితల ఆవర్తనం మధ్య బంగాళాఖాతంలో ఉత్తర కోస్తాంధ్ర మీదుగా కొనసాగుతుందని, సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల మధ్య విస్తరించి ఎత్తుకు వెళ్లే కొద్దీ దక్షిణ దిశ వైపునకు వంగి ఉందన్నారు. ఉత్తర అండమాన్‌లో ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. అక్టోబర్ ఒకటిన బంగాళాఖాతం మధ్య ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. 2న పశ్చిమ వాయువ్య దిశగా కదిలి పశ్చిమ మధ్య, దానికి ఆనుకొని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందన్నారు. 3న పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ దక్షిణ ఒడిశాఉత్తరాంధ్ర తీరాలను దాటే అవకాశం ఉందని అధికారులు వివరించారు. దీంతో రాష్ట్రంలో మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. బుధవారం పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. గురువారం రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో తేలికపాటి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శుక్రవారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారుల అంచనగా ఉంది. శనివారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని చెప్పారు.

### డబ్ల్యుఎఫ్‌టియు 80వ వ్యవస్థాపక ఉత్సవాలకుఎఐటియుసి తరపున
## భారత్ నుండి ముగ్గురు ప్రతినిధులు

**తెలంగాణ నుండి పి.ప్రేంపావని,తమిళనాడు నుంచి శ్రీనివాసన్ కాశీ విశ్వనాథన్, సతీష్ కుమార్ కేసరి**



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్యారిస్‌లో అక్టోబర్ 3వ తేదీ నుంచి జరగనున్న 'ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య' (డబ్ల్యుఎఫ్‌టియు ) 80వ వ్యవస్థాపక ఉత్సవాలకు ఎఐటియుసి తరపున డబ్ల్యుఎఫ్‌టియు డిప్యూటీ ప్రధాన కార్యద ర్శి కుమార్ నాయకత్వంలో ముగ్గురు ప్రతినిధులు భారతదేశం నుండి హాజరుకానున్నారు. ఈ ప్రతినిధి బృందంలో తెలంగాణ రాష్ట్రం నుండి ఎఐటియు సి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.ప్రేంపావని, ఎఐటియుసి తమిళనాడు ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసన్ కాశీ విశ్వనాథన్, బొగ్గుగని కార్మిక సమాఖ్య ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ కేసరి హాజరకానున్నట్టు పి.ప్రేంపావని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1945 అక్టోబర్ 3 న పారిస్‌లో డబ్ల్యుఎఫ్‌టియు స్థాపించబడిందని, మొదటి వార్షిక సమావే శం 1945 అక్టోబర్ 3 నుండి 8 వరకు జరిగాయని, ఈ సమావేశంలో 55 దే శాల నుండి 56 జాతీయ సంస్థలు, 20 అంతర్జాతీయ సంస్థల నుండి 67 మి లియన్ల మంది కార్మికులు వ్యవస్థాపక సమావేశంలో పాల్గొన్నారని ప్రేంపావ ని పేర్కొన్నారు. అన్ని స్వేచ్ఛా దేశాల కార్మిక ఉద్యమాలు ప్రపంచ సమాఖ్యలో ఐక్యంగా ఉన్నాయని, ఇవి మొత్తం ప్రపంచంలోని శ్రామిక ప్రజల తరపున మాట్లాడుతాయని, ఐక్యరాజ్య సమితికి కార్మికులు తమ బలాన్ని ఒకే శక్తివంతమైన సంస్థలో ఏకం చేశారన్నారు. దాదాపు రెండు శతాబ్దా ల పాటు కార్మికులు కష్టపడి సంపాదించుకున్న హక్కులను కాపాడుకునేందు కు, స్థిరమైన, అవిశ్రాంత పోరాట అద్భుతమైన వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడానికి, దోపిడీ లేని,న్యాయ, సమానత్వంపై ఆధారపడిన సమాజాన్ని సా ధించేందు కు, ఆ హ క్కులను ముందుకు తీసుకెళ్లడానికి డబ్ల్యుఎఫ్‌టి యు 80వ వార్షికోత్సవం సందర్భంగా అందరూ మరోసారి ప్రతిజ్ఞ చేయాలని ప్రేంపావని కోరారు.

## జర్మనీలో భర్త ఆచూకీ కోసం సిఎం ప్రజావాణిలో మహిళ అర్జీ

**ఆడపడుచుకు అండగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వం**

**ప్రజాపక్షం/హైదరాబాద్:** కెనడాలో నివాసం ఉంటున్న తనకు చెప్పా పెట్టకుండా జర్మనీకి వెళ్లిపోయిన భర్త ముజమిన్ గులాబ్ నాయక్ వాడి ఆచూకీ కనుగొని న్యాయం చేయాలని కోరుతూ హైదరాబాద్‌లోని ఓల్డ్ మలక్ పేట్‌కు చెందిన షబానా నస్రిన్ అహ్మద్ సిఎం ప్రజావాణిలో అర్జీ దాఖలు చేశారు. ఈ అంశంపై తక్షణం స్పందించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్, సిఎం ప్రజావాణి ఇన్‌చార్జ్ డాక్టర్ జి. చిన్నారెడ్డి ముఖ్యమంత్రి కార్యాలయ ప్రిన్సిపల్ సెక్రెటరీ శేషాద్రికి లేఖ రాసి నస్రీన్‌కు న్యాయం చేయాలని కోరారు. శేషాద్రి ఆదేశాల మేరకు రాష్ట్ర సచివాలయ జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ ఎన్నారై విభాగం అధికారులు జర్మనీ, కెనడా ఇండియన్ ఎంబసిలకు, కేంద్ర ప్రభుత్వ విదేశాంగ మంత్రిత్వ శాఖలకు లేఖ రాశారు. ఈ విషయంలో సమగ్ర దర్యాప్తు చేయాలని ఎన్నారై మహిళా విభాగం అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌ను కోరుతూ కూడా జిఎడి ఎన్నారై విభాగం అధికారులు లేఖ రాశారు. ఈ మేరకు సిఎం ప్రజావాణి ఇన్‌చార్జ్ చిన్నారెడ్డికి జిఎడి ఎన్నారై విభాగం జాయింట్ సెక్రెటరీ శివలింగయ్య తిరుగు సమాధానం ఇస్తూ లేఖ రాశారు. ఈ వ్యవహారం అంతా చకచకా నాలుగు రోజుల్లో జరిగిపోయాయి. కర్ణాటక రాష్ట్రానికి చెందిన ముజామిల్‌తో ఆరేళ్ల క్రితం పెళ్లి జరిగిందని, కెనడా నుంచి ఇండియాకు రావాలంటే తన నాలుగేళ్ల బిడ్డకు ఇండియన్ పాసుపోర్టు సహా పలు డాక్యుమెంట్స్‌పై తండ్రి సంతకాలు అవసరం అని, భర్త ఆచూకీ కోసం షబానా నస్రిన్ ఇచ్చిన పవర్ ఆఫ్ అటార్నీ ద్వారా తల్లి సెప్టెంబర్ 19న సిఎం ప్రజావాణిలో అర్జీ ఇచ్చారు. చిన్నారెడ్డి తక్షణ స్పందనతో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం కదిలింది. తెలంగాణ ఆడబిడ్డకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆమెకు పూర్తి భరోసాను కల్పిస్తూ నస్రీన్‌కు న్యాయం చేసేందుకు యావత్ ప్రభుత్వం యంత్రాంగం కృషి చేస్తోంది.




## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**రెండోరోజూ వరంగల్‌లో ముగింపు సంబురాలు**

**ప్రజాపక్షం/హనుమకొండ :** సద్దుల బతుకమ్మ వేడుకలు మంగళవారం ఘనంగా ముగిసాయి. చారిత్రక వరంగల్, హన్మకొండ జంట జిల్లాల కేంద్రాలలోని పద్మాక్షమ్మ గుడి,వెయ్యి స్తంబాల గుడి,కాశీబుగ్గ, వరంగల్ ఉర్సుగుట్ట వద్ద బతుకమ్మ వేడుకలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైన సద్దుల బతుకమ్మలతో రాత్రి 8 గంటల వరకు అన్ని జిల్లా కేంద్రాల్లో కొనసాగింది. బతుకమ్మ పాటలు.. ఆడబిడ్డల పాటలతో ఎటు చూసిన సందడి వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతి అర్థం పట్టే బతుకమ్మ వేడుకలు మంగళవారం జిల్లా కేంద్రంతోపాటు కొన్ని గ్రామాల్లో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో చివరి రోజు సద్దుల బతుకమ్మ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ప్రతీ ఇంట్లో మహిళలు, యువతులు తీరొక్క రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి అనంతరం పసుపు కుంకుమతో తయారుచేసిన గౌరమ్మను పూజించారు. ఆయా గ్రామాల చెరువు కట్ట సమీపంలో చేరి సాయంత్రం నుంచి రాత్రి వరకు మహిళలు బతుకమ్మ పాటలతో పాటు డీజే పాటలతో ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ చిత్తు చిత్తు బొమ్మ.. శివుని ముద్దుల గుమ్మ.. ఒకేసి పువ్వేసి చందమామ ఒక జాములాయే చందమామ అంటూ సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం చెరువుల్లో నిమజ్జనం చేశారు. నగరంలో నగరపాలక సంస్థ అధికారులు,ఆయా గ్రామాలలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఆట స్థలాలను శుభ్రం చేయించి లైట్లను ఏర్పాటుచేశారు. పోలీసులు ఎలాంటి సంఘటనలు జరుగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు.

## కాంగ్రెస్ బాకీ కార్డులు ఇంటింటికి ప్రచారం చేయాలి : హరీష్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** ప్రతి ఇంటికి కాంగ్రెస్ బాకి కార్డులు పంపిణీ చేయాలని మాజీ మంత్రి హరీష్‌రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎం బాకిపడిందని.. ఒక్కో మహిళకు, రైతుకు ఏంతో బాకిపడిందని, ఒక్కో ఇంటికి ఏంత బాకిపడ్డదో తెలిసేలా బాకి కార్డు విడుదల చేస్తున్నట్లు మాజీ మంత్రి హ రీష్‌రావు వెల్లడించారు.గ్రామనాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌లు. ఎంపిటిసిలు, సీనియర్ నాయకులు, అందరు కలసి ప్రతి ఇంటికి ఈబాకీ కార్డును అందచేసి కాంగ్రెస్ పార్టీ ఎంత బాకిపడిందో వివరించాలని పిలుపునిచ్చారు. మంగళవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డులను మాజీ మంత్రి హరీష్‌రావు విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుబంధుకు 10 వేలు ఇస్తే 15 వేలు ఇస్తామని, కాని వానకాలం రైతుబంధు ఎగ్గోట్టారని విమర్శించారు. యాసంగిలో మూడే కరాలకు ఇచ్చాడని, మిగత వాళ్లందరికి ఎగ్గోట్టారన్నారు. ప్రతి రైతుకు కాంగ్రెస్ 75 వేలు రైతుబంధు బాకిపడిందని, రైతుబంధు ఇస్తాం, కౌలు రైతు కు ఇస్తాం అన్నారు. కౌలు రైతులకు ఒక్క రూపాయైన ఇచ్చారా ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి గజనీలాగా మాట్లాడుతున్నారన్నారు.100 రోజుల్లో ఇస్తానని చెప్పి 700 రోజులైన ఇప్పటి వరకు ఒక్క హామీ నేరవేర్చలేదన్నారు.ఈసమావేశంలో బి ఆర్ఎస్ రాష్ట్ర నేతలు మారెడ్డి రవీందర్‌రెడ్డి,కడవేర్గు రాజన ర్సు, మచ్చ వేణుగోపాల్ రెడి తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, MARY SRAVANTHI YERUVA, W/O. THAMBI RAJU GADE residing at H.NO: 4 -234, Velakanni Nagar Colony, VTC - Shamshabad, Sub dist - Shamshabad, Dist - Ranga Reddy, Telangana- 501218. I have changed my name from SRAVANTHI GADE to MARY SRAVANTHI YERUVA, W/O. THAMBI RAJU GADE for all purposes.

## పోలీస్ కార్యాలయంలో ఆయుధపూజ



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పి కె నరసింహ ఆధ్వర్యంలో ఘనంగా ఆయుధపూజతోపాటు పోలీసు వాహనాల పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషకరమన్నారు. పోలీస్ అధికారులకు, సిబ్బంది దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పిలు రవీందర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, డిఎస్‌పిలు ప్రసన్న కుమార్, రవి, ఏఆర్ డిఎస్‌పి నర్సింహాచారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ తోట లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

## పల్లా వెంకట్‌రెడ్డికి శుభాకాంక్షలు



ప్రజాపక్షం/మునుగోడు : పంజాబ్ రాష్ట్రంలోని చండీఘఢ్‌లో ఈనెల 21 నుండి 25 వరకు జరిగిన సిపిఐ నూతనంగా జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన మాజీ ఎంఎల్‌ఎ పల్లా వెంకట రెడ్డిని మునుగోడు సిపిఐ నాయకులు మంగళవారం హైదరాబాదులో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపిన్నారు.సన్మానించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురజా రామచంద్రం, బుల్గూరి నరసింహ, తీర్పారి వెంకటేశ్వర్లు, సురిగి చలపతి,బి.లాలు, మండల కార్యదర్శి చాపల శ్రీను, గోస్కొండ లింగయ్య,బండమీది యాదయ్య, గట్టుపల్లి నర్సిరెడ్డి, ఉప్పునూతల రమేష్,వనం ఎంకన్న, కుంభం లక్ష్మారెడ్డి, ఏర్కొండ అంజయ్య, కట్కూరి లింగస్వామి ఉన్నారు.



## పల్లె ప్రకృతి వనం నరికివేత

### నరికి వేసిన చెట్లను పరిశీలిస్తున్న పంచాయతీ, ఫారెస్ట్ అధికారులు

ప్రజాపక్షం/ఆలేరు : పల్లె ప్రకృతి వనాన్ని నరికి వేసిన సంఘటన మంగళవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో జరిగింది. గత ప్రభుత్వం హయాంలో పర్యావరణ పరిరక్షణ కోసం కొలనుపాక గ్రామంలో దుర్గమ్మ గుడి వద్ద 2020 సంవత్సరంలో పల్లె ప్రకృతి వనాన్ని ఎకరం ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేశారు. వీటిలో పూల మొక్కలు , చల్లదనానిచ్చే పలు మొక్కలు నాటి చుట్టూ ఫెన్సింగ్ వేసి పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు చెట్లను కోసే మిషన్ల సహాయంతో ప్రకృతి వనంలోని కోర్ కార్పస్ అనే చెట్లను నరికివేసి వాటిని డీసీఎంలో తరలించేందుకు యత్నించారు. దీంతో విషయం తెలుసుకున్న కొలనుపాక గ్రామపంచాయతీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి అడ్డుకున్నారు. కొంతమంది గ్రామస్తుల ఫిర్యాదుతో సమాచారం అందుకున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి భాస్కర్ రెడ్డిని వివరణ కోరగా కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు పల్లె ప్రకృతి వనాన్ని ధ్వంసం చేసి నరికి వేసింది నిజమేనని తెలిపారు. తదుపరి చర్య నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదికలు అందజేస్తామన్నారు.

## కోచింగ్ లేకుండా 3 ప్రభుత్వ ఉద్యోగాలు



ప్రజాపక్షం/నార్కట్‌పల్లి: ఎటువంటి స్టడీ కోచింగ్ లేకుండా నేటి పోటీ కాలంలో మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడమంటే సులభతరం కాని తరుణం లో ఏకంగా మూడు ప్రభుత్వ ఉద్యోగాలను వివాహిత మహిళ సాధించింది. వివరాల్లోకి వెళితే మండలంలోని చెర్వుగట్టు గ్రామానికి చెందిన దయ్యాల భిక్షం, జంగమ్మల కుమార్తె దయ్యాల శ్రీలత అసాధారణ విజయాన్ని సాధించారు. ప్రభుత్వ పాఠశాలలోనే చదువు కొనసాగించిన శ్రీలత గ్రూప్ 2, 3,4లో అద్భుత ఫలితాలను కైవసం చేసుకుంది. ఇటీవల విడుదలైన టిజిపి ఎస్ సి గ్రూప్ 2 లో ఉత్తీర్ణత సాధించి, తెలంగాణ సచివాలయంలోని సాధారణ పరిపాలన విభాగంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా ఎంపికయ్యారు. అలాగే గ్రూప్ 3, గ్రూప్ 4 ఉద్యోగాలు కూడా సాధించడం విశేషం. ప్రస్తుతం తెలుగు విశ్వవిద్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వివాహం తరువాత భర్త సహకారం, స్వంత పట్టుదలతో ఎలాంటి కోచింగ్ లేకుండా ఈ విజయాలను సొంతం చేసుకున్నారు. గ్రామానికి గర్వకారణంగా నిలుస్తున్న శ్రీలతకు గ్రామస్థులు, బంధుమిత్రులు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నారు.

## కృష్ణా నదిలో విద్యార్థి గల్లంతు

### గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు..



ప్రజాపక్షం/నందికొండ: విహారయాత్ర విద్యార్థికి శాపంగా మారింది. దసరా సెలవులు కావడంతో నాగార్జునసాగర్ అందాలను తిలకిద్దామని ఆరుగురు విద్యార్థులు నాగార్జునసాగర్ చేరుకున్నారు.ఆనందంగా గడుపుదామని వచ్చిన విద్యార్థులకు ఈత శాపం గా మారింది. స్థానిక సీఐ శ్రీను నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.హైదరాబాద్ కూకట్‌పల్లికి చెందిన ఆరుగురు విద్యార్థులు ప్రాజెక్టు గేట్లు తెరవడంతో మంగళవారం నాగార్జునసాగర్ అందాలు తిలకిద్దామని స్థానిక ఆంజనేయ స్వామి పుష్కర్ ఘాటు వద్దకు చేరుకోవడం జరిగిందని ఆ పుష్కర ఘాట్ వద్ద సెల్ఫీలు దిగుతూ ఈత మోజులో నదిలోకి దిగగా ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల నుంచి వరద ఉధృతి అధికంగా ఉండటంతో చాణక్య (18) అనే విద్యార్థి నీటిలో పడి కొట్టుకుపోతుండగా అతడిని కాపాడే ప్రయత్నంలో మరొక విద్యార్థి నదిలోకి దిగగా అతను కూడా కొట్టుకుపోతూ ఉండటంతో మరొక విద్యార్థి ధైర్యం చేసి అతని కాపాడడం జరిగిందని గల్లంతైన విద్యార్థి కోసం ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందం తో గాలింపు చర్యలు చే పడుతున్నట్లు సీఐ శ్రీను నాయక్ తెలిపారు.ఈ విద్యార్థులు కూకట్‌పల్లిలో గవర్నమెంట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నట్లు ఆయన అన్నారు.

## కార్మికుల ఆరోగ్యం ప్రధాన కర్తవ్యం

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట మున్సిపాలిటి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు, కార్యాలయ సిబ్బందికి ప్రత్యేక ఆరోగ్య శిభిరం నిర్వహించారు. జిల్లా ఆరోగ్య శాఖ సహకారంతో జరిగిన ఈ హెల్త్ క్యాంప్‌లో పారిశుద్ధ్య సిబ్బందికి ఎచ్.బి శాతం, జిఆర్‌పిఎస్, బిపి, జ్వరం ప్రొఫైల్, రక్త పరీక్షలతో పాటు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సేవలు అందించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటి కమీషనర్ హన్మంతరెడ్డి మాట్లాడుతూ పట్టణ శుభ్రత కోసం నిరంతరం శ్రమించే పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య సంరక్షణపై మున్సిపాలిటికి ప్రత్యేక శ్రద్ధ ఉందన్నారు. వారిని ఆరోగ్యంగా ఉంచడం సమాజ కర్తవ్యమే అన్నారు. ఆరోగ్య శిభిరంలో శానటరి ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, మెడికల్ ఆఫీసర్లు రమ్య, హరిప్రసాద్, సుశాంక్, సూపర్‌వైజర్లు, ల్యాబ్ టెక్నిషియన్లు, ఎఎన్‌ఎంలు, శానటరీ జవాన్లు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ప్రజలకు బాకీపడింది...

### రూ.2 లక్షల కోట్ల వరకు దోచుకున్నారు

### తెలంగాణ టూరిజం సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి



ప్రజాపక్షం/సూర్యాపేట : పదేండ్లు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్‌ఎస్ ప్రజలకు ఎంతో బాకీపడి ఉందని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. ఆ పార్టీ అధ్యక్షులు మాజీ సిఎం కేసీఆర్ రూ.2లక్షల కోట్లు దోచుకున్నారని చెప్పారు. మంగళవారం ఆయన జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత నాలుగు రోజుల క్రితం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజలకు భయపడిందంటూ బాకీ కార్డు పేరుతో కరపత్రాలను ముద్రించి ప్రజలకు పంపిణీ చేయడంపై ఆయన స్పందించారు. ప్రజలకు తమ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 90 శాతం అమలు చేశామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, రైతుబంధు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న వడ్లకు రూ.500 బోనస్, రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. గత పదేండ్ల పాలనలో బిఆర్‌ఎస్ ప్రజలకు ఇచ్చిన హామీలను ఏదీ కూడా పూర్తిస్థాయిలో ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు, రైతు రుణ మాఫీ, దళితులకు 3 ఎకరాల భూమి, కేజీ నుండి పిజి వరకు ఉచిత విద్య, దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానన్న హామీలు ఏమయ్యాయని నిలదీశారు. సూర్యాపేట నియోజక వర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రిగా పనిచేసిన జగదీష్ రెడ్డి కాళ్ళకు స్లిప్పర్లు కూడా సరిగ్గా లేని స్థితి నుండి వేల కోట్ల రూపాయల ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఇలా చెప్పుకుంటూ పోతే హరీష్‌రావు, కేటీఆర్, కవిత, సంతోష్ రావులు వేల కోట్ల ప్రజల సొమ్మును దోచుకు తిన్నారని వారే ప్రజలకు బాకీ పడి ఉన్నారని అన్నారు. దీంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుంటుపడిపోగా ఆర్థిక వనరులను సమకూర్చుకొని తాము ఎన్నికల ముందు ఇచ్చిన హామీలే కాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలు తమ సిఎం రేవంత్ రెడ్డి ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. గ్రామాలలో టిఆర్‌ఎస్ నాయకులు బాకీ కార్డులంటూ తిరగడాన్ని ఆయన ఖండించారు. తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బిసిలకు రిజర్వేషన్లను అమలు చేసిన ఘనత రేవంత్‌రెడ్డి ప్రభుత్వానిదేనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలు రెండు గిన్నిస్ బుక్‌లోకి ఎక్కడం హర్షనీయమన్నారు. ప్రపంచ అందాల పోటీలు నిర్వహించి తెలంగాణ సంసృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చూపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్, మాజీ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, జ్యోతికరుణాకర్, నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్ గౌడ్, వల్దాసు దేవేందర్, నాయకులు సైదిరెడ్డి పాల్గొన్నారు.

## ఎన్నికలను నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

### నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ప్రజాపక్షం/నల్లగొండ: రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో జడ్‌పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించినారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని తెలిపారు. జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్‌పిటిసి ఎన్నికలను నిర్వహించేందుకు ప్రతిపాదించడం జరిగిందని , మొదటి విడతన నల్లగొండ, దేవరకొండ డివిజన్లకు సంబంధించి18 , రెండవ విడతన చండూరు ,మిర్యాలగూడ డివిజన్లకు సంబంధించి 15 జడ్‌పిటిసి, ఎంపిటిసిల ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్‌కు ప్రతిపాదించినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మూడు విడతలలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతిపాదించగా, మొదటి విడతన నల్లగొండ, చండూరు డివిజన్లకు సంబంధించి 318 గ్రామపంచాయతీ లు,రెండవ విడతన మిర్యాలగూడ డివిజన్లోని 282 గ్రామపంచాయతీలు, మూడవ విడతన దేవరకొండ డివిజన్ పరిధిలోని 269 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా లా అండ్ ఆర్డర్ ప్రకారం ఎన్నికలు జరిగే ప్రాంతాలలో రాజకీయ పార్టీల మీటింగులు, ర్యాలీలు పర్మిషన్ లేకుండా చేయరాదని తెలిపారు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరాదని, సోషల్ మీడియాలో అసత్య వార్తలు ప్రసారం చేయరాదని సంబంధిత రాజకీయ పార్టీ నాయకులకు తెలిపారు. సమావేశంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జడ్‌పి సీఈవో శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య,రాజకీయ పార్టీల ప్రతినిధులు గుమ్మల మోహన్ రెడ్డి, మాధవరెడ్డి,పి.నర్సిరెడ్డి,లింగస్వామి,యాదగిరి, అహ్మద్, అద్దంకి రవి తదితరులు ఉన్నారు.

తప్పులు దొర్లకుండా ఎన్నికలను నిర్వహించాలి

**ఎలాంటి తప్పులు దొర్లకుండా జడ్‌పిటిసి, ఎంపిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని**

మంగళవారం ఆమె జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్ లో ఉన్న ప్రతీక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రెసిడింగ్ అధికారులకు ఏర్పాటుచేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఎన్నికల నిర్వహణ విషయమై ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల నియమ, నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పిఓ హ్యాండ్ బుక్ ను క్షుణ్ణంగా చదవాలని చెప్పారు.పోలింగ్ కు సంబంధించిన సామాగ్రి పోలింగ్ పూర్తయ్యే వరకు జాగ్రత్తగా పరిశీలించాలని అన్నారు.ఎన్నికల విధులకు కేటాయించిన ఉద్యోగులందరు తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని, లేనట్లయితే ఎన్నికల నియమ, నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణ అధికారి, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## అమల్లోకి ఎన్నికల ప్రవర్తనా నియమావళి

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించినందున సోమవారం నుండి జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలపై మంగళవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మీడియా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మూడు డివిజన్లలోని 23 మండలాల జడ్‌పిటిసిలకు, 235 ఎంపిటిసిలకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు, 486 గ్రామ పంచాయితీలకు, 4388 వార్డు సభ్యులకు ఎన్నికలు ఉంటాయని తెలిపారు. ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలు రెండు విడతల్లో నిర్వహించేందుకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని, మొదటి విడత సూర్యాపేట డివిజన్ సంబంధించి అక్టోబర్ 9న, 2వ విడత కోదాడ, హుజూర్‌నగర్‌కు సంబంధించిన ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలకు నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. జిల్లాలో గ్రామ పంచాయితీ ఎన్నికలకు 4403 పోలింగ్ కేంద్రాలు, ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలకు 1272 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 541 పోలింగ్ లొకేషన్లు ఉండగా, 340743 మంది పురుష ఓటర్లు, 354050 మంది మహిళా ఓటర్లు మొత్తం కలిపి 694815 మంది ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జడ్‌పి సిఇఓ అప్పారావు, డిపిఓ యాదగిరి, నల్లగొండ అసిస్టెంట్ డైరెక్టర్, సూర్యాపేట డిపిఆర్‌ఓ వెంకటేశ్వర్లు, జిల్లా సమాచార ఇంజనీర్ మల్లేశం, డిప్యూటి సిఇఓ శిరీష, డివిజనల్ పంచాయితీ అధికారి నారాయణరెడ్డి ఉన్నారు.



## కృష్ణా కాలనీలో చోరీ...

### 40 తులాల బంగారు బిస్కెట్లు

### రూ.5 లక్షల నగదు అపహరణ

ప్రజాపక్షం/సూర్యాపేట : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కృష్ణా కాలనీలో భారీ చోరీ జరిగింది. 40 తులాల బంగారు బిస్కెట్ల (4)తోపాటు, రూ.5 లక్షల నగదును దుండగులు దోచుకెళ్లారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం బొబ్బ సువర్చలాదేవి వృద్ధురాలకు ముగ్గురు కుమారులు ఉండగా వారు హైదరాబాద్‌లో వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వృద్ధురాలు అయిన వారి తల్లి సువర్చలాదేవి స్థానికంగా నివాసం ఉండడంతో ఆమెకు సహాయకురాలిగా కరీమాబేగంను నియమించుకున్నారు. అప్పటి వరకు బ్యాంక్ లాకర్‌లో ఉన్న బంగారాన్ని ఆగష్టు 5వ తేదీన ఇంటికి తీసుకొచ్చి పెట్టుకుంది. 10 రోజుల క్రితం తిరిగి బ్యాంక్‌లో పెట్టాలని సహాయకురాలైన కరీమా బేగంతోపాటు తమ ఇంట్లో పైన కిరాయికి ఉంటున్న మహిళతో కలిసి ఆటోలో వెళ్దామని ప్రయత్నించగా ఆమె ఆటో ఎక్కుతుండగా జారి కిందపడింది. వృద్ధురాలిని తాను ఆటోలో తీసుకెళ్ళలేనని చెప్పి ఆటో డ్రైవర్ తిరిగి వెళ్ళిపోయాడు. నగదు కలిగిన మూటను తన నివాసంలోని మొదట తీసిన బీరువాలో కాకుండా వేరే బీరువాలో భద్రపర్చమని సహాయకురాలికి చెప్పగా ఆమె అందులో భద్రపర్చింది. బతుకమ్మ పండుగ సందర్భంగా తమ కుమారులు ఇంటికి రాగా బంగారం, నగదు జాగ్రత్తగా ఉన్నాయా అని అడుగగా ఆమె సహాయకురాలిని అవి తీసి చూపించమని సువర్చలాదేవి చెప్పడంతో అందులో భద్రపర్చిన బంగారు బిస్కెట్లు, నగదు కనపడలేదు. దీంతో వారు కంగారుపడి పోలీసులకు ఫిర్యాదు చేయగా క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ ఆధారాలను సేకరిస్తూ విచారణ చేపట్టారు. కుటుంబ సభ్యులు మాత్రం సహాయకురాలు కరీమా బేగంపై అనుమానం ఉన్నట్లు చెప్పడంతో ఆమెను టూ టౌన్ ఎస్ఐ శివతేజ అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## పండగ పూట పస్తులేనా... ?

### ఐదు నెలల నుండి వేతనాలు రాక కార్మికుల అవస్థలు



ప్రజాపక్షం/నూతనకల్ : చిల్పకుంట్ల మిషన్ భగీరథ ప్లాంట్‌లో పనిచేస్తున్న వర్కర్స్ గత ఐదు నెలల నుండి వేతనాలు చెల్లించకపోవడంతో దసరా పండుగ దగ్గరకి రావడంతో కార్మికుల్లో భయాందోళనకు గురవుతూ పండగ పూట పస్తులు ఉండటమేనా అంటూ ఆవేదన చెందుతూ మంగళవారం మిషన్ భగీరథ ప్లాంట్ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) అధ్యక్ష కార్యదర్శులు ఎల్ రమేష్, బత్తుల హరికృష్ణలు మాట్లాడుతూ గత 5 నెలలు వేతనాలు చెల్లించాలని యాజమాన్యానికి, అధికారులకు అనేక దఫాలు వేడుకున్నా చెల్లించకుండా నిర్లక్ష్యం వహించడంతో, నిరసన వ్యక్తం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దసరా పండుగ అక్టోబర్ 2న ఉన్న నేపథ్యంలో తమ కుటుంబ సభ్యులు పండగపూట పస్తులతో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని, అప్పులు చేసుకొని బండ్లలో పెట్రోల్ పోసుకొని డ్యూటీ చేస్తూ అవస్థలు పడుతున్నా యాజమాన్యం కనీసం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా నేరుగా కార్మికుల ఖాతాలోకి వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రేపు మధ్యాహ్నం లోపు యాజమాన్యం వేతనాలు చెల్లించకపోతే సమ్మెకు దిగుతామని, గ్రామాలకు వాటర్ వెళ్లకుండా నిలుపుదల చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మొగుళ్ల గోపాల్, ఉపాధ్యక్షులు కూసు ఉప్పలయ్య, రామకృష్ణ, చంద్రయ్య, సైదులు, శేఖర్ పాల్గొన్నారు.

## పంగ రాములు మృతి బాధాకరం



ప్రజాపక్షం/దేవరకొండ : ఎఐటియుసి అనుబంధ హమాలీ సంగం సభ్యులు, కొండభీమనపల్లి సిపిఐ గ్రామ శాఖ సభ్యులు కామ్రేడ్ పంగ చిన్న రాములు మంగళవారం తెల్లవారుజామున అకాల మరణం చెందారు. మంగళవారం రాములు పార్థివ దేహంపై ఎఐటియుసి జెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, మండల కార్యవర్గ సభ్యులు వలమల్ల ఆంజనేయులు, హమాలీ సంఘం నాయకులు నీలా వెంకటయ్య, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి వెంకటయ్య ఉన్నారు.


## సైబర్ మోసాలకు గురైన రూ.28 లక్షల సొత్తు రికవరీ...

### బాధితుల బ్యాంక్ ఖాతాలో జమ...

### ఒకే కేసులో రూ.26.4లక్షలు జమ...



ప్రజాపక్షం/సూర్యాపేట : సైబర్ నేరగాళ్ళ మోసాలకు గురై తమ బ్యాంక్ ఖాతాలో సొమ్మును పోగొట్టుకోగా సూర్యాపేట పోలీసులు రూ.28లక్షల సొత్తును రికవరీ చేసి బాధితుల బ్యాంక్ ఖాతాలో జమ చేశారు. ఒకే కేసులో రూ.26.4లక్షలను జమ చేశారు. దీనికి సంబంధించిన వివరాలను జిల్లా ఎస్‌పి కె నరసింహ జిల్లా పోలీస్ కార్యాలయంలో సొత్తు పోగొట్టుకున్న వారికి తమ బ్యాంక్ ఖాతాలలో దానిని జమ చేసి కోర్టు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ఐసిఐసిఐ బ్యాంక్ వినియోగదారుడు సిమెంట్ లారీలు ట్రాన్స్‌పోర్టు చేసే వ్యక్తికి తన మొబైల్ ఫోన్‌కు బ్లూ లింక్ ద్వారా బిజినెస్ ఆఫర్ ఉందంటూ మెసేజ్ పంపగా సైబర్ మోసగాళ్ళు నకిలీ అకౌంట్ సృష్టించి అందులో డబ్బు జమ అవుతున్నట్లు నమ్మించారు. బాధితుడు మెసేజ్‌ను అనుసరిస్తూ మోసగాండ్లు సూచించిన విధంగా మొదటగా రూ.1000 పెట్టుబడి పెట్టగా లాభం చూపించారు. రూ.50వేలు పెట్టుబడి పెడితే మీ డబ్బును తీసుకోవచ్చని ఆశ చూపగా పలుమార్లు వారి అకౌంట్లలో సొమ్మును జమ చేశారు. బాధితుడు వారి మోసాలు గుర్తించకుండా అప్పు చేయడంతోపాటు, ఇంట్లో ఉన్న బంగారం తాకట్టుపెట్టి రూ.37లక్షలు వారి అకౌంట్లలో పెట్టుబడి కింద జమచేశారు. అనంతరం ఆ సంస్థ నుండి ఏలాంటి స్పందన లేకపోవడంతో మోసపోయానని గుర్తించి సైబర్ సెక్యూరిటి టోల్‌ఫ్రీ నంబర్ 1930, సైబర్ సెక్యూరిటి వెబ్సైట్ ఎన్.సి.ఆర్.టి పోర్టల్‌నందు ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై స్పందించిన సూర్యాపేట జిల్లా సైబర్ సెక్యూరిటి, పట్టణ పోలీసులు అప్రమత్తమై కేసు నమోదు చేసి సంబంధిత బ్యాంక్ వారిని సంప్రదించి ఆ అకౌంట్‌లో బదిలీ అయిన రూ.26.42 లక్షలను హోల్డ్ చేయించారు. అనంతరం సైబర్ చట్టాల ప్రకారం లోతైన దర్యాప్తు చేసి కోర్టు ద్వారా సంబంధిత బ్యాంక్‌లకు నోడల్ అధికారుల ద్వారా ముందుకు వెళ్ళి వినియోగదారుడు పోగొట్టుకున్న నగదును మహారాష్ట్రకు చెందిన బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ అండ్ వెస్ట్ బెంగాల్‌కు చెందిన బంధన్ బ్యాంక్ వినియోగదారుల ఖాతాలకు బదిలీ అయిందని గుర్తించి కోర్టు ఆర్డర్ ద్వారా ఆ డబ్బులను బాధితులకు ఇప్పించడం జరిగింది. మరో కేసులో రూ.51వేలను కూడా రికవరీ చేశారు. ఆత్మకూర్(ఎస్) మండలానికి చెందిన బాధితుడు గ్రామ వాట్సప్ గ్రూప్‌లో బిజినెస్ ఏపికె ఫైల్ రాగా ఓపెన్ చేశాడు. ఆ ఫైల్ ఓపెన్ అయిన అనంతరం అతని యొక్క ఫోన్‌ను సైబర్ మోసగాళ్ళు ఆధీనంలోకి తీసుకున్నారు. అనంతరం ఫోన్ నంబర్‌ను బ్లాక్‌చేసి అకౌంట్ నుండి డబ్బులు ఖాళీ చేశారు. తాను మోసపోయానని గుర్తించిన బాధితుడు సైబర్ క్రైమ్ టోల్‌ఫ్రీ నంబర్ 1930కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి బ్యాంక్ అధికారుల ద్వారా అకౌంట్‌ను బ్లాక్ చేసి రూ.51వేలు తిరిగి వారి ఖాతాలో జమ చేయించారు. ఈ సందర్భంగా ఎస్‌పి కె నరసింహ మాట్లాడుతూ సైబర్ మోసం జరిగిన వెంటనే సైబర్ టోల్ ఫ్రీ నంబర్ 1930 కి లేదా ఎన్.సి.ఈ.ఆర్.టి పోర్టల్ నందు ఫిర్యాదు చేయాలని కోరారు. దీని ద్వారా వారు కోల్పోయిన నగదు ఎవరి అకౌంట్‌లోకి పోయింది తిరిగి రికవరీ చేయడం జరుగుతుందని చెప్పారు. బిజినెస్ ఆఫర్ ఉందని తక్కువ పెట్టుబడి పెడితే లాభం వస్తుందని బ్లూ లింక్‌లను అనుసరిస్తే ఎంతో ప్రమాదం అన్నారు. ప్రభుత్వ పథకాల పేరుతో ఇటీవల మోసాలు పెరిగాయన్నారు. వీటిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటి సెల్ ఇన్‌స్పెక్టర్ తోట లక్ష్మి నారాయణ, కమ్యూనికేషన్ హెడ్‌కానిస్టేబుల్ మహేష్, కానిస్టేబుల్ మహేష్‌చారి, రాజేష్, సైదులు, నాగయ్య పాల్గొన్నారు.



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## అమెరికా ఒత్తిడి వల్లే పాక్‌పై యుద్ధం చేయలేదు

### కేంద్ర హోంశాఖ మాజీ మంత్రి పి.చిదంబరం

**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 26/11 ముంబయి ఉగ్రదాడులపై కేంద్ర హోం శాఖ మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం కీలక సమాచారాన్ని వెల్లడించారు. ముంబయి దాడుల అనంతరం తాను కేంద్ర హోం మంత్రిగా బాధ్యతలు తీసుకోవడం నుంచి పాక్‌పై ప్రతిదాడికి అడ్డుపడిన పరిస్థితులను ఆయన ఒక ఇంటర్వ్యూలో వివరించారు. ముంబయి ఉగ్రదాడుల అనంతరం పాకిస్థాన్‌పై సైనిక చర్యకు ఆలోచించినప్పటికీ అంతర్జాతీయ ఒత్తిడులు, ముఖ్యంగా అమెరికా నుంచి వచ్చిన ఒత్తిళ్ల కారణంగా ఆ నిర్ణయం నిలిచిపోయిందని చెప్పారు. అప్పట్లో పాకిస్థాన్‌పై దాడి చేయాలని తన మనసులో ఉందని, అయితే సైనిక చర్యకు దిగరాదని యుపిఎ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ముంబయి ఉగ్రదాడుల్లో 175 మంది ప్రాణాలు కోల్పోయిన కొద్ది రోజులకే కేంద్ర హోంమంత్రిగా పి.చిదంబరం బాధ్యతలు చేపట్టారు. అప్పుడు ప్రపంచం అంతా యుద్ధం ప్రారంభించవద్దని చెప్పడానికి ఢిల్లీకి వస్తోందని, నాటి అమెరికా విదేశాంగ కార్యదర్శి కండోలిజా రైస్ ప్రత్యేకంగా తనను, ప్రధానిని కలిసేందుకు ఢిల్లీకి వచ్చారని చెప్పారు.

### ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసు

## 'ఇడి' ఎదుట నటి ఊర్వశి రౌతేలా



### స్టేట్‌మెంట్ రికార్డు చేసిన దర్యాప్తు అధికారులు

**న్యూఢిల్లీ :** ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ ప్లాట్ ఫారమ్‌గా పేరొందిన '1xbet' పోర్టల్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో యాక్టర్, మోడల్ ఊర్వశి రౌతేలా మంగళవారం నాడు ఇక్కడి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఎదుట హాజరయ్యారు. కరీబియన్ ద్వీపం కురాకోలో రిజిస్టర్డ్ అయిన '1xbet' ప్లాట్ ఫారమ్‌కు ఇండియా అంబాసిడర్‌గా 31ఏళ్ల వయసున్న ఊర్వశి రౌతేలా వ్యవహరిస్తున్నారు. మనీలాండరింగ్ చట్టంలోని నిబంధనల ప్రకారం ఫెడరల్ దర్యాప్తు సంస్థ ఊర్వశి రౌతేలా స్టేట్‌మెంట్ రికార్డ్‌ను ప్రారంభించిందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ దర్యాప్తులో భాగంగా గత కొద్ది వారాలుగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ క్రికెటర్లు యువరాజ్ సింగ్, సురేష్‌రైనా, రాబిన్ ఊతప్ప, శిఖర్ ధావన్‌తోపాటు యాక్టర్లు సోనూసూద్, మిమి చక్రవర్తి (మాజీ టిఎంసి ఎంపి) అంకుశ్ హజ్రా (బెంగాలీ సినిమా)తదితరులను ప్రశ్నించింది. దర్యాప్తులో భాగంగా మనీలాండరింగ్ చట్టం కింద కొంతమంది క్రీడాకారులు, నటులయొక్క కోట్లాది రూపాయల ఆస్తులను జప్తు చేయనుంది. పోర్టల్ 1xbetకి సంబంధించిన ఈ కేసు దర్యాప్తులో భాగంగా కొంత మంది సెలెబ్రిటీలు కొందరు వివిధ రకాల ఆస్తులను సంపాదించడానికి చెల్లించిన ఎండార్స్‌మెంట్ రుసుమును ఉపయోగించుకున్నారని అధికార వర్గాలు తెలిపాయి. ఈ ఆస్తులు మనీలాండరింగ్ నిరోధక చట్టం ప్రకారం నేరానికి అర్హత పొందుతాయి. కురాకోలో నమోదైన 1xbet ప్రకారం ఇది బెట్టింగ్ పరిశ్రమలో 18 సంవత్సరాలుగా ప్రపంచ గుర్తింపు పొందిన బుక్‌మేకర్. వెబ్‌సైట్‌లోని అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం కంపెనీ యాప్ 70భాషలలో అందుబాటులో ఉండటంతో వేలాది క్రీడా ఈవెంట్‌లపై పందెం వేస్తుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఒక చట్టాన్ని తీసుకురావడం ద్వారా రియల్‌మనీ గేమింగ్‌ను నిషేధించిం ది. ప్రభుత్వం నిషేధానికి ముందు చేపట్టిన మార్కెట్ విశ్లేషణ సంస్థల, ఏజెన్సీల అంచనాల ప్రకారం, ఇటువంటి వివిధ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లలో దాదాపు 22 కోట్ల మంది భారతీయ వినియోగదారులు ఉన్నారు. కాగా, వీటిలో సగం మంది రెగ్యులర్ యూజర్లు ఉన్నారు.

# నన్ను ఏమైనా చేసుకోండి

### మా పార్టీ నాయకులను టార్గెట్ చేయొద్దు
### టివికె వ్యవస్థాపక అధ్యక్షుడు విజయ్ వీడియో సందేశం



**చెన్నై :** తమిళనాడులోని కరూర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనతో తన హృదయం పూర్తిగా బాధతో నిండిపోయిందని టివికె అధినేత, నటుడు విజయ్ అన్నారు. తన జీవితంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోలేదన్నారు. తన మనసు పూర్తిగా బాధతో నిండిపోయినట్లు ఆయన చెప్పారు. కరూర్ తొక్కిసలాట ఘటన జరిగిన రెండు రోజుల తర్వాత విజయ్ తొలిసారి స్పందించారు. ఈ మేరకు మంగళవారం ఓ వీడియో విడుదల చేశారు. ఈ ఘటనలో తమ తప్పిదమేమీ లేకపోయినా డిఎంకె సర్కార్ తమపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిందని ఆయన విమర్శించారు. స్టాలిన్ ప్రభుత్వానికి ప్రతీకార వాంఛ ఉంటే తనను ఏమైనా చేసుకోవచ్చన్నారు. తమ పార్టీ నేతలను టార్గెట్ చేయొద్దని ప్రభుత్వాన్ని కోరారు. కరూర్ జిల్లాకు చెందిన టివికె నేతలపై పోలీసులు కేసులు పెట్టిన నేపథ్యంలో విజయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. కరూర్ ఘటన నన్ను తీవ్రంగా కలిచివేసింది. నాపై అమిత ప్రేమతో ప్రజలు ర్యాలీకి వచ్చారు. తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. త్వరలోనే కరూర్ వెళ్లి బాధితులను పరామర్శిస్తాను. వాస్తవానికి మేము ఏ తప్పు చేయకపోయినా, మాపై కేసులు పెట్టారు. నిజం త్వరలోనే బయటపడుతుంది. వాస్తవానికి ఏం జరిగిందనేది ప్రజలకు తెలుసు. కరూర్ ప్రజలు నిజం చెప్పినప్పుడు, దేవుడే వచ్చి నిజం చెప్పినట్లుగా ఉంది. వాస్తవానికి నేను ఇలాంటి పరిస్థితులను ఎప్పుడూ ఎదుర్కోలేదు. నా హృదయం ఆవేదనతో నిండిపోయింది' అని అన్నారు. 'సిఎం స్టాలిన్ మాపై ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తున్నారా? కావాలంటే నాపై ప్రతీకారం తీర్చుకోవచ్చు. నాపై కోపం, మా నాయకులపై చూపించవద్దు. మా నాయకులపై కేసులు పెడుతున్నారు. ఇది సరైంది కాదు. నేను ఇప్పటికే 5 జిల్లాల్లో ప్రచారం చేశాను. కానీ కరూర్‌లోనే ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది? నేను ర్యాలీ కోసం అన్ని జాగ్రత్తలు తీసుకున్నా, కానీ ఊహించని ఘటన జరిగింది. నేను ఎప్పుడూ ఎవరికీ అపకారం తలపెట్టలేదు. ప్రజలు నాపై చూపిస్తున్న ప్రేమకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను. ఇకపై మరింత బలంగా ప్రజల్లోకి వెళ్తాం' అని విజయ్ స్పష్టం చేశారు. ఇటీవల కరూర్‌లో జరిగిన టివికె ప్రచార ర్యాలీ సందర్భంగా తొక్కిసలాట జరిగి 41మంది మృతి చెందారు. మరికొందరు గాయపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై తమిళనాడులో తీవ్ర రాజకీయ దుమారం రేగుతోంది. దీంతో కరూర్ తొక్కిసలాట ఘటనపై పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ దుర్ఘటనకు సంబంధించిన ఇప్పటికే పలువురిపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే ఇప్పటి వరకు పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు బాధ్యుడిగా పేర్కొంటూ టివికె పార్టీ కరూర్ పశ్చిమ జిల్లా మథియాళన్, కార్యకర్త పౌన్‌రాజ్, యూట్యూబర్ ఫెలిక్స్ జెరాల్డ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిపై హత్యాయత్నం, ప్రజా భద్రతకు ముప్పు కలిగించడం సహా పలు సెక్షన్ల కింద అభియోగాలు మోపారు.

## బిహార్‌లో తుది ఓటరు జాబితా విడుదల

### సోషల్ మీడియాలో ప్రకటించిన బిహార్‌లో ప్రధాన ఎన్నికల అధికారి



**న్యూఢిల్లీ :** బిహార్‌లో అనేక వివాదాలకు నెలవుగా మారిన ఓటరు జాబితా ప్రత్యేక సవరణను పూర్తి చేసిన ఎన్నికల సంఘం తుది ఓటరు జాబితాను ప్రకటించింది. ఎస్ఐఆర్ డ్రాఫ్ట్ జాబితాపై వచ్చిన అన్ని అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని ఈ జాబితాను తయారు చేసినట్టు తెలిపింది. బిహార్‌లో ప్రధాన ఎన్నికల అధికారి తన సోషల్ మీడియాలో ఈ ప్రకటన చేశారు. కాగా, బిహార్ ఓటరు తుది జాబితా ప్రకటించడంతో వచ్చేవారం బిహార్ శాసనసభ ఎన్నికల షెడ్యూలును కూడా ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. అక్టోబర్ చివరలో ఛట్ పండగ తర్వాత తొలిదశ ఎన్నికలు నిర్వహించనున్నట్టు సమాచారం. బిహార్ ఎన్నికలతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లో జరగనున్న ఉప ఎన్నికల కోసం ఇసి 470 మంది పరిశీలకుల్ని నియమించింది. వచ్చేనెల 3న సాధారణ, పోలీసు, వ్యయ పరిశీలకుల వివరాలపై ప్రకటన వెలువడుతుందని అధికారిక వర్గాలు వెల్లడించాయి.

**భారీగా ఓటర్ల తొలగింపు**

ఎస్ఐఆర్ ప్రక్రియ తరువాత ఎలక్షన్ కమిషన్ బిహార్ ఓటర్ల జాబితాలో చాలా సవరణలు చేసింది. పెద్ద సంఖ్యలో ఓటర్ల తొలగించింది. ముసాయిదా జాబితా ప్రకారం, ఎస్ఐఆర్ ప్రక్రియకు ముందు బిహార్‌లో 7.89 కోట్ల మంది ఓటర్లు ఉంటే, అందులో 65.63 లక్షల మంది ఓటర్లను తొలగించింది. వీరిలో మరణించిన, నకిలీ పత్రాలు సమర్పించిన వారు ఉన్నట్లు పేర్కొంది. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్ల చిరునామాలను నవీకరించినట్లు తెలిపింది. ఎస్ఐఆర్ ప్రక్రియ కింద కొత్త ఓటర్ల పేర్లను కూడా ఓటరు లిస్ట్‌లో చేర్చినట్లు స్పష్టం చేసింది. ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 1 మధ్య ఏకంగా 16.56 లక్షలకు పైగా యువత కొత్తగా ఓటర్ రిజిస్ట్రేషన్ కోసం ఫారం6ను సమర్పించారు. ఎన్నికల కమిషన్ అక్టోబర్ 45 తేదీల్లో బిహార్‌ను సందర్శించనుంది. దీని తరవాత ఏ క్షణంలోనైనా బిహార్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించవచ్చని తెలుస్తోంది. బిహార్ శాసనసభ పదవీకాలం 2025 నవంబర్ 22న ముగియనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని 246 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

### అరెస్టు చేసిన వారిని విడుదల చేసే వరకు

# కేంద్రంతో చర్చలు జరపం

**న్యూఢిల్లీ :** లెహ్‌లో పర్యావరణ కార్యకర్త సోనం వాంగ్‌చుక్ సహా అరెస్టు చేసిన ఇతరులను విడుదల చేసేంత వరకు కేంద్రం జరిపే చర్చల్లో పాల్గొనబోమని కార్గిల్ డెమాక్రటిక్ అలియన్స్ (కెడిఎ) పేర్కొంది. కాల్పులపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది. కెడిఎ సహచైర్మన్ అస్గర్ అలీ కర్బలై మంగళవారం మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబర్ 24న లేహ్‌లో జరిగిన బంద్ సందర్భంగా భద్రతా దళాలు జరిపిన కాల్పులపై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కెడిఎ లడాఖ్‌లోని రెండు జిల్లాల్లో ఒకటైన కార్గిల్‌కు చెందిన నాయకుల సంఘం. ఇది అపెక్స్ బాడీ లేహ్‌తో పాటు, కేంద్ర పాలిత ప్రాంతానికి రాష్ట్ర హోదా కోసం కేంద్రంతో చర్చలు జరుపుతోంది. తాము అపెక్స్ బాడీ లేహ్‌తో నిరంతరం సంప్రదిస్తున్నామని, సోనమ్ వాంగ్‌చుక్ విడుదలయ్యే వరకు, అరెస్టులు ఆపివేసే వరకు, అరెస్టు చేసిన వారిని విడుదల చేసే వరకు, న్యాయ విచారణకు ఆదేశించే వరకు తాము కేంద్రంతో చర్చలలో పాల్గొనబోమని కర్బలై అన్నారు. యుటి అధికార యంత్రాంగం, హోంమంత్రిత్వశాఖ చేసిన ఆరోపణలన్నింటినీ కెడిఎ త్రోసిపుచ్చింది. సోనమ్ వాంగ్‌చుక్‌ను వెంటనే విడుదల చేయాలని తాము వారికి గట్టిగా చెప్పాలనుకుంటున్నామన్నారు.

## బిజెపితో పొత్తుకంటే రాజీనామే మేలు

### జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా



**న్యూఢిల్లీ :** కేంద్ర పాలిత ప్రాంతానికి రాష్ట్ర హోదాను వేగవంతం చేయడానికి బిజెపితో పొత్తు పెట్టుకోవడం కంటే రాజీనామా చేయడమే మంచిదని జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. అనంతనాగ్ జిల్లాలోని అచాబల్ ప్రాంతంలో జరిగిన ఒక కార్యక్రమంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర హోదా కోసం ఎటువంటి రాజకీయ రాజీకి తాను సిద్ధంగా లేనన్నారు. 'మీరు (ప్రజలు) సిద్ధంగా ఉంటే, నాకు చెప్పండి. ఎందుకంటే నేను ఆ వ్యాపారం చేయడానికి సిద్ధంగా లేను. బిజెపిని ప్రభుత్వంలో చేర్చుకోవాల్సిన అవసరం ఉంటే, నా రాజీనామాను అంగీకరించండి. ఇక్కడ ఉన్న ఏ ఎమ్మెల్యేనైనా ముఖ్యమంత్రిని చేసి, బిజెపితో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయండి, నేను దానికి సిద్ధంగా లేను' అని ఆయన అన్నారు. బిజెపిని ప్రభుత్వంలో చేర్చుకుంటే, రాష్ట్ర హోదా త్వరగా పునరుద్ధరించబడి ఉండేదని అబ్దుల్లా అన్నారు. 'మనం బిజెపిని ప్రభుత్వంలో చేర్చుకోవాల్సిన అవసరం ఉందా? అని ప్రశ్నిస్తూ బిజెపిని ప్రభుత్వంలో చేర్చుకోవడం ద్వారా మనకు బహుమతి లభించే అవకాశం ఉందని, రాష్ట్ర హోదాను త్వరగా మంజూరు చేసి ఉండేవారు' అని ఆయన అన్నారు. 2015లో పిడిపి–బిజెపి కూటమిని ప్రస్తావిస్తూ, బిజెపిని కలుపుకోకుండానే జమ్ముకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పడి ఉండేదని సిఎం గుర్తు చేశారు. రాష్ట్ర హోదా పునరుద్ధరణ కోసం తాను పోరాటం కొనసాగిస్తానని, కానీ శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా చేస్తానని అబ్దుల్లా అన్నారు. ఎంతమంది యువత రక్తాన్ని చిందించాలని కోరుకుంటున్నారు అని నిలదీస్తు దానికి తాను సిద్ధంగా లేనని స్పష్టం చేశారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా పోరాడుతామని, రాజ్యాంగం, చట్టం పరిధిలో హక్కులను సాధిస్తామన్నారు. కానీ ప్రజల ఇళ్ల విధ్వంసమయ్యే చర్యలకు తాను సిద్ధంగా లేనన్నారు. లడాఖ్‌లోని పరిస్థితిని ప్రస్తావిస్తూ, అక్కడి ప్రజలు ఆగస్టు 5, 2019న వేడుకలు జరుపుకున్నారని, కానీ ఇప్పుడు నిరసన తెలుపుతున్నారని, రాష్ట్ర హోదా, ఆరవ షెడ్యూల్ హోదాను డిమాండ్ చేస్తున్నారని ఆయన అన్నారు. లడాఖ్‌లోని ప్రజలు ఇప్పుడు తమకు జరిగినది తప్పు అని చెబుతున్నారని, కార్గిల్ ప్రజలు ఆ నిర్ణయాన్ని ఎప్పుడూ అంగీకరించలేదన్నారు.


**భూమి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పోయినాయి**

(1) **రాజబోయిన బిక్షపతి తండ్రి రామయ్య**, చాడ గ్రామంకు చెందిన డాక్యుమెంటు నెంబర్: 984 / 1995, సర్వే నెంబర్: 108/4, (2) **రాజబోయిన అంజమ్మ భర్త బిక్షపతి,** చాడ గ్రామం. డాక్యుమెంటు నెంబర్: 985/1995 సర్వే నెంబర్: 112అ3 గల వ్యవసాయ భూమికి చెందిన డాక్యుమెంట్లు ఎస్ఆర్ఓ మోత్కూర్ నందు రిజిస్ట్రేషన్ చేయబడిన ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు: 25/09/2025న చాడ నుండి భువనగిరికి బస్సులో ప్రయాణిస్తుండగా బ్యాగులో నుండి జారి పోయినాయి. ఎవరికైనా దొరికినచో ఇవ్వగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు:
**రాజబోయిన శంకర్**
గ్రామం: చాడ
మండలం: మోటకొండూరు
జిల్లా: యాదాద్రి భువనగిరి
రాష్ట్రం: తెలంగాణ
ఫోన్ నెం: 7893425811



**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**
**ARB.NO. 934 of 2024**
Between:
**M/s. Pramida Chit Funds Pvt. Ltd., Warangal Branch** ..... Disputant
And
**KOPPARAPU PRASANNA KUMAR & Others** .....Opponents
To,
**Opp. No. 1.** Sri. Kopparapu Prasanna Kumar, S/o. Venkataiah, Age: 47 Years, Occ: Pvt Employee. R/o. H.No. 1-9-1129/2, 1st Floor, Sri Sai Nivas, Sahakar Nagar, Hanumakonda, C/o. H.No. 16-4-400, Fort Road, Warangal.
**Opp. No. 2.** Sri. Thopucherla Venugopal, S/o. Rama Rao, Age: 47 Years, Occ: Business, R/o. H.No. 1-*139/2, Vadlakonda, Parvathagiri, Warangal. C/o. H.No. 5-10-5, Vikitha X Ray & Diagnostics, Amrutha Children Hospital, Kishanpura, Hanumakonda.
**Opp. No. 3.** Sri. Bandari Rajesh, S/o. Sammaiah, Age: 36 Years, Occ: Pvt Employee, R/o. H.No. 22-1-68, Weavers colony, CKM College, Deshaipet, Warangal.
**Opp. No. 4.** Sri. Ampojwalam Venugopal Raju, S/o. Sreepal Raju, Age: 49 Years, Occ: Business, R/o. H.No. 11-29-97, Shanthinagar, Fort Raod, Warangal.
**Opp. No. 5.** Sri. Musipatla Narender, S/o. Rathnakar, Age: 46 Years, Occ: ATO, O/o. Executive Engineer, SRSP Camp, Choppadandi, Karimnagar, R/o. H.No. 1-7-883/7/G4, Pooja Homes, Nandi Hills, Hunter Road, Hanumakonda.
Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **10-10-2025** for your appearance. On that day you have to appear in person at **11:00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.
**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL**



**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, WARANGAL**
**ARB.NO. 933 of 2024**
Between:
**M/s. Pramida Chit Funds Pvt. Ltd., Warangal Branch** ..... Disputant
And
**KOPPARAPU PRASANNA KUMAR & Others** .....Opponents
To,
**Opp. No. 1.** Sri. Kopparapu Prasanna Kumar, S/o. Venkataiah, Age: 47 Years, Occ: Pvt Employee. R/o. H.No. 1-9-1129/2, 1st Floor, Sri Sai Nivas, Sahakar Nagar, Hanumakonda, C/o. H.No. 16-4-400, Fort Road, Warangal.
**Opp. No. 2.** Sri. Musipatla Narender, S/o. Rathnakar, Age: 46 Years, Occ: ATO, O/o. I & CAD, Division No.4 of SRSP-II, Janagaon, R/o. H.No. 1-7-883/7/G4, Pooja Homes, Nandi Hills, Hunter Road, Hanumakonda.
**Opp. No. 3.** Sri. Thopucherla Venugopal, S/o. Rama Rao, Age: 47 Years, Occ: Business, R/o. H.No. 1-139/2, Vadlakonda, Parvathagiri, Warangal. C/o. H.No. 5-10-5, Vikitha X Ray & Diagnostics, Amrutha Children Hospital, Kishanpura, Hanumakonda.
**Opp. No. 4.** Sri. Bandari Rajesh, S/o. Sammaiah, Age: 36 Years, Occ: Pvt Employee, R/o. H.No. 22-1-68, Weavers colony, CKM College, Deshaipet, Warangal.
Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **10-10-2025** for your appearance. On that day you have to appear in person at **11:00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.
**DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATION, WARANGAL.**



**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**
**ARB.NO. 558 of 2024**
Between:
**M/s. YODHA Chit Funds Pvt. Ltd., KAZIPET Branch** ..... Disputant
And
**Smt. Syed Shakila Rizwana & Others** ..... Opponents
To,
**Opp.No. 1.** Smt. Syed Shakeela Rizwana, W/o.Asleem, Age: 50 Years, Occ: House wife . R/o. H.No:1-5-152, Jublee Market, kzipet, Hanamkonda.
**Opp.No. 2.** Sri. Voochokoial Ramesh , S/o. Kishan , Age: 42 Years, Occ: Govt Employee, R/o. H.No. b28,KC Camp,Hanamkonda,Warangal.
**Opp.No. 3.** Sri. Mohammed Sajith , S/o. Shabber Hussain ali , Age: 47 Years, Occ: Govt Employee, R/o. H.No. 19-6-266, Rangashipeta,Warangal.
**Opp.No. 4.** Sri. Noothi Suresh, S/o. Pochaiah , Age:50 Years,Occ: Govt Employee, R/o. H.No:1-9-304, July Basith nagar,Subedari,Hanamkonda.
Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**10-10-2025** for your appearance. On that day you have to appear in person at **11:00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.
**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL**



**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**
**ARB.NO. 300 of 2025**
Between:
**M/s. Bhuvanalaxmi Chit Fund Pvt. Ltd., Warangal Branch** ..... Disputant
And
**Sri. Madambedu Raghavendra Rao & Others** .....Opponents
To,
**Opp.No. 1.** Sri. Raghavendra Rao Madambedu, S/o. Madhusudhan Rao, Age: 50 Years, Occ: Railway Contractor, R/o.H No: 2-12-333/3, Vidyaranyapuri, Hanamkonda Dist.
**Opp.No. 2.** Smt. Mothe Kalyani, W/o. Raghavendra Rao, Age: 45 Years, Occ: Agriculture Extensic, Govt Of TG. Makkarajupeta, Chegunta Mdl, Medak Dist, R/o H.No. 12-333/3, Vidyaranyapuri, Hanamkonda.
Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **10-10-2025** for your appearance. On that day you have to appear in person at **11:00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.
**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL**



**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**
**ARB.NO. 299 of 2025**
Between:
**M/s. Bhuvanalaxmi Chit Fund Pvt. Ltd., Warangal Branch** ..... Disputant
And
**Sri. Muthineni Srinivasa Rao & Others** .....Opponents
To,
**Opp.No. 2.** Sri. Yerra Narsi Reddy, S/o. Ramalingaiah, Age: 49 Years, Occ: School Asst at ZPHS Velikatta, R/o. H.No. 1-60, Karkala, Thorrur, Mahabubabad. C/o. H.No. Plot No-37, Road No-5, Vidyuthnagar Phase-II, Prakashreddypet, Hanamkonda.
**Opp.No. 3.** Sri. Peram Shyam Sunder, S/o. Sathaiah, Age: 57 Years, Occ: SGT at Govt P.S. School, Rangasaipet, Warangal, R/o H.No.2-10-789/10, Flat No-101, Madhuvanai Apartment, Teachers Colony Road, Waddepally, Hanamkonda.
**Opp.No. 4.** Sri. Macherla Rajeshwar, S/o. Janardhan, Age: 53 Years, Occ: SGT at MPPS Ramakunta Thanda, Vennaram, Dornakal, Mahabubabad, R/o. H.No. 11-25-314, Kothawada, Warangal.
Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **10-10-2025** for your appearance. On that day you have to appear in person at **11:00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.
**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL**



**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**
**ARB.NO. 298 of 2025**
Between:
**M/s. Bhuvanalaxmi Chit Fund Pvt. Ltd., Warangal Branch** ..... Disputant
And
**Sri. Shenkeshi Srinivas & Others** .....Opponents
To,
**Opp.No. 2.** Sri. Bolla Rajendraprasad, S/o. Bikshapathi, Age: 44 Years, Occ: SGT Govt Of TG,1 Mangapet, , Jayashankar Bhupalpally, R/o H.No3-98, Nallbelly, Arshanpalle, Bolionipalli, Warangal Dist.
**Opp.No. 3.** Sri. Kanna. Venkata srinivasa Rao S/o. Harinath Rao, Age: 50 Years, Occ: SGT Govt Of TG,1 ,Moodthanda, Nekkonda R/o. H.No. 16-3-766, Ekashilanagar, Warangal Dist.
**Opp.No. 4.** Sri. Eaga Venu, S/o. Chandramouli, Age: 55 Years, Occ: School Asst, Govt Of TG, ZPSS Mekalagattu, Raghunathpally, Jangaon, R/o. H.No1-1-796/2&3100, Flat No 30 Gangu Vimala Enclave, Street No 2 ,Siddarathnagar, Hanamkonda.
**Opp.No. 5.** Sri. Gadipelli Ravishankar, S/o. Rajeshwar Rao, Age: 53 Years, Occ: Lab Technician GR One,M G M Hospital, Warangal Dist, R/o H.No.18-1-102, Ursu Beside Metarnity Hospital, Subash Nagar, Warangal.
**Opp.No. 6.** Sri. Teerthala Thirupathi, S/o. Rajaram, Age: 49 Years, Occ: Head Constable Govt Of TG, Mamunoor camp, Warangal. R/o H.No:2-11-514/18, Vijayanagar Colony, Hanamkonda.
Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **10-10-2025** for your appearance. On that day you have to appear in person at **11:00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.
**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL**



**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**
**ARB.NO. 297 of 2025**
Between:
**M/s. Bhuvanalaxmi Chit Fund Pvt. Ltd., Warangal Branch** ..... Disputant
And
**Sri. Padi Pradeep Reddy & Others** .....Opponents
To,
**Opp.No. 1.** Padi Pradeep Reddy, S/o, Madhusudhan Reddy, Age: 58 Yrs, Occu: Co-Ordinater At S.R. College, Nizamabad, R/o: H.No. 1-7-50, Sri Sai Colony, Subedari, Hanamkonda.
**Opp.No. 2.** Sri. Samala Sudhakar, S/o. Yellaiah, Age: 57 Years, Occ: School Asst, ZPHS, Mandelagudem, Raghunathpally Mdl, Jangaon Dist, R/o. H.No. 24-7-325, Sri Sai Colony, Subedari, Hanamkonda.
**Opp.No. 3.** Smt. Enugula Shailaja, W/o, Muralidhar, Age: 54 Yrs, Occ: Asst Sub Inspector of Police, Station Shyampet, Warangal, R/o: H.No. 5-2-93/2, Bokkalagadda, New Kothur, Hanamkonda.
**Opp.No. 4.** Sri. Dasyam Venkata Krishna, S/o, Venkateshwara Swamy, Age: 58 Yrs, Occu: SGT at MPPS. VSR Nagar, Bachannapet Mdl, Jangaon Dist, R/o: Plot No: 203, H.No: 2-10-193, Srisaanvi Happy Homes, Beside St Thomas School / Churuch, SBH Colony, Hanamkonda.
Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **10-10-2025** for your appearance. On that day you have to appear in person at **11:00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.
**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL**



**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**
**ARB.NO. 296 of 2025**
Between:
**M/s. Bhuvanalaxmi Chit Fund Pvt. Ltd., Warangal Branch** ..... Disputant
And
**Sri. Mamidi Kishtaiah & Others** .....Opponents
To,
**Opp.No. 1.** Mamidi Kishtaiah, S/o. Narsaiah, Age: 50 Years, Occ: ASI, TGSP, Mamunoor Camp R/o. Jawahar nagar, Near Tollplaza, Govindaravpet Mdl Warangal Dist.
**Opp.No. 2.** Sri. Ramesh Kothapelly, S/o. Sambaiah, Age: 44 Years, Occ: Police Constable, Govt Of TG. CPO Office, Warangal, R/o H.No 1-62, Maheshwaram, Narsampet, Warangal Dist.
**Opp.No. 3.** Sri. Modem Sambaiah S/o. Yellaiah, Age: 47 Years, Occ: Asst.Sub Inseptor, Govt Of TG, Mamunoor Camp Warangal R/o. H.No. 24-4-329, Shasthri Nagar, Darga Kazipet, Warangal.
**Opp.No. 4.** Sri.Burra Srinivas, S/o.Laxminarayana, Age: 44 Years, Occ:Police Constable, Govt Of TG, Police Station, Subedari, Hanamkonda, R/o. H.No1-100, Nadanamvada, Itikalapally, Narsampet, Warangal 506132.
**Opp.No. 5.** Sri. Bandarapu Srinivas, S/o. Venkateshwarlu, Age: 49 Years, Occ: RI Thasildar Office, (MRO) Mangapet Mdl , Mulugu Dist, R/o H.No.50-1-60/1, Arepally, Warangal.
**Opp.No. 6.** Sri. Siddaboina Kommaiah, S/o.Rangaiah, Age: 50 Years, Occ: Head Constable Govt Of TG, Mamunoor camp, Warangal. R/o H.No:3-54 Dabeerpet Khanapur, Warangal 506132,
**Opp.No. 7.** Sri.Veeraiah Sheelam, S/o .Sommaih, Age: 41 Years, Occ:Jr Head Constable, Mamunoor camp, Warangal R/o . H.No:1-30, Venkatapur, Thorrur, Mahabubabad, Warangal.
Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **10-10-2025** for your appearance. On that day you have to appear in person at **11:00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.
**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL**



**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**
**ARB.NO. 295 of 2025**
Between:
**M/s. Bhuvanalaxmi Chit Fund Pvt. Ltd., Warangal Branch** ..... Disputant
And
**Smt. Kolluri Mamatha & Others** .....Opponents
To,
**Opp.No. 1.** Smt. Mamatha Kolluri, W/o.Sathish, Age: 43 Years, Occ: Private Employee,Hanamkonda R/o. Plot No 402, Ravula Residency, Hunterroad, Hanamkonda Dist
**Opp.No. 2.** Sri. Sathish Kolluri, S/o.Ramaswamy,: Age: 43Years, Occ:Linemen, TSNPDCL, Naakkalagutta, Hanamkonda, Warangal Dist, R/o Plot No 402, Ravula Residency, Hunterroad, Hanamkonda Dist
**Opp.No. 3.** Sri. Rajendar Muppu S/o. Kumaraswamy, Age: 40 Years, Occ: Jr.Linemen, 33/11KV Substation, Athmakur, TSNPDCL, Hanamkonda, R/o. H.No.6-35, Athmakur, Warangal Dist.
**Opp.No. 4.** Sri. Mallaiah Mushka, S/o.Komuraiah, Age:45Years, Occ:Jr.Linemen,33/11 KV Substation, TSNPDCL, Gopalpur R/o. 2-4-941, Gokulnagar, Old Bus Depot, Hanamkonda.
Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **10-10-2025** for your appearance. On that day you have to appear in person at **11:00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.
**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL**



**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**
**ARB.NO. 294 of 2025**
Between:
**M/s. Bhuvanalaxmi Chit Fund Pvt. Ltd., Warangal Branch** ..... Disputant
And
**Sri. Gosukula Sammaiah & Others** .....Opponents
To,
**Opp.No. 1.** Sri. Gosukula Sammaiah, S/o.Laxmaiah, Age: 40 Years Occ:RMP Doctor at Eturnagaram, Occ: R/o. H.No: 1-73, Etunagaram, Kannaigudem (Mdl), Mulugu.
**Opp.No. 2.** Sri. Nayeni Balaraju, S/o. Ramireddy, Age: 50 Years, Occ: Superintendent at MPP, Kannigudem, Mulugu, R/o H.No: 23-3-1/4/6, Near Mother Therissa BED College. Kuntinagulagudem, Palvancha, Badradri Kothagudem.
**Opp.No.3.** Sri. Radarapu Narayana, S/o: Sammaiah, Age: 42 Years, Occ: Junior Asst at MPPP, Kannaigudem, Mulugu R/o. Hno:4-127, Tadvai, Ktapuram, Mulugu.
Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **10-10-2025** for your appearance. On that day you have to appear in person at **11:00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.
**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL**



**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**
**ARB.NO. 293 of 2025**
Between:
**M/s. Bhuvanalaxmi Chit Fund Pvt. Ltd., Warangal Branch** ..... Disputant
And
**Sri. Gandarla Venkatanarsu & Others** .....Opponents
To,
**Opp.No. 1.** Sri. Gandarla Venkatanarsu, S/o.Laxmaiah, Age: 46 Years Occ: Business at Nethakanigudem, Govindaraopet (Mdl), R/o.H.No: 2-162/c, Nethakanigudem, Karlapalle (Post), Laxmipuram, Govindaraopet, Mulugu.
**Opp.No. 2.** Sri. Jadi Venkateshwarlu, S/o. Pentaiah ,Age: 46 Years, Occ: VRO at Roheer, Etunagaram (Mdl) R/oH.No: 2-172, Laxmipuram, Govindaraopet (Mdl), Mulugu
**Opp.No. 3.** Sri. Arram Narsaiah, S/o: Sammaiah, Age: 50 Years, Occ: VRO, Ramannagudem, Etunagaram (Mdl), R/o. Hno: 12-385/5, Akulavari Ghanpur, Etunagaram (Mdl), Mulugu (Dist).
**Opp.No. 4.** Sri. Parsika Pandaiah, S/o: Muthaiah, Age: 42 Years, Occ: VRO, at Akulavari Ghanpur, Etunagaram (Mdl), R/o. Hno: 5-52, Muthyalammagudem, Mahabubabad (Dist).
**Opp.No. 5.** Smt. Aku.Vijaya, W/o: Krishna, Age:44Years, Occ: VRO, at Shankarajpally, Etunagaram (Mdl), R/o. Hno: 1-129/3, Pasra nagaram, Govindaraopet (Mdl), Mulugu (Dist).
Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **10-10-2025** for your appearance. On that day you have to appear in person at **11:00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.
**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL**



**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**
**ARB.NO. 292 of 2025**
Between:
**M/s. Bhuvanalaxmi Chit Fund Pvt. Ltd., Warangal Branch** ..... Disputant
And
**Smt. Deshini Srimatha & Others** .....Opponents
To,
**Opp.No. 1.** Smt. Deshini Srimatha, W/o. Vijaykumar, Age: 37 Years, Occ: R/o. H.No: 4-9-186, Kumarpally, Hanamkonda, Warangal.
**Opp.No. 2.** Sri.Dulam Rakesh, S/o.Rajaiah, Age: 37 Years, Occ: Police Constable, Duggondi R/o H.No: 1-9-198/1, Nagendra Nagar, Julywada, Hanamkonda.
**Opp.No. 3.** Sri.Kondapaka Mahender, S/o. Veeraswamy, Age: 31 Years, Occ: Asst Manager, DBS Bank, Mahabubabad, R/o. Hno: 6-24, Cherlapalle, Madikonda, Hanamkonda.
**Opp.No. 4.** Sri.Deshini Santhosh Kumar, S/o.Dasharatham, Age:48 Years, Occ: Artisani ERO, Parkal, R/o.H.No: 4-9-186, Kumarpally, Hanamkonda, Warangal.
**Opp.No. 5.** Sri. Thoutireddy. Damoder Reddy, S/o.Mohan Reddy, Age: 70 Years, Occ:, R/o.Hno:2-7-119, Bhavani Nagar, Excise Colony, Hanamkonda.
Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **10-10-2025** for your appearance. On that day you have to appear in person at **11:00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.
**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL**



**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**
**ARB.NO. 291 of 2025**
Between:
**M/s. Bhuvanalaxmi Chit Fund Pvt. Ltd., Warangal Branch** ..... Disputant
And
**Sri. DASARI SHRAVAN KUMAR & Others** .....Opponents
To,
**Opp.No. 1.** Sri. Dasari Shravan Kumar, S/o. Rama Swamy, Age: 42 Years, Occ: Pvt Employee, R/o. H.No. 3-62, Near Police Station, Nekkonda, Warangal.
**Opp.No. 2.** Sri. Kommu Rajender, S/o. Iylaiah, Age: 51 Years, Occ: PET at ZPPSS Inugurthy, Mahabubabad, R/o. H.No. 1-80, Ramalayam Road, Nekkonda, Warangal.
**Opp.No. 3.** Sri. Vaddaboina Venkata Ramana, S/o. Komuraiah, Age: 51 Years, Occ: School Asst at ZPHS, Nekkonda, R/o H.No. 1-177, Gundrapally Road, Nekkonda, Warangal.
**Opp.No. 4.** Sri. Dasari Srinivas, S/o. Rama Swamy, Age: 48 Years, Occ: Enaadu Reporter, R/o. H.No. 3-62, Near Police Station, Nekkonda, Warangal.
**Opp.No. 5.** Smt. Dasari Shakunthala, W/o. Rama Swamy, Age: 68 Years, Occ: Pensioner, R/o. H.NO. 3-62, Near Police Station, Nekkonda, Warangal.
Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **10-10-2025** for your appearance. On that day you have to appear in person at **11:00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.
**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL**



**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**
**ARB.NO. 290 of 2025**
Between:
**M/s. Bhuvanalaxmi Chit Fund Pvt. Ltd., Warangal Branch** ..... Disputant
And
**Sri. A. VENKATESHWAR RAJU & Others** .....Opponents
To,
**Opp.No. 1.** Sri. Ambati Venkateshwar Raju, S/o, Sudhakar Raju, Age: 56 Yrs, Occu: Superintendent in M.P.P. Janagaon, R/o: H.No. 1-7-1554, Srinivas Nagar, Balasamudram, Hanamkonda.
**Opp.No. 2.** Sri. Barmavath Srinu, S/o. Laxmaiah, Age: 52 Years, Occ: Superintendent, Govt of TG Mandala Praja Parishath, Mulugu, R/o. H.No. 2-5, Neredupalli, Mallampalli, Warangal.
**Opp.No. 3.** Ambati Ramesh, S/o. Ailaiah, Age: 55 Years, Occ; 58 Years, Occ: Superintendent Govt TG DRDO, Jangaon, R/o. H.No. 12-54, Sapthagiri Colony, G.P. Kurremla, Ghatkesar, Medchal.
**Opp.No. 4.** Sri Bahunuthula Seetharam Nayudu, S/o. Venkatappaiah, Age: 57 Years, Occ: Superintendent, Govt of TG, MPDO, MPP Chityal, Nalgonda, R/o. H.No. 23-06-94, Sai Nagar Colony, Hunter Road, Hanamkonda.
**Opp.No. 5.** Sri. Mohd Ashfaque, S/o, Ishaque, Age: 55 Yrs, Occ: Senior Asisstant, Govt of Panchayathiraj, PIU, Mulugu, R/o: H.No: 35-4-392, Brudavan Colony, Gopalpur, Hanamkonda.
**Opp.No. 6.** Sri. Gangarapu Sunil Kumar, S/o, Anandam, Age: 46 Yrs, Occu: Superintendent Govt of TG, M.P.P. Hasanparthy, Hanamkonda, R/o: H.No: Flot No: 513, Vishnusree Lotus Garden Apartment, 100ft Road, Hanamkonda.
**Opp.No. 7.** Sri. Gudepu Yugander Reddy, S/o. Chandra Reddy, Age: 57 Years, Occ: Junior Asisstant Govt of TG ZPSS, Pasra, Govindaraopet, Mulugu, R/o. H.No. 1-7-1802/1, Near Water Tank, Srinivas Nagar, Hanamkonda.
Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **10-10-2025** for your appearance. On that day you have to appear in person at **11:00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.
**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL**



**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**
**ARB.NO. 266 of 2025**
Between:
**M/s. Pramida Chit Funds Pvt. Ltd., Warangal Branch** ..... Disputant
And
**MOHAMMED ABDULLAH & Others** .....Opponents
To,
**Opp. No. 1.** Sri. Mohammed Abdullah, S/o. Sajed, R/o. H.No. 16-9-722, Puppalagutta, Warangal.
**Opp. No. 2.** Sri. Syed Ifthikar Hussain, S/o. Syed Ghouse, R/o. H.No. 11-23-462, L.B. Nagar, Warangal
**Opp. No. 3.** Sri. Mohd. Yahyaa, S/o. Rabbani, R/o. H.No. 16-3-603, Ekasila Nagar, Warangal.
**Opp. No. 4.** Sri. Mohd. Naseer Ahmed, S/o. Jameel Ahmed, R/o. H.No. 16-3-28/1, Beside Keerthi Bar, Kareemabad, Warangal.
**Opp. No. 5.** Smt. Mohd Salma, W/o. Mohd. Yahyaa, R/o. 11-23-880, L.B. Nagar, Warangal.
**Opp. No. 6.** Sri. Abdul Shukoor, S/o, Abdul Salam, R/o. H.No. 14-6-97, Nizampur, Opp: warangal Hospital, Warangal.
Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **10-10-2025** for your appearance. On that day you have to appear in person at **11:00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.
**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL**

ప్రజాపక్షం
బుధవారం, 01 అక్టోబరు

# స్పష్టతలేని శాంతి ప్రణాళిక

గాజాలో శాంతి స్థాపనకు కృషి చేస్తున్నట్టు పదేపదే ప్రకటించుకుంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజా 'శాంతి ప్రణాళిక'లో స్పష్టత కరవైంది. హమాస్ గతంలో తిరస్కరించిన అంశాలే పునరావృతమయ్యాయి. ఆయుధాలు విడిచిపెట్టడానికి హమాస్ నిరాకరిస్తున్నప్పటికీ, మరోసారి అదే నిబంధన. ఇజ్రాయెల్ సైన్యం గాజాలో ఉండడానికి వీల్లేదని పాలస్తీనియన్లు పదే పదే కోరుతున్నప్పటికీ, అస్పష్టమైన వ్యాఖ్యలతో గందరగోళం సృష్టించే ప్రయత్నం. గాజా భూభాగంపై 'బఫర్ జోన్' ప్రతిపాదన, పరోక్షంగా ఇజ్రాయెలీ సైన్యం అక్కడే ఉంటుందని స్పష్టం చేస్తున్నది. హమాస్ తిరస్కరిస్తున్న రెండు అంశాలే తాజా 'శాంతి ప్రణాళిక'లోనూ కనిపిస్తున్నాయి. గాజాలో శాంతి స్థాపనకు శ్రమిస్తున్న ఈజిప్టు తదితర దేశాలను సంప్రదించకుండా, ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహుతో కలిసి ట్రంప్ ఏకపక్షంగా ప్రణాళికను సిద్ధం చేయడం విడ్డూరం. హమాస్ తిరస్కరిస్తున్న ప్రతిపాదనలనే పునరావృతం చేయడం వ్యూహాత్మక కుట్ర. గాజా ప్రస్తుత పరిస్థితికి హమాస్‌ను కారణంగా చూపే ప్రయత్నం. దోషిగా ప్రపంచం ముందు నిలబెట్టే మంత్రాంగం. 'శాంతి ప్రణాళిక'ను అంగీకరిస్తే హమాస్ తన ఉనికిని కోల్పోతుంది. కాదని వ్యతిరేకిస్తే, గాజా విధ్వంసానికి తెరదించే అవకాశాన్ని అడ్డుకుందనే చెడ్డ పేరు మూటగట్టుకుంటుంది. రెండు రకాలుగానూ హమాస్‌ను ఇరికించడం తప్ప, నిజమైన శాంతి స్థాపనకు అమెరికా, ఇజ్రాయెల్ ప్రయత్నిస్తున్నాయన్నది అనుమానమే. బాధిత ప్రాంతాల్లో మానవతా సాయాన్ని అమెరికా, బ్రిటన్ పర్యవేక్షించాలని, గాజా వ్యవహారాలను 'పాలస్తీనా అథారిటీ' పర్యవేక్షిస్తుందనేవి ప్రతిపాదనలోని కీలక అంశాలు. ఇవి అమలైతే, ఇన్నాళ్లూ తెరవెనుక నిలబడి ఇజ్రాయెల్‌కు సహకరిస్తున్న అమెరికా, ఐరోపా దేశాలు ఇకపై ప్రత్యక్షంగానే గాజాలోకి చొరబడడానికి గేట్లు తెరుచుకుంటాయి. హమాస్ స్థావరాలు.. సొరంగాలను ధ్వంసం చేసే పేరుతో మరికొంతకాలం విధ్వంసం కొనసాగించడమే ఈ ప్రతిపాదన ఆంతర్యంగా కనిపిస్తున్నది. పాలస్తీనా నుంచి గాజాను పూర్తిగా వేరుచేయడం, అంతర్జాతీయ సంస్థల నియంత్రణలో ఉంచడం వంటి ప్రతిపాదనల ఔచిత్యం అగమ్యగోచరం. ఇరువైపులా తక్షణ కాల్పుల విరమణ జరగాలని అంటున్నా, ఇజ్రాయెల్ సంపూర్ణ సైన్య ఉపసంహారణపై స్పష్టత మృగ్యం. గాజాలో పాలన, నిర్వహణల్లో హమాస్ పాత్ర శూన్యం. ఆయుధాలు విడిచిపెట్టి, స్థావరాలను ధ్వంసం చేసుకొని, గాజాను ఇజ్రాయెల్, అమెరికా, ఐరోపా దేశాలకు అప్పగించడం హమాస్‌కు మరణశాసనం.

పాలస్తీనియన్లు ఏ లక్ష్యం కోసం పోరాడుతున్నారో, అది నెరవేరే మార్గమేదీ 'శాంతి ప్రణాళిక'లో లేదు. పైగా పొంచి ఉన్న ఎన్నో ప్రమాదాలు... గాజా పునరుద్ధరణ ముసుగులో అమెరికా జోరుగా వ్యాపారం చేసుకుంటుంది. 'బఫర్ జోన్' అంటూ ఇజ్రాయెల్ గాజాలోనే తిష్ఠవేస్తుంది. అంతర్జాతీయ మానవతా సాయం పేరుతో అమెరికా అనుకూల శక్తులన్నీ ఒక్కటై, గాజాను ఆక్రమిస్తాయి. పూర్తిగా తమ ఆధీనంలోకి తెచ్చుకుంటాయి. 'పాలస్తీనా అథారిటీ' అనేది అమెరికా బృందం ఆధీనంలో కీలుబొమ్మ అవుతుంది. 'శాంతి ప్రణాళిక' ముమ్మాటికీ అమెరికా, ఇజ్రాయెల్ అనుకూల పత్రం. వైట్‌హౌస్ విడుదల చేసిన 21 పాయింట్ల 'శాంతి ప్రణాళిక' ఓ మేడిపండు. ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తిన ప్రతిసారీ, గాజాలో శాంతి పేరిట అమెరికా హడావిడి ప్రకటనలు చేయడం కొత్తేమీ కాదు. ఇజ్రాయెల్ వ్యతిరేక ఉద్యమాలు, నిరసన ప్రదర్శనలను అడ్డుకోవడానికి అమెరికా తెరలేపిన మరో కొత్త నాటకం. ఇది గాజాలో శాంతి స్థాపనకు ఏమాత్రం అనుకూలించని 'శాంతి ప్రణాళిక'. అమెరికా పెత్తందారీ విధానాలకు పరాకాష్ట. పాలస్తీనాను ప్రపంచ పటం నుంచి తుడిచివేయడానికి అగ్రరాజ్యం వేస్తున్న మరో ఎత్తుగడ. గాజా పునరుద్ధరణ, పరిపాలనలో తమ ప్రమేయం ఏమాత్రం లేని ప్రతిపాదనను హమాస్ అంగీకరించడం అసాధ్యం. ఇజ్రాయెల్ సైన్య సంపూర్ణ ఉపహరణను కోరుతున్న హమాస్ 'బఫర్ జోన్'కు సానుకూలత వ్యక్తం చేయదని అమెరికాకు తెలియంది కాదు. హమాస్ డిమాండ్లను, ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోకుండా అమెరికా, ఇజ్రాయెల్ తెరపైకి తెచ్చిన కొత్త ప్రతిపాదన నిజానికి పాతదే. ఎన్నో అంశాలపై స్పష్టతలేని ఈ ప్రణాళిక ఎవరికి అనుకూలమో తెలుస్తూనే ఉంది. ఇప్పుడు హమాస్ మరోసారి తన డిమాండ్లను ముందుకు తీసుకొస్తుంది. శాంతికి హమాస్ అంగీకరించడం లేదని అమెరికా మరోసారి నానా యాగీ చేస్తోంది. ప్రపంచ శాంతికి ట్రంప్ విశేషంగా కృషి చేస్తున్నారని మళ్లీమళ్లీ ప్రకటించుకుంటుంది. నోబెల్ శాంతి బహుమతి ఆయనకే ఇవ్వాలని కోరుతుంది. సొంత లాభాలే తప్ప, అమెరికా, ఇజ్రాయెల్ తెచ్చిన ఈ కొత్త ప్రతిపాదన గాజాలో శాంతి స్థాపనకు ఉద్దేశించింది కాదనే అనుకోవాలి.

# సోషలిజం భావన పట్ల బెదురుతున్న అమెరికా మితవాదులు



ఎం.కోటేశ్వరరావు

అమెరికాలో ఉన్న మీడియా, కొంతమంది ప్రముఖ వ్యాఖ్యాతలు తెలిసిగానీ తెలియకగానీ, వ్యతిరేక భావంతో, వక్రీకరించి సోషలిజం, కమ్యూనిజాల గురించి తెగ ప్రచారం చేస్తున్నారు. యువత వామపక్ష భావాలవైపు మళ్లకుండా ఉండాలంటే ఇదే దారి అని భావిస్తున్నట్లుగా కనిపిస్తున్నది. '' ట్రంప్ సోషలిస్టా ? మీడియా అలా ఆలోచిస్తున్నది '' అనే శీర్షికతో ట్రిల్ అనే మాగజైన్ సెప్టెంబరు 26న ఒక విశ్లేషణ రాసింది. దాని సారాంశం ఇలా ఉంది. మీడియా, కొంతమంది ప్రముఖులు ట్రంప్ చర్యలను కొన్నింటిని వర్ణించేందుకు సోషలిస్టు అనే పదాన్ని వినియోగించినట్లు, ఆ పదం సరైనదేనా అంటూ వర్ణన సాగింది. గతనెలలో అట్లాంటిక్ పత్రిక ప్రచురించిన ఒక వ్యాసానికి ''ట్రంప్ మితవాద సోషలిజం'' అనే శీర్షిక పెట్టింది. ప్రైవేటు రంగంలో ఉన్న మీడియా, విశ్వవిద్యాలయాలు, న్యాయ కంపెనీల పట్ల ట్రంప్ నిరంకుశ పోకడలను ప్రత్యేకంగా ప్రస్తావించి అట్లాంటిక్ పత్రిక విశ్లేషణ రాసింది. ఈ పూర్వరంగంలో అనేక ప్రసారాల్లో, ప్రముఖులు కూడా ట్రంప్ జోక్యాల మీద అలాంటి వర్ణనలు చేస్తున్నారు. వారిలో కాలిఫోర్నియా డెమోక్రటిక్ గవర్నర్ గావిన్ న్యూసమ్ ఒకడు. రిపబ్లికన్ పార్టీ సెనేటర్ రాండ్ పాల్ కూడా సోషలిజం వైపుగా ఒక అడుగు వేసినట్లు ట్రంప్ గురించి వ్యాఖ్యానించాడు. ఫార్చ్యూన్ పత్రిక ''మాగా (మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ అమెరికాను మరోసారి అగ్రస్థానంలో నిలపండి) కార్యక్రమం మార్క్సిస్టుగా ఇంకా చెప్పాలంటే పెరిగి మావోయిస్టుగా'' ఉన్నట్లు పేర్కొన్నది. ఇక న్యూయార్క్ టైమ్స్ పత్రికైతే పెట్టుబడిదారీ విధానంమీద దాడి అంటూ ట్రంప్ చర్యలను వర్ణించింది. అధ్యక్షుడిని కామ్రేడ్ అని వర్ణించింది. ఇంటెల్ కంపెనీలో పదిశాతం వాటాలను ప్రభుత్వం తీసుకోవటాన్ని సోషలిజంగా వ్యాఖ్యాత పేర్కొన్నాడు.

సోమవారం నాడు డెమోక్రటిక్ పార్టీకి చెందిన మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ''మనం ఒక కమ్యూనిస్టు నియంత'' తో వ్యవహరిస్తున్నాం అని చెప్పారు. ''నూట ఏడు రోజుల జ్ఞాపకాలు'' అనే పేరుతో రాసిన సంకలనాన్ని ఆమె విడుదల చేశారు. ట్రంప్ రెండవ ఏలుబడి ఎలా ఉంటుందో ఆమె జోశ్యం చెప్పారు. ప్రైవేటురంగం అణగిమణిగి ఉంటుందని తాను అనుకోవటం లేదని పేర్కొన్నారు. సోమవారం రాత్రి ఒక టివిలో మాట్లాడుతూ పరిశ్రమలో అగ్రగణ్యులు ప్రజాస్వామ్య పరిరక్షకులుగా ఉంటారని ఆశించానని, వారు మౌనంగా ఉన్నారని చెప్పారు. ప్రజాస్వామ్యం పెట్టుబడిదారీ విధానాన్ని నిలబెడుతుంది, పెట్టుబడిదారీ విధానం ప్రజాస్వామ్యంలో వర్ధిల్లుతుంది అన్నారు. గత ఏడాది తాను ట్రంప్‌ను ఒక క్రూరుడు అని వర్ణించానని ఇప్పుడు అతనితోనే పని చేస్తున్నామని చెప్పారు. మన ప్రజాస్వామ్యాన్ని కమ్యూనిస్టు నియంతలతో పోలిస్తే మనం ఇప్పుడు నియంత ట్రంప్‌తోనే వ్యవహరిస్తున్నామన్నారు. కార్పొరేట్ శక్తులు ట్రంప్ బెదిరింపులకు భయపడి నోరు విప్పటం లేదని చెప్పారు.

అమెరికాలో కమ్యూనిస్టు వ్యతిరేకతను రెచ్చగొట్టటంలో, వక్రీకరించటంలో రిపబ్లికన్లు, డెమోక్రాట్లు దొందూ దొందే. ఇటీవలి కాలంలో అమెరికాలో జడ్ జనరేషన్ సోషలిజం, కమ్యూనిజం పట్ల సానుకూలతను వ్యక్తం చేయటాన్ని చూస్తే సోషలిస్టు జగన్నాథ రథ చక్రాలను అడ్డుకోవటం శత్రువుల వల్లకాదన్నది స్పష్టం.పెట్టుబడిదారీ విధాన కుంభస్థలం వంటి న్యూయార్క్ నగరంలో నవంబరులో జరిగే మేయర్ ఎన్నికలో డెమోక్రటిక్ సోషలిస్టు జోహ్రాన్ మమ్దానీ తాజా సర్వేల ప్రకారం 45శాతం ఓట్లతో ముగ్గురు ప్రత్యర్థులకంటే ఎంతో ముందున్నాడు. సమీప ప్రత్యర్థి, డెమోక్రటిక్ పార్టీ తిరుగుబాటు నేత మాజీ గవర్నర్ ఆండ్రూ కుమో 25శాతం దగ్గరే ఉన్నాడు. అదే పార్టీకి చెందిన ప్రస్తుత మేయర్ ఎరిక్ ఆడమ్స్ కూడా తిరుగుబాటు అభ్యర్థిగా పోటీలో ఉన్నాడు. న్యూయార్క్ మేయర్ ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డెమోక్రటిక్ సోషలిస్టు జోహ్రాన్ మమ్దానీకి ఓటు వేయాలని కోరుతూ న్యూయార్క్ రాష్ట్ర గవర్నర్ కాథీ ప్రకటన చేయటంతో డోనాల్డ్ ట్రంప్ చిందులు తొక్కాడు. గత కొద్ది నెలలుగా తాను మేయర్ ఎన్నికల్లో జోక్యం చేసుకోనంటూ గవర్నర్ దూరంగా ఉండి ఆకస్మికంగా మద్దతు ప్రకటించింది. దాంతో కేంద్రం ఇచ్చే నిధులు నిలివేస్తానని ట్రంప్ బెదిరించాడు. కరుడు గట్టిన కమ్యూనిస్టుకు గవర్నర్ మద్దతు ప్రకటించాడంటూ వ్యాఖ్యానించాడు. అదెలా జరుగుతుంది, వాషింగ్టన్ (ఫెడరల్ ప్రభుత్వం) పరిస్థితిని దగ్గరగా పరిశీలిస్తున్నదని పేర్కొన్నాడు. మమ్దానీ ఎన్నికైతే పోలీసు యంత్రాంగానికి నిధుల కోత పెడతాడని, పౌరులకు రక్షణ ఉండదని వ్యతిరేకులు ప్రచారం చేస్తున్నారు. గాజాలో ఇజ్రాయెల్ జరుపుతున్న దారుణాలను వ్యతిరేకించటం, పాలస్తీనియన్లకు మద్దతు ప్రకటించటాన్ని ట్రంప్ జీర్ణించుకోలేక పోతున్నాడు. ధనికుల మీద పన్నులు పెంచుతానంటూ చేసిన వాగ్దానంతో ధనికులుగా ఉన్నవారు ఎలాగైనా ఓడించాలని పెద్ద ఎత్తున డబ్బు సంచులతో రంగంలోకి దిగారు. ఆ పన్నులతో నగర పౌరులకు ఉచిత బస్ ప్రయాణం, పిల్లల సంరక్షణ కేంద్రాలు, కార్పొరేషన్ తరపున చౌకధరలకు సరకులను అందించే దుకాణాలను ప్రారంభిస్తానని, అద్దెలను పెంచకుండా చూస్తానని మమ్దానీ చెప్పాడు.

గతంలో సోషలిజం విఫలమైంది అన్న ప్రచారం పెద్ద ఎత్తున జరిగింది. ఇప్పుడు కేపిటలిజం విఫలమైంది అనే భావన రోజురోజుకూ పెరుగుతున్నది. ఇటీవల కాటో, యు గవ్ సంస్థలు జరిపిన సర్వేలో అమెరికా సమాజంలో మార్పులు కనిపించాయి. విద్యా సంస్థలు, మీడియాలో కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారం యువత మీద పెద్దగా కనిపించటం లేదని చెప్పవచ్చు. మొత్తంగా సోషలిజం పట్ల 43, కమ్యూనిజం పట్ల 14శాతం, 18–29 ఏండ్ల మధ్య వయస్సువారిలో సోషలిజం పట్ల 62శాతం, కమ్యూనిజం పట్ల 34శాతం మంది సానుకూల వైఖరిని వెల్లడించారు. అమెరికా సమాజంలో 18–29 సంవత్సరాల వయస్సు వారు 5.2కోట్ల మంది ఉన్నారు, అంటే 3.2 కోట్లమంది సోషలిజం పట్ల సానుకూలతను ప్రదర్శించినట్లు అయితే సోషలిజం అంటే ఏమిటో నిర్వచించలేదు గనుక స్పష్టత లేదని కొందరు భాష్యం చెబుతున్నారు. కొంతమంది అలా ఉన్నప్పటికీ సైద్ధాంతిక చర్చ జరుగుతున్నది గనుక తెలుసుకోవటం అసాధ్యమేమీ కాదు.

డెమోక్రటిక్ పార్టీలో 66శాతం మంది సోషలిజం పట్ల సానుకూలంగా ఉన్నారని కూడా సర్వేలు వెల్లడించాయి. అసలు విషయం ఏమంటే ఎవరెన్ని చెప్పినా కమ్యూనిస్టు వ్యతిరేకులకు ఇది పెద్ద దెబ్బ. సోషలిజానికి అనుకూల మా కాదా అనేదాని కంటే పెట్టుబడిదారీ విధానం వైఫల్యం చెందిందని గ్రహించటం కూడా పాలకవర్గాలకు ఆందోళన కలిగించే అంశం.

మొత్తంగా సమాజంలో 14 శాతం, 18–29 ఏండ్ల యువతలో 34శాతం మంది కమ్యూనిజం పట్ల సానుకూలత వ్యక్తం చేయటాన్ని జీర్ణించుకోలేని వారు కమ్యూనిజం పని చేయదని యువతరం తెలుసుకోవాలంటూ విశ్లేషణలు రాస్తున్నారు. పాత చింతకాయ పచ్చడి జాడీల దుమ్ముదులుపుతున్నారు. సోషలిజం పనిచేయకపోతే వివిధ రంగాలలో కమ్యూనిస్టు చైనా నేడు అమెరికాను సవాలు చేసే స్థితికి ఎలా ఎదిగిందన్నదానికి సమాధానం చెప్పటం లేదు. ఆస్ట్రేలియాలోని లేబర్ పార్టీ నిజానికి ఒక బూర్జువా పార్టీ తప్ప మరొకటి కాదు. ప్రస్తుతం అధికారంలో ఉంది. దాని పోకడ నయా కమ్యూనిజం వైపు ఉన్నదంటూ వ్యతిరేకులు ధ్వజమెత్తుతున్నారు. వారు చూపుతున్న కారణాలేమిటంటే ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు జరుపుతున్నదన్నది ఒకటి. స్వేచ్ఛ తక్కువగా ఉండే విధానాలను అనుసరిస్తున్నదని, ఆ ప్రాంతంలో చైనా ప్రాబల్యాన్ని అడ్డుకోలేకపోతున్నదని, ప్రధాని అల్బనీస్ రాజకీయ జీవితం ప్రారంభ దినాల్లో కమ్యూనిస్టు ఉద్యమంతో దగ్గరి సంబంధాలు కలిగి ఉన్నాడని, కమ్యూనిస్టులను పొగిడాడని, కొంతమంది లేబర్ పార్టీ నేతలకు చైనా కమ్యూనిస్టు పార్టీతో సంబంధాలు ఉన్నాయని, చైనా బిల్డింగ్ అసోసియేషన్ సభ్యులతో కలసి భోజనం చేశారని, గతంలో అల్బనీస్ పొరుగున ఉన్న విక్టోరియా రాష్ట్ర మాజీ ప్రధాని డేనియల్ ఆండ్రూస్ చైనాను చూసి కరోన సమయంలో కఠిన నిబంధనలను అమలు జరిపాడని, చైనా మిలిటరీ పరేడ్‌కు వెళ్లాడని, రెండవసారి గెలిచిన తరువాత షీ జింపింగ్‌తో భేటీ కోసం అల్బనీస్ ఆరు రోజుల పాటు జరిపిన చైనా పర్యటన అనుమానాస్పదంగా ఉందంటూ ఒక వ్యాఖ్యాత తన చౌకబారు తనాన్ని వెల్లడించుకున్నాడు.

సోషలిజం, కమ్యూనిజాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారానికి ఇవి మచ్చుతునకలు మాత్రమే. ఐరోపా, ఇతర అనేక దేశాల్లో ఇలాంటి వక్రీకరణలు నిత్యకృత్యం. అగ్రభాగాన ఉన్న అమెరికాలో న్యూయార్క్, మినియపోలిస్ పట్టణ మేయర్లకు జరిగే ఎన్నికలలో డెమోక్రటిక్ సోషలిస్టులు జోహ్రాన్ మమ్దానీ, ఓమా ఫతే పోటీ చేస్తున్నారు. వారు ఓడినా, గెలిచినా అమెరికాలో పెనుమార్పులు ఇప్పటికిప్పుడు జరగవు. కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారానికి పెట్టింది పేరైన జో మెకార్థీ తిరిగి రావాల్సిన అవసరం ఉందని కొందరు పిలుపు ఇచ్చారంటేనే మితవాదశక్తులు బెంబేలెత్తుతున్నట్లు స్పష్టం అవుతున్నది. అందుకే కమ్యూనిస్టులు, ఇతర పురోగామి శక్తులు నయా మెకార్థిజాన్ని ఎదుర్కోవటంలో గతంలో చేసిన పొరపాట్లను పునరావృతం కానివ్వకూడదని నిర్ణయించాయి. దాన్లో భాగంగా మథనం జరుపుతున్నాయి. ట్రంప్ పోకడలు మెకార్థీని పోలి ఉన్నట్లు చెబుతున్నారు.

1950 దశకంలో జో మెకార్థీ ఒక రిపబ్లికన్ సెనెటర్. అబద్దాలు చెప్పటంలో పేరుమోసిన వాడు. ఇప్పుడు అమెరికాలో డోనాల్డ్ ట్రంప్ అండ్ కో నుంచే అది జరుగుతున్నది. నాడు మెకార్థి చేసిన ప్రచారం ఏమంటే విద్రోహులైన కమ్యూనిస్టులు విదేశాంగశాఖలో ప్రవేశించారని 205 మంది జాబితా తన దగ్గర ఉందని చెప్పాడు. అయితే దాన్నెపుడూ బహిర్గతపరచలేదు. తరువాత జరిపిన విచారణలో మెకార్థీ చెప్పినవన్నీ అసత్యాలని తేలింది. ఆ సమయంలో హాలీవుడ్‌తో సహా అనేక రంగాలలో పురోగామి భావాలు కలిగిన అనేకమందికి కమ్యూనిస్టు ముద్రవేసి ఎంతో హానికలిగించారు. ఇప్పుడూ అదే జరుగుతోంది, గిట్టని ప్రత్యర్థులపై ఆ పేరుతో దాడి చేస్తున్నారు. మీడియాలో ట్రంప్‌ను, అతగాడి విధానాలను విమర్శించే వారిని నిర్దాక్షిణ్యంగా తొలగిస్తున్నారు.

హత్యకు గురైన ట్రంప్ అనుయాయి పచ్చి మితవాది చార్లీ కిర్క్ గురించి వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టును తొలగించారు, లేకపోతే ప్రసార అనుమతులను రద్దు చేస్తామని ట్రంప్ యంత్రాంగం బెదిరించింది. పాలస్తీనాకు మద్దతు ప్రకటించటం, ఇజ్రాయెల్ దుర్మార్గాన్ని నిరసించటాన్ని సహించలేని యంత్రాంగం కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో 160మంది విద్యార్థుల పేర్లను ప్రభుత్వానికి అందచేసింది. అందుకే మెకార్థీ చచ్చినా మెకార్థీయిజం పురుడు పోసుకుంటున్నదని చెబుతున్నారు. అయితే రోజులు మారాయి. జడ్ జనరేషన్ 66శాతం మంది సోషలిజం పట్ల సానుకూలత వ్యక్తం చేశారన్న అంశాన్ని విస్మరిస్తున్నారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యుడిని మూసిపెట్టటం ఎలా అసాధ్యమో భావజాలాన్ని అణిచిపెట్టటం కూడా అంతే !

# వృద్ధులను ఆదరిద్దాం, అండగా నిలబడదాం

చెట్టుకు పూసిన పూలు వాడిపోకమానవు. అలాగే, పుట్టిన ప్రతి మనిషిలో వృద్ధాప్యం రాకమానదు. ఇదంతా సృష్టి ధర్మంలో భాగం. ప్రతి ఇంట్లోనూ ముసలివాళ్లుండటం సర్వసాధారణం. అన్ని దశల మాదిరిగానే వృద్ధాప్యం వస్తుంది. ఇది అచ్చం పసితనం మాదిరిగానే ఉంటుంది. కొంటె అల్లరి వీరిలో కనిపిస్తుంది. చిన్న పలకరింపునే వారు కోరుకుంటుంటారు. మనవలు, మనవరాళ్లతో ఆడుకోవాలని ఉబలాటపడుతుంటారు. చాలామంది వారిపై కసురుకుంటుంటారు. ఒకరోజు మనమూ వృద్ధులమవ్వాల్సిందే అన్నది నేటితరం మరవద్దు. పెద్దల పట్ల నేటితరం చూపిస్తున్న వ్యవహారశైలిని పరిగణనలోకి తీసుకొని అంతర్జాతీయ స్థాయిలో ఈ సమస్యను చర్చించి వృద్ధుల దినోత్సవాన్ని జరుపుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తించారు.

**ఏటా అక్టోబర్ 1వ తేదీన ప్రపంచ వృద్ధుల దినోత్సవం**

మొట్టమొదటిసారిగా వియన్నాలో 1984లో వయో వృద్ధుల గురించి అంతర్జాతీయ సదస్సు నిర్వహించబడింది. సీనియర్ సిటిజన్ అనే పదం కూడా ఇదే సదస్సులో మొదటిసారిగా వాడడం జరిగింది. 1990 డిసెంబర్ 14న ఐక్య రాజ్య సమితి వృద్ధుల కోసం ఒక నిర్ధిష్ట ప్రణాళికను తయారుచేసి, ప్రపంచ దేశాలన్నీ వాటిని తప్పనిసరిగా అమలు చేయాలని కోరింది. 2004లో స్పెయిన్ దేశంలో జరిగిన 86దేశాల సమీక్షా సమావేశాలలో వృద్ధుల సంక్షేమం కోసం 46 తీర్మానాలను ఆమోదించారు. మొదటిసారిగా 1991, అక్టోబర్ 1న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు.

ప్రస్తుత సమాజంలో అందరు ఉన్నా ఏకాకుల మాదిరిగా జీవనం సాగిస్తున్నారు...చాలామంది వృద్ధులు. కొడుకు ఉద్యోగమే కారణంగా కావచ్చు.. మామను తండ్రిలా చూసే గుణం కోడలిలో లేకపోవడం కావచ్చు. ఏదైతేనేం.. తమ అందమైన జీవితాన్ని కుమారులు, కుమార్తెల విద్యాబుద్ధులు, పెండ్లిళ్లు, ఉద్యోగాల కోసం వెచ్చిస్తున్నా.. మలిదశలో వారు కనీస ఆత్మీయత కూడా అందుకోలేని దుస్థితిలో ఉంటున్నారు. మలిసంధ్యకు చేరి ఆసరాగా లేని వారి వల్లే ఎన్నో వృద్ధాశ్రమాలు వెలుస్తున్నాయి. ప్రేమ, ఆత్మీయతలు లేని సంసారాలవల్ల, ఉద్యోగాల పేరిట దూరమైపోయిన కొడుకు కోడళ్ల వల్ల, గృహ సంబంధ వివాదాల వల్ల..దూరంగా ఉండాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. కారణమేదైనా ఫలితం మాత్రం పండుటాకులైన తల్లిదండ్రుల మీద పడుతున్నది.

ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం వల్ల ప్రపంచ వ్యాప్తంగా కొన్నేళ్లుగా ప్రజల ఆయుర్దాయం పెరుగుతోంది. మరోవైపు చుక్కలనంటుతున్న జీవన వ్యయాలు, మెరుగైన భవిష్యత్తు కోసం యువత సుదీర్ఘ కాలం వివాహం చేసుకోకపోవడం, ఒక్కరినే కనడం వల్ల జననాల రేటు తగ్గిపోతోంది. ఫలితంగా చాలా దేశాల్లో వయోధికుల సంఖ్య అధికమవుతోంది.




ఈ క్రమంలో 2050 నాటికి ప్రపంచ జనాభాలో ప్రతి ఆరుగురిలో ఒకరు 65 ఏళ్లకు పైబడిన వారు ఉంటారని పలు పరిశీలనలు చెబుతున్నాయి. 80 ఏళ్లు లేదా అంతకు పైబడినవారి జనాభా 2019లో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 14.30కోట్లు. 2050 నాటికి వారి సంఖ్య 42.60 కోట్లకు చేరుతుందని అంచనా.

ప్రపంచవ్యాప్తంగా వయోధికుల విషయంలో చైనా అగ్ర స్థానాన నిలుస్తోంది. 2019లో చైనా మొత్తం జనాభాలో 60 ఏళ్లు పైబడిన వారు దాదాపు 25కోట్లు. 2040 నాటికి వారి సంఖ్య 40కోట్లకు మించిపోతుందని లాన్సెట్ అధ్యయనం అంచనా వేసింది. నిజానికి, చైనాలో జనాభాను నియంత్రించేందుకు దశాబ్దాల పాటు ఏక సంతాన నిబంధనను కఠినంగా అమలు చేశారు. ఆ తరువాత యువ జనాభా క్షీణిస్తోందని గుర్తించి ఒకరి కన్నా ఎక్కువ సంతానాన్ని కనేందుకు అనుమతించారు. జీవన వ్యయాలు, సుదీర్ఘ పనిగంటలకు జడిసి డ్రాగన్ దేశంలో పెళ్ళికి, పిల్లల్ని కనడానికి యువత వెనకడుగు వేస్తోంది. జపాన్‌లోనూ ఇలాంటి పరిస్థితే నెలకొంది. భారత్‌లో 2021లో వృద్ధుల జనాభా దాదాపు 14కోట్లు. 2031 నాటికి ఇంకా పెరిగే అవకాశం ఉందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. కుటుంబ సంక్షేమానికి సర్వశక్తులూ ధారపోసే వయోధికులు ప్రపంచవ్యాప్తంగా తుది దశలో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. కన్నబిడ్డలు వారిని సరిగ్గా పట్టించుకోవడం లేదు. విశ్వవ్యాప్తంగా ప్రతి ఆరుగురు వయోధికుల్లో ఒకరు శారీరక, మానసిక, లైంగిక, ఆర్థికపరమైన వేధింపులకు గురవుతున్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. జాతీయ నేర గణాంక సంస్థ (ఎన్సీఆర్బీ) లెక్కల ప్రకారం భారత్‌లో 2021లో వృద్ధులపై నేరాలకు సంబంధించి ఇరవై ఆరు వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. 2020తో పోలిస్తే ఇవి దాదాపు అయిదు శాతం అధికం. ఢిల్లీలో అయితే ఇవి ఏకంగా 22శాతం మేర ఎగబాకాయి. 2021లో భారత్‌లో పన్నెండు వందల మందికి పైగా వయోధికులు హత్యకు గురయ్యారు. కన్నబిడ్డలు, సమీప బంధువులే వృద్ధుల పై అధికంగా దాడులు, దూషణలకు పాల్పడుతున్నారు. అవసాన దశలో బుక్కెడు బువ్వకు, జానెడు నీడకు తడుముకోవాల్సిన దీనస్థితిలో చిక్కుకుపోకుండా చూడాల్సిన కనీస ధర్మం మనది. వారి ఆరోగ్యం పట్ల కనీస శ్రద్ధ చూపుదాం. వారిని మన పిల్లల్లానే ఆదరిద్దాం. చివరి రోజుల్లో ఆనందంగా ఉండనిస్తూ మనమూ ఆనందంగా గడుపుదాం.

*(అక్టోబరు 1 ప్రపంచ వృద్ధుల దినోత్సవం)*

సుధాకర్ ఎ.వి
రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి
స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (STUTS)
9000674747

# యువత కోరుకుంటుంది... సుపరిపాలన

మహాకవి శ్రీశ్రీ చెప్పినట్లు కొంతమంది యువకులు ముందు యుగం దూతలు భావన నవజీవన బృందావన నిర్మాతలు... అవును నిజమే అనిపిస్తుంది పాలకులు, ప్రభుత్వాలపై ప్రస్తుతం నేపాల్‌లో జరుగుతున్న ప్రజా ఉద్యమాలు యువతనుండే మొదలైనవి. ప్రభుత్వాలు పాలకులు చేస్తున్న అవినీతిమయ పాలనను చూసి నిరుద్యోగం, ఉపాధి హామీ అన్ని రంగాలలో అవినీతి నిండుకోవడం వలన యువతలో వచ్చిన నిరుత్సాహం వారి మెదళ్లలో బీజం పడి అది కాస్త ఉద్యమాలవైపు తీసుకుపోవడం చూస్తుంటే ఒకవైపు బాధాకరం, మరొకవైపు యువతకు ప్రశ్నించేతత్వం తిరగబడే వ్యక్తిత్వాన్ని వారు కలిగి ఉన్నారంటే మరొకవైపు వారి ఆలోచనలు అభినందనీయం.

నేపాల్‌లో జరుగుతున్న ప్రజా ఉద్యమాల వెనుక ఎవ్వరి ప్రోత్సాహం గానీ, ఏ రాజకీయ పార్టీల మద్దతు గానీ అక్కడి యువకులు ఆశించలేదు. కేవలం ఏండ్ల కొద్ది పేరుకుపోయిన అవినీతి, అక్రమ ఆస్తులు, నిరుద్యోగం, ఉపాధి రంగం నిర్వీర్యం కావడం చూసి మాత్రమే అక్కడి యువకులు జెన్‌జెడ్ ఉద్యమానికి నాంది పలికారు. అది చూసైనా మన ప్రభుత్వాలు, పాలకులు, అధికారులు, వ్యాపారు లు, ఉద్యోగులు తమ ఆలోచనా విధానాన్ని మార్చుకుంటే బాగుంటుంది. ఇప్పటికే భారతదేశం జనాభా 150 కోట్లు కలిగి ఉన్నది. ఇందులో మూడు కోట్లమంది నిరుద్యోగులు ఉన్నారు. వారికి నిరుద్యోగ భృతి గాని, ఉపాధి హామీ పథకాలు గాని, వివిధ ఆదాయ మార్గాలను గాని పాలకులు, ప్రభుత్వా లు సమకూర్చవలసిన అవసరం ఉంది. ఇప్పటికే ప్రజల మధ్య ఆర్థిక అసమానతలు ఏర్పడినవి. ఒకప్పుడు పేద, మధ్యతరగతి, ధనికులు అనే మూడు భాగాలు ఉండేవి. కాని ఇప్పుడు అవి రెండే విభాగాలుగా పేద, ధనిక అనే విధంగా తయారయింది. మన దేశం సాంకేతిక రంగంలో ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్న, యువతకు ఉపాధి రంగాన్ని కూడా అభివృద్ధి చేయాలి. ఉపాధిరంగం పూర్తిగా కార్పొరేట్ శక్తుల కబంధహస్తాలలో ఉండడం కొంత అసమానతలకు దారితీస్తుంది.

ప్రభుత్వ ఆధీనంలో ఉండవలసిన, నడవ వలసిన ఉచిత విద్య, వైద్యం పూర్తిగా ప్రైవేటు, కార్పొరేట్ శక్తులకు పాలకులె అవకాశం కల్పిస్తున్నారు. అపారమైన సహజ వనరులు కలిగిన మన భారతదేశంలో వాటి నుండి వచ్చే ముడి సరుకులతో అనేక కంపెనీలను ఏర్పాటు చేసి, ఆ కంపెనీల ద్వారా ప్రజలకు ఉపాధి కల్పించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వ పరిపాలనలో భాగస్వాములైన ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి వారికి అన్ని విధాలుగా ఉచిత సహాయ సహకారాలు అందించాలి. కానీ ఈ మధ్యకాలంలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు జీతాలు తీసుకుంటున్నా కూడా అవినీతికి పాల్పడుతుండటంతో యువత, ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాలేజీలు, యూనివర్సిటీలలో చదువుకున్న యువత ఒకప్పుడు రాజకీయాలంటే ఇష్టపడేవారు. వారు వివిధ రాజకీ య పార్టీలలో చేరి మచ్చలేని నాయకులుగా ప్రజలకు పూర్తిగా ఉచితంగా ప్రజాసేవ చేసేవారు. కానీ నేటి రాజకీయ వ్యవస్థ పూర్తిగా కార్పోరేట్ వ్యక్తుల తో నిండి, ఆ కార్పొరేటు శక్తులే ప్రభుత్వాలను, పాలకులను శాసించే స్థాయికి ఎదిగినవి. దానితో యువతకు, ప్రజలకు ఎన్నికల వ్యవస్థపై కొంత అసహనం ఏర్పడుతున్నది. దానిని నివారించవలసిన అవసరం మనపై ఉంది.

మన దేశం అభివృద్ధి చెందుతున్న దేశం. ఇక్కడ వ్యవసాయరంగంపై ఆధారపడిన 80 శాతం గ్రామీణ ప్రజలే వారికి వ్యవసాయరంగంలో అన్ని విధాలుగా ప్రోత్సహించాలి. ప్రభుత్వ ఫ్యాక్టరీలు ఏర్పాటుచేసి కార్మికరంగాన్ని అభివృద్ధి చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. దేశంలో ప్రతి పౌరుడు తనకు ఇష్టమైన ఏదో ఒక రంగంలో ఉపాధి దొరికే విధంగా ప్రభుత్వాలు, పాలకులు అనునిత్యం అభ్యసనం చేస్తుండాలి. నిరుద్యోగం, అవినీతిమయ పాలన లేకుం డా చూడవలసిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉంది. మనదేశంలో కూడా నేపాల్ మాదిరిగా జెన్‌జెడ్ ఉద్యమం రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత పాలకులపై ప్రభుత్వాలపై ఎంతైనా ఉంది.



యాసాని కరుణాకర్ రెడ్డి
రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు
స్టేట్ టీచర్స్ యూనియన్, తెలంగాణ (STUTS)
9866103202

# దుబాయ్ వేదికగా క్రికెట్ ఓడింది!

దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్ టి–20 క్రికెట్ టోర్నమెంట్‌లో 'జెంటిల్మన్ గేమ్' క్రికెట్ ఓడింది. క్రీడాస్ఫూర్తి ఎంతగా నాశనమైపోయిందో చెప్పడానికి ఓ ఉదాహరణగా మారింది. నిజానికి క్రీడ అనగానే మనం గుర్తించేది ఆటలోని ఉల్లాసం, పరస్పర గౌరవం, ఆరోగ్యకరమైన పోటీ. బరిలోకి దిగిన తర్వాత, గెలుపు ఓటములు సహజమే. కానీ ఆ గెలుపు ద్వారా అహంకారం పెరగడం, ఓటమి ద్వారా ద్వేషం పెరగడం క్రీడాస్ఫూర్తికి వ్యతిరేకం. తాజాగా జరిగిన ఆసియా కప్‌లో భారత్–పాక్ టి–20 మ్యాచ్‌లు ఈ విస్ఫోటక వాతావరణాన్ని మళ్లీ మన ముందుంచాయి. క్రీడాస్ఫూర్తి అనే ఆత్మను మరచి, దేశభక్తి పేరుతో తగిలించుకున్న నిండిన గోడల మధ్య ఇరుజట్ల ఆటగాళ్లు, అభిమానులు వ్యవహరించిన తీరు ఆందోళన కలిగించింది. ఎప్పుడైనా సరే, భారత్–పాక్ పోటీలు జరిగితే ప్రపంచం మొత్తం కళ్లప్పగిస్తుంది.

ఇంగ్లాండ్–ఆస్ట్రేలియా మధ్య జరిగే 'యాషెస్ సిరీస్'లా ఉత్కంఠ రేపుతుంది. అయితే, భారత్ –పాక్ మ్యాచ్ కేవలం ఆటగా ఉండదు. అది రెండు దేశాల మధ్య ఉన్న చరిత్ర, రాజకీయాలు, భావోద్వేగాలు, గాయాలను మోసుకుంటూ వస్తుంది. అందుకే ప్రతి బంతి యుద్ధరంగంలో పేలే తుపాకీ తూటాలా మారుతుంది. ప్రతి రన్, ప్రతి వికెట్ జాతీయ గౌరవానికి ప్రతీకలా కనిపిస్తుంది. ఈ రెండు దేశాల మధ్య మ్యాచ్‌లలో 'ఆట' అనే భావన మృగ్యమై, ద్వేషరాజకీయాలు బయటపడతాయి. రెండు దేశాల మధ్య క్రీడా సంబంధాలు ఒక వంతెనగా ఉంటుంది. కానీ భారత్–పాక్ మ్యాచ్ అనగానే ఒక గోడగా మారుతుంది. సుమారు ఏడున్నర దశాబ్దాలుగా భారత్–పాక్ మ్యాచ్ అనగానే ఉత్కంఠ, ఉద్రిక్తత, ఉత్సాహం మేళవించి కనిపిస్తోంది. 1980లలో షార్జా మైదానాల్లో ఈ పోటీలు గణనీయమైన ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఒకే బంతిపై జావెద్ మియాందాద్ సిక్స్ కొట్టినప్పుడు అది కేవలం ఒక షాట్ కాదు. రెండు దేశాల మధ్య మానసిక యుద్ధంలో ఒక పాయింట్ స్కోరింగ్‌గా మారింది. 1999లో చెన్నైలో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో పాకిస్థాన్ గెలిచినా, ప్రేక్షకులు వారికి చప్పట్లు కొట్టడం క్రీడాస్ఫూర్తికి ఉదాహరణ. కానీ ఇలాంటి సంఘటన లు చాలా అరుదుగా మిగిలిపోయాయి. ఎక్కువగా ఈ పోటీలు కసిగా సాగుతున్నాయి. వాస్తవానికి, ఆసియా కప్ ఒక ఖండస్థాయి టోర్నమెంట్. ఇందు లో శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్తాన్, నేపాల్ లాంటి జట్లు ఉన్నా, మ్యాచ్ అనగానే ప్రధాన ఆకర్షణ భారత్–పాక్ పోటీపైనే ఉంటుంది. టికెట్ల అమ్మకాల నుండి టెలివిజన్ రేటింగ్స్ వరకు ఈ టోర్నమెంట్ బంగారు బాతు. కానీ ఇక్కడే సమస్య మొదలవుతుంది. అభిమానులు ఈ మ్యాచ్‌ను క్రీడగా కాకుం డా, జాతీయ ప్రతిష్ఠ పోరుగా చూస్తారు. ఆటగాళ్లను వీరులు లేదా దేశద్రోహులుగా ముద్ర వేస్తారు. ఈ పరిస్థితిలో ఆటగాళ్లు మైదానంలో స్వేచ్ఛగా ఆడలేరు. ప్రేక్షకుల్లో అధిక శాతం మంది ఆటను ఆస్వాదించడానికి కాకుండా, ప్రత్యర్థిని అవమానపరచడానికి వస్తారు. సోషల్ మీడియాలో ట్రోలింగ్, దూషణలు, అసభ్యకర వ్యాఖ్యలు విపరీతంగా పెరుగుతాయి. ఆటగాడు ఒకసారి విఫలమైతే అతని ఇంటి ఎదుట నిరసనలు, పోస్టర్లు చింపేయడం, పాకిస్థాన్ ఆటగాళ్లను పొగిడితే దేశద్రోహి అని ముద్ర వేయడం సాధారణమైపోయింది. ఈ మానసిక స్థితి క్రీడాస్ఫూర్తిని చంపేస్తోంది. ఆటగాళ్లను మనం ఆటగాళ్లుగా కాకుండా, యుద్ధ సైనికులుగా చూసేస్తున్నాం. టెలివిజన్ చానెళ్లు, అత్యధిక శాతం పత్రికలు ఈ పరిస్థితిని మరింత ప్రేరేపిస్తున్నాయి. 'సమరం', 'ప్రతీకారం', 'యుద్ధం' వంటి పదాలతో హైపర్ కవరేజీ ఇస్తున్నాయి. ప్రేక్షకులను మరింత రెచ్చగొడుతున్నాయి.

ఒక బౌలర్ బంతి వేసినా, ఒక బ్యాట్స్‌మన్ బౌండరీ కొట్టినా, మీడియా దాన్ని జాతీయ గౌరవం లేదా అవమానం కోణంలో చూపిస్తుంది. పాకిస్థాన్ గెలిస్తే 'మన ఆటగాళ్లకు దేశభక్తి ఎక్కడ'? అని ప్రశ్నలు. భారత్ గెలిస్తే 'ప్రతీకారం తీర్చుకున్నాం' అంటూ శీర్షికలు. ఈ వాతావరణంలో క్రీడ ఒక సంబరంగా మిగిలిపోదు. అది ఒక రాజకీయ రగడగా మారుతోంది. ఇద్దరు దేశాల ఆటగాళ్లూ మైదానంలో ఆడేది ఒక ఆట మాత్రమే. కానీ బయట నుంచి వచ్చే అంచనాలు, ఒత్తిడి, విమర్శలు వాళ్లపై మానసిక భారం పెడతాయి. ఒక తప్పు జరిగితే దేశమంతా వారిపై తుపాకీ తూటాలు దించుతుంది.

2021 టి20 వరల్డ్ కప్‌లో పాకిస్థాన్ చేతిలో భారత్ ఓడినప్పుడు, కొన్ని ఆటగాళ్లపై తీవ్ర దూషణలు జరిగాయి. ఇది క్రీడాస్ఫూర్తి కాదు, మానవత్వానికి అవమా నం. ఆట అనేది సరిహద్దులు దాటి స్నేహం, సాన్నిహిత్యం పెంచాలి. కానీ భారత్–పాక్ మ్యాచ్‌లు ద్వేషాన్ని పెంచే ఇంధనాల్లా మారిపోతున్నాయి. ద్వేషం, అసహనం మాత్రమే కనిపిస్తున్నాయి. ఆసియా కప్‌లోనూ ఇదే జరిగింది. ఇక్కడ క్రీడాస్ఫూర్తి కంటే, ఎవరిని కించపరచాలి అన్న దురుద్దేశం ఎక్కువగా కనిపించింది. క్రీడ ఒక పండగ. కానీ ఈ మ్యాచ్‌లు ఆ పండగను శవయాత్రలా మార్చేస్తున్నాయి. ఆసియా కప్ వంటి అంతర్జాతీయ వేదికలో ఇలాంటివి జరిగితే ప్రపంచానికి తప్పుడు సంకేతాలు వెళ్తాయి. ఆసియా క్రీడా సంస్కృతి అనేది ద్వేషపూరితమైందేనా? అన్న అనుమానాలు వస్తాయి. యూరప్‌లో ఫుట్‌బాల్ ద్వారా దేశాలు సమైక్య భావన పెంచుకున్నాయి. దక్షిణ అమెరికాలోనూ ఆటల ద్వారా సంస్కృతులు కలిశాయి. కానీ భారత ఉపఖండంలో మాత్రం ఆటలే శత్రుత్వానికి చిహ్నాలుగా మారుతున్నాయి. ఇది సిగ్గుచేటు. క్రీడలు మానవత్వానికి పండుగ.

గెలుపు ఓటములు తాత్కాలికం. కానీ క్రీడాస్ఫూర్తి శాశ్వతం. భారత్–పాక్ మ్యాచ్‌లు క్రీడాస్ఫూర్తిని నాశనం చేసే దిశలో కొనసాగితే, అది రెండు దేశాలకే కాదు, ప్రపంచానికి కూడా చేటు. ఈ దుస్థితికి ఆటగాళ్లను కాదు... వారిని వెనుక ఉండి నడిపిస్తు న్న రాజకీయాలే కారణం. అందుకే, దుబాయ్‌లో క్రికెట్ ఓడింది.

కె. శ్రీనివాస్

## బాసర నుండి మహోర్ జాతీయ రహదారి నిర్మాణానికి సర్వే



**ప్రజాపక్షం/భైంసా :**బాసర నుండి మహోర్ (మ మాయక్ నగర్) వరకు రెండు జాతీయ రహదారు లను అనుసంధానం చేస్తూ రహదారి నిర్మాణానికి సర్వే చే పట్టాలని కేంద్ర ప్రభుత్వం సంబంధిత అధి కారులకు ఆదేశాలు జారీ చేసింది.ఈ విషయాన్ని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ఎమ్మెల్యే పవార్ రామా రావ్ పటేల్ కు లేఖ ద్వారా వివరించారు.గతం లో మే నెల 5 తేదిన ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ ఈ విషయం లో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ని కలి శారు.జాతీయ రహదారిని అనుసంధానం చేస్తే బా సర అమ్మ వారి క్షేత్రం నుండి మహోర్ రేణుక మాత టెంపుల్ కు ఆధ్యాత్మిక మార్గం ఏర్పడుతుందని విన్నవించారు.కేంద్రం స్పందించినందుకు ఎమ్మెల్యే ప టేల్‌కేంద్రమంత్రినితిన్‌గడ్కరికికృతజ్ఞతలు చెప్పారు.

## నెల రోజుల పాటు 30,30(ఎ) పోలీసు యాక్ట్ అమలు : ఎస్పి



**ప్రజాపక్షం/సంగారెడ్డి :**జిల్లాలో నెల రోజు పాటు 30,30(ఎ) పోలీసు యా క్ట్ అమలు లో ఉన్నట్లు జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ తెలియజేసారు. శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల పాటు అనగా అక్టోబర్ 1వ తేది నుండి అక్టోబర్ 31వతేదివరకు జిల్లా వ్యాప్తంగా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని ఎస్పితెలిపారు. జిల్లా ప్రజలు,ప్రజాప్రతిని ధులు వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేనిది ధ ర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు ,ర్యాలీలు ,పబ్లిక్ మీటింగ్స్ ,సభలు సమా వేశాలు నిర్వహించరాదని శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా ప్రజాధనానికి నష్టం కల్గించే ఏలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు ప్రజా ప్రతినిధులు ,వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.


## పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి: కలెక్టర్



**ప్రజాపక్షం / మంచిర్యాల రూరల్ :**జిల్లా కేంద్రంలోని పాత మంచిరా ్యల ప్రాంతంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనుల ను వేగవంతం చేసి త్వరగా పూర్తి చే యాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీ పక్ అన్నారు. మంగళవారం మం చిర్యాల పట్టణం పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇంది రా మహిళా శక్తి భవన్ నిర్మాణ ప నులను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా అనేక ప థకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, స్వయం సహాయక సంఘాలకు ఇ ందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణ సదుపాయం కల్పించి వ్యాపారా లు నిర్వహించి ఆర్థిక అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహిస్తుందని తెలిపా రు. మహిళల సంక్షేమం దృష్ట్యా అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని, ఈ క్రమంలో పాత మంచిర్యాల ప్రాంతంలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు, సంబం ధిత గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ –1లో డిఎస్‌పిగా ఉద్యోగం సాధించిన నిఖిత

అభినందించిన అర్బన్ ఎమ్మెల్యే




**ప్రజాపక్షం/నిజామాబాద్ :**గ్రూప్ వన్‌లో డిఎస్‌పిగా ఉ ద్యోగం సాధించడం జిల్లా కు గర్వకారణమని ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాలలో 386వ ర్యా ంకు సాధించి డిఎస్‌పి శిక్షణకు ఎంపికైన నిఖితరెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కా ర్యాలయంలో అర్బన్ ఎ మ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణను మంగళవా రం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిఖితరెడ్డిని శాలువతో సత్కరించి పు ష్పగుచ్ఛమందించి అభినందించి మాట్లాడారు. గుత్పకు చెందిన నిఖిత సా మాన్య రైతు కుటుంబంలో జన్మించిమొదట ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ ఇంజనీర్ (ఎఇ) ఉద్యోగం సాధించి అంతటితో ఆగిపోకుండా సమాజానికి మరింత సేవ చేయాలనే సంక ల్పంతో గ్రూప్ వన్‌లో డిఎస్‌పి ర్యా ంకు సాధించడం ఇందూరు జిల్లాకు గర్వకారణమన్నారు. నిఖిత సాధించిన ఈ విజయంతో జిల్లా పేరు ప్రతిష్ట లను నలుమూలాలకు చాటారన్నా రు. నిఖిత భవిష్యత్తులో డిఎస్‌పిగా సమాజానికి ఉత్తమ సేవలందిస్తూ ఇం కా ఉన్నత శిఖరాలను చేరుకోవా లని, జిల్లాకు మంచి పేరు తీసుకరావలని ఆశీర్వదించారు. నిఖితరెడ్డి డిఎ స్‌పి గా ఎంపికైన కుటుంబ సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## బెల్లంపల్లి అభివృద్ధికి అమ్మవారి ఆశీస్సులు అవసరం: ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/కాసిపేట :**దుర్గా మాత ఆశీస్సులతో బెల్లంపల్లి ప్రాంత అభి వృద్ధి జరగాలని, దసరా, సద్దుల బతుకమ్మ పండగలు సింగరేణిలో ఘనంగా నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగు తుందని బెల్లంపల్లి ఎమ్మెల్యేగడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. దుర్గా మాత నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా మంగళవారం సోమగూ డెంలోని ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారిని బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనఎమ్మెల్యేమాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న శరన్నవరాత్రి సందర్భంగా భక్తు లకు, ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. నియోజిక వర్గం ప్రజలం దరిని దుర్గామాత చల్లంగా చూడాలని ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. ఉత్సవాకమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## దుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్సీవిఠల్



**ప్రజాపక్షం/పెంచికల్‌పేట:**దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఎల్కపల్లి కా లనీలో ప్రతిష్ఠించిన దుర్గాదేవి అమ్మవారిని ఎమ్మెల్సీ దండే విఠల్ దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలనిఆయనవేడుకున్నారు.అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

**కాంగ్రెస్‌లో చేరికలు:**మండలంలోని ఎల్లూరు గ్రామానికి చెందిన నాయ కులు ఎంఎల్‌సి దండే విఠల్ సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎల్లూరు గ్రామానికి చెందిన జాడి వనిత, సంతోష్ సహా పలువురు నాయకులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంఎల్‌సి విఠల్‌ను కలిసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నియో జకవర్గం లో పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/సంగారెడ్డి :**నవరా త్రి వేడుకల్లో సంగారెడ్డి నియో జకవర్గ శాసన సభ్యుడు చింతా ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నవరాత్రి వేడు కలు భక్తి శ్రద్ధతో కొనసాగుతు న్నాయి. మా ల్యాపూర్ దేవాల యంలో నిర్వహించిన నవరాత్రి మహోత్సవాల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్ని అ మ్మవారి ఆలంకా దర్శనం చేసుకున్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు ఆయురారోగ్యాలతో ,ఆనందోత్స వాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరుపాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలా సన్నద్ధం కావాలి

ఎంపిడిఒలకు కలెక్టర్ సూచన





**ప్రజాపక్షం/నిజామాబాద్ :**స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన దృష్ట్యా ఎంపిటిసి,జెడ్‌పిటిసి గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ బాధ్యతలు సమర్థవం తంగా నిర్వర్తించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావా లని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం ఎంపిడిఒలు, ఎంపిలతో కలెక్టర్ సమా వేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వ హణ కో సం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహ నను ఏర్పర్చుకోవాలని ఎలాంటి వివాదాలు, తప్పిదా లకు తావు లేకు ండా నిబంధనలు తు.చ. తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు, సి బ్బంది అందరూ క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉం టుందని పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున పక్కాగా కోడ్ అమలయ్యేలా చూడాలన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగ్‌లు, పోస్టర్లను ప్రభుత్వ కార్యాలయాలు, సం స్థల గోడలపై రాతలుంటే తొలగించాలని ఆదేశించారు. ఏ దశలోనూ అలసత్వా నికి తావు ఇవ్వకూడదని, ఎన్నిక ల ప్రక్రియ ముగి సేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించా లని సూచించారు. నిఘా బృం దాలను ని యమించి పక డ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్ష ణ చేయాల న్నారు. ఓటర్లను ప్రభావితం చేసే చ ర్యలను ఎక్కడిక క్కడ నిరోధించాలని, మద్యం డబ్బు పంపకాలు ఇతర ప్రలోభాలకు గురిచేసే వస్తువుల పంపిణీపై నిఘా ఉంచాలన్నారు. ఓటరు జాబితాను మరోమారు నిశిత ంగా పరిశీలించాలని, ఎక్కడైనా ఇబ్బందులున్నట్లు గమ నిస్తే తమ దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నిక ల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమిస్తూ ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను మరోమారు ఏర్పాటు చే యాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు ఎన్నికల సా మాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవా లన్నారు. పో లింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఎక్కడైనా స దుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యాల క ల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంపిటి సి,జెడ్‌పిటిసి ఓట్ల లెక్కింపు కోసం రెవె న్యూ డివిజన్ కేంద్రాల వారిగా కౌంటింగ్ హాల్‌లను గుర్తించాలన్నా రు. కాగా ఎన్నికల కమిషన్ ప్రకటనను అ నుసరిస్తూ ఆ ర్‌ఓ లు, నోటిఫికేషన్ జారీ చేసి ఆ రోజు ను ండే నామి నేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని ద ృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కు అను వుగా త గిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూ చించా రు. నా మినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ ఉపసంహర ణ, పో లింగ్ కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రా ష్ట్ర ఎన్ని కల క మీషన్ మార్గదర్శకాలకనుగుణంగా పూర్తి పారద ర్శకంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో అ దనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, బోధన్ ఆర్మూర్ సబ్‌క లెక్ట ర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ట్రేనీ కలె క్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, జెడ్‌పిసిఇఒ సాయగౌ డ్, ఆ ర్‌డిఒ రాజేంద్రకుమార్, జిల్లా పంచాయతీ అధికా రిశ్రీనివాస్,నోడల్‌అధికారులు,డిఎల్‌పిఒలుపాల్గొన్నారు

**ఎన్నికల ప్రవర్తన నియమావళి కచ్చితంగా పాటించాలి: కలెక్టర్ కుమార్ దీపక్**

**నస్పూర్ :**రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్ని కల నిర్వహణలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చిత ంగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నా రు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి స బ్ కలెక్టర్ మనోజ్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటే శ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధి కారి గణపతి, విద్యాధికారి యాదయ్య, సంక్షేమ అధికా రి రౌఫ్ ఖాన్, నోడల్ అధికారులతో కలిసి రిటర్నింగ్, స హాయ రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల ని ర్వహణపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజర య్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప ంచాయితీ ఎన్నికల ప్రకటన విడుదల అయినందున త దనగుణంగా ఎన్నికల నిర్వహణలో అధికారులకు అ వ సరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపా రు . నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రక టించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామి నేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జా బితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల ప ంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వి ధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపా ట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వ హించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నామినేషన్ల పరిశీలన, ఓట్ల లె క్కింపు అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎన్ని కల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ ని ర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్ల ద్వారా అంది స్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి అనుమానాలు, అపోహ లు ఉన్నా శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహాగౌరీదేవి అవతారంలో వనదుర్గమ్మ

అమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మ, ఎమ్మెల్సీ శే రి సుభాష్ రెడ్డి దంపతులు



**ప్రజాపక్షం/పాపన్నపేట:**అమ్మల గన్నా అమ్మ మూల పుటమ్మ సన్నిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘన ంగా జరుగుతున్నాయి. తొమ్మిదవ రోజైన మంగళవార ం అష్టమిని పురస్కరించుకొని శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని దేవి మహా గౌరీ,శ్రీ దుర్గా దేవి అవతారంలో దగ దగలడుతూ భక్తులకు దర్శనమిచ్చారు. గోకుల్ షెడ్‌లో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవ విగ్రహాన్ని మహా గౌరీ (శ్రీ దుర్గా దేవి) ఎరుపు రంగు పట్టు వస్త్రలతో అలం కరించి గణపతి పూజతో ప్రత్యేక పూజలు నిర్వహించగా మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రాజకీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దంపతులు దర్శించు కొని ప్రత్యేకపూజలలో పాల్గొన్నా రు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ముందుగా రాజగోపురం ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకుని గోకుల్ షెడ్ లోమహా గౌరీ దేవి రూపంలో దర్శనమిచ్చిన వన దుర్గ భవాని మాత ను దర్శిం చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పా ట్లు చే శారు.

**రాష్ట్రంసుభిక్షంగా ఉండా లి;మాజీఎమ్మెల్యే,ఎమ్మెల్సీ**

రాష్ట్రంలో ఎల్లప్పుడూ వర్షాలు బాగా పడుతూ పం టలు సమృద్ధిగా పండి రాష్ట్రము రాష్ట్ర ప్రజలు సుభిక్షం గా ఉండాలని మొక్కుకున్నట్లు బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా అ ధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, ఎ మ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి వెల్లడించారు. వారి వెంట, మాజీ మార్కె ట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ స ర్పంచ్‌ల ఫోరంఅధ్యక్షుడు ,మాజీ ఆలయ చై ర్మన్ బాలగౌడ్, బిఆ ర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు , మం డల పరిధిలోని వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## ఫార్మా కంపెనీ ముందు ఆందోళనలు



**ప్రజాపక్షం/సంగారెడ్డి:**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మ ండలం కొత్తూర్(బి) గ్రామ పంచాయతీ పరిధిలో ఓ కొత్త ఫా ర్మా కంపెనీలో మంగళవారం పూజలు జరుగుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆయా గ్రామాల ప్రజలు కర్మాగారం వద్దకు చేరుకొని ఆందోళనకు దిగారు. ఫార్మాను వద్దుంటూ నినాదాలు చేసారు. మూత పడ్డ పాత కర్మాగా రాన్ని కొత్త యాజమాన్యం కొనుగోలు చేసి పార్మాను రన్ చేసేందుకు దొడ్డి దారిన అనుమతులు పొందారని ఆరోపి ంచారు. గ్రామ పంచాయతీ అనుమతి తీసుకోలేదని ప్ర జాభిప్రాయ సేకరణ చేయకుండా ఫార్మాను ఎలా నడుపు తారని మండిపడ్డారు. కర్మాగారం ప్రహరి గోడ నుండి బుద్ధిపాడ్ వెళ్లే దారిలోని వాగు వరకు తీసిన కాలువ దా ్వరా వ్యర్థ జలాలను వాగులోకి వదిలే ప్రయత్నం జరుగు తున్నదని ఆగ్రహం వ్యక్తం చేసారు. దిడిగి, కొత్తూరు (బి) ,బర్దిపాడ్, తులకుంట, బుచనెల్లి, గ్రామ వాసులు కర్మా గారం ముందు బైటాయించి నిరసన తెలిపారు. ఫార్మా వద్దంటూ యాజమాన్యంకు వ్యతిరేకంగా నినాదాలు చే సారు. ధర్నా నిర్వహించడంతో పోలీసులుఅక్కడికి చేరు కున్నారు. సిఐ శివలింగం గ్రామస్థులను సముదదాయిం చి శాంతింప జేసారు. కర్మగారము జి.ఎం. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తమకు అన్ని అనుమతులుఉన్నాయని, కంపెనీతో ఎవరికి నష్టం ఉండదన్నారు. పార్మాతో పంట పొలాలు ,నీరు గాలి, కాలుష్యం అవుతాయని సిపిఎం నే త బి. రాంచందర్ మండిపడ్డారు. కంపెనీపై తిరుగుబా టు చేసి ప్రజల పక్షాన పోరాడుతామని కామ్రేడ్స్ సుకు మార్ రాంచందర్ పేర్కొన్నారు.

## ప్రయివేట్ హాస్పిటల్లో వైద్యం వికటించి 18 నెలల బాలుడు మృతి..

ఆసుపత్రి వద్ద బంధువుల ఆందోళన..

ఆగ్రహంతో ఫర్నిచర్,కౌంటర్ ధ్వంసంచేసిన కుటుంబీకులు,బంధువులు..






**ప్రజాపక్షం/ఖానాపూర్:**నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ప్రైవేట్ హాస్పిటల్ వైద్యులు,సిబ్బంది నిర్లక్ష్యంతో 18 నెలల బాలుడు మృతి.పట్టణంలో గల మెడికేర్ ప్రైవేట్ హాస్పిటల్లో డాక్టర్లు అందిం చిన వైద్యం వికటించి 18 నెలల బాలుడు మృతి చెందడంతో మంగళవారం బంధువులు,కుటుంబ సభ్యులు హాస్పిటల్లోని ఫర్నిచర్,రిసెప్షన్ కౌంటర్ ధ్వంసం చేశారు.హాస్పిటల్ సిబ్బందితో వాగ్వా దానికి దిగారు.ఈ విషయం తెలుసుకొని ఖానా పూర్,కడెం,పెంబి ఎస్‌ఐలు రాహుల్ గైక్వాడ్, హ నుమండ్లు,సాయి కిరణ్,సంఘసం స్థలానికి చేరు కొని ఆందోళన చేస్తున్న వారిని సముదాయించడ ంతో ఆందోళన సద్దుమణిగింది.బాధితులు తెలిపి న వివరాల ప్రకారంఖానాపూర్ పట్టణంలో రాజీ వ్ నగర్ కాలనికి చెందిన అనిత,రాజు దంపతుల కుమారుడు ఆయాన్స్‌కు జ్వరం వచ్చిందని మూ డు రోజుల క్రితం పట్టణంలో గల స్థానిక మెడికేర్ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స కొరకు తీసుకెళ్లగా అ క్కడ వైద్యులు బాలుడు చేతికి బటర్ప్లై ద్వారా చే తికి సెలైన్ పెట్టగా చేతికి వాపు వచ్చి,నల్లగా మా రడంతో వెంటనే,నిర్మల్ వెళ్లాలని వైద్యుడు సూచి ంచడంతో వారు బాలుని తీసుకొని నిర్మల్‌లో గల ఓ ప్రైవేట్ హిస్పిటల్‌లో డాక్టర్‌ను సంప్రదించగా ఇన్ఫెక్షన్‌తో విషమించిందని అక్కడి నుండి హై ద్రాబాద్ వెళ్లాలని తెలపడంతో హైదరాబాద్ వె ళ్తుండగా సోమవారం రాత్రి మార్గమధ్యంలో బా లుడు మృతి చెందాడని బాలుడి బంధువులు తెలి పారు.పట్టణంలోని మెడికేర్ హాస్పిటల్‌లోనే చికి త్స సరిగా అందించక బాలుడిని వైద్యులు సిబ్బం ది చంపారని ఆవేదనతో కన్నీరు మున్నీరైన తల్లి దండ్రులు బంధువులు ఇలాంటి నిర్లక్ష్య వైద్యంతో ఎంతమందిని చంపుతారని కోటమి కుల బంధువులు ఆవేదనతో తెలిపారు.

## పకడ్బందీగా ఎన్నికల నియమావళి: కలెక్టర్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప కడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారు లను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిర ంలో జిల్లా పరిషత్,గ్రామ పంచాయ తీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అ మలు,ఎన్నికల నిర్వహణకు అం శా లపై అధికారులతో సమావేశం ని ర్వహించారు.ఈ సందర్భంగా కలెక్ట ర్ మాట్లాడుతూ,జిల్లాలో స్థానిక సం స్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వ హించాలని తెలిపారు.ప్రతీ అధికారి ఎలక్షన్ కోడ్ తప్పనిసరిగా పాటిం చాలని పేర్కొన్నారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామాల్లో ఎ టువంటి రాజకీయ ప్లెక్సీలు,వాల్ పెయింటింగ్స్ఉండకూడదని అన్నా రు.రాజకీయ పా ర్టీలకార్యక్రమా లకు అధికారు ల అనుమతి త ప్పనిసరి అని స్ప ష్టం చేశారు.అంతరాష్ట్ర సరిహద్దుల వద్ద ఇప్పటికే చెక్ పో స్టులు ఏర్పాటు చేశామని,అధికారు లు ఎప్పటికప్పుడు చెక్ పోస్టులను తనికి చేస్తూ ఉండాలని చెప్పా రు. రూట్ అధికారులు పోలింగ్ కేంద్రా లకు ముందుగానే వెళ్లి,ఆయా మా ర్గాల్లో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయే మో చూడాలన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్‌డిఒరత్నకళ్యా ణి,జెడ్‌పిసిఇఒ గోవింద్,డిపిఒ శ్రీనివాస్,సిపిఒ జీవ రత్నం ఇతర అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్‌తో కాంగ్రెస్‌లో జోష్..

స్థానిక ఎన్నికల్లో ఎవరిది పై చేయి.? నిర్మల్‌లో నువ్వా నేనా..!

**ప్రజాపక్షం/నిర్మల్ :**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటీవల 42 శాతంబిసి రిజర్వేషన్లు ప్రక టించడంతో,రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది.ఈ రిజర్వేషన్ల ప్రకటనతో కాంగ్రెస్ పార్టీలో మరింత ఉత్సాహం పెరిగిందని చెప్పాలి.ముఖ్యంగా నిర్మల్ నియోజకవర్గంలో బిసి రిజర్వేషన్ల ప్రభావ ం,పా ర్టీల మధ్య నువ్వా నేనా అనే విధంగా పోటీని తారస్థాయికి తీసుకె ళ్తోంది.




**కాంగ్రెస్ 'సంక్షేమ శంఖారావం'**

నిర్మల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేప ట్టిన సంక్షేమ పథకాల అమలు ద్వారా ప్రజలలో బలంగా నాటు కుంటోంది. ముఖ్య ం గా,ఇంది రమ్మ ఇళ్లు పథకంపై ప్రజలు సానుకూ లంగా ఉన్నారు.మొదటి దశలో సగం మందికి ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడ ం,రెండో దశ ఇళ్లను మంజూరు చేయడం వంటి చర్యలతో లబ్ధిదారులు కాం గ్రెస్ పట్ల మొగ్గు చూపుతున్నారు .లబ్ధిదారులకు ప్రోగ్రెస్ కార్డులు అందకపోయినా,ఈ పథకంపై ఉన్న విశ్వా సంతో వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. డిసిసిఅధ్యక్షుడు శ్రీహరి రావు వంటి నాయకులు ఎప్పటి కప్పుడు కార్యకర్తలతో సమీక్షిస్తూ,పార్టీ కార్యకర్తలతో పాటు నిజమైన ప్రజల అవసరాలను గుర్తించి,ఇళ్లు మంజూరు చేయడంలో చొరవ చూపడం కాంగ్రెస్‌కు కలి సివచ్చింది అలాగే,భారీ వర్షాలతో నష్టపోయిన రైతుల కు నష్టపరిహారం అందించడంలో ప్రభుత్వం తీసుకున్న తక్షణ చర్యలు కూడా పార్టీకి అదనపు బలంగా మా రాయి.అధికారులు కూడా ప్ర భుత ్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీ సుకెళ్లేందుకు చొరవ చూ పడం,దానికి తోడు కార్యక ర్తలు పథకాలపై ప్రజలకు వివరించి ముందు కుతీ సు కెళ్లే ప్రయత్నం చేయడం తో కాంగ్రెస్‌బలంగాతయారై ంది .



**బిజెపికి మైనస్ అవుతున్న స్థానిక అంశాలు..**

నిర్మల్ నియోజకవర్గంలో స్థానికంగా బిజెపి ఎమ్మెల్యే ఉన్నప్పటికీ,ఆయన తీరు కొంత విమర్శ లకు తావిస్తోంది.ఎన్నికలు దగ్గరపడుతున్న సమయం లోనే గ్రామా ల్లో పర్యటించడం,ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందనగానే నియోజకవర్గంలో మకాం వేయడం వంటివి రాజకీయంగా అలవాటైనప్పటికీ,నిరంతరం ప్రజలకు అందుబాటులో లేకపోవడంపై విమర్శలు ఉన్నాయి.జిల్లాలో బిజెపికి ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నప్ప టికీ,ప్రజలకు సరైన రీతిలో దగ్గర కాలేకపోవడం ఆ పార్టీకి కొంత మైనస్ అని చెప్పాలి.స్థానిక సంస్థల ఎన్నిక లలో జెడ్పీ చైర్మన్ పీఠం బిసి రిజర్వేషన్ కిందకు రావ డంతో దానికి ఎలాగైనా గెలుచుకోవాలని కాంగ్రెస్ పార్టీ పక్కా ప్రణాళిక వేసింది.నియోజకవర్గ ఇన్‌చార్జిలు శ్రీహరి రావుతో పాటు నారాయణరావు పటేల్ వంటి వారు బలంగా ప్ర చారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తున్నారు.కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలందరికీ దిశానిర్దేశం చేస్తూ,స్థానిక సంస్థల ఎన్నిక లలో గెలుపు దిశగా ప్రయాణించాలని,మూడు నియోజ కవర్గాలలో విజయం సాధించి జడ్పీ చైర్మన్‌తో పాటు ఆయా మండలాల ఎంపిపిలు,జెడ్‌పిటిసిలను మొత్తం కైవసం చేసుకునే విధంగా పక్కా వ్యూహంతో కాంగ్రెస్ ముందుకు సాగుతోంది.ప్రస్తుతానికి ఖానా పూర్,నిర్మల్,ముధోల్ ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ బలంగా నాటుకుందని చెప్పాలి.



**మాజీమంత్రి,ఎమ్మెల్యేల వైఖరిపై సందిగ్ధత..**

కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత పార్టీలో చేరిన మాజీ మంత్రి ఇంద్రక రణ్‌రెడ్డి(నిర్మల్),మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి (ముధో ల్)లు ప్రస్తుతం పార్టీపై అసంతృ ప్తితో ఉన్నారని సమాచారం.ఈ అసం తృప్తిపై మీడియాలో కూడా విమర్శలు వ్యక్తం అయ్యా యి.మాజీ మంత్రి శిష్యుడైన కోనేరు కోనప్ప మళ్లీ తిరగి టీఆర్‌ఎస్‌లో (బీఆర్‌ఎస్‌లో) చేరడంతో,మరో ఇద్దరు నేతలు కూడా ఆయనను అనుసరిస్తారనే ప్రచా రం మీడి యాలో రావడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో వారి వైఖరి ఏమై ఉంటుందనే దానిపై నియోజకవర్గాలలో చర్చ మొదలైంది.వారు కాంగ్రెస్ పార్టీకి పనిచేస్తారా లేక తట స్థంగా ఉంటారా అనేది ఇప్పుడు స్థానిక ఎన్నికలలో కీల కంగా మారనుంది.ఈ సందిగ్ధతను కాంగ్రెస్ అధిష్టానం ఎంత త్వరగా పరిష్కరిస్తే,స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీకి అంత ప్రయోజనం చేకూరుతుంది.

## నైపుణ్యాభివృద్ధి కోర్సుల శిక్షకురాలిగా పనిచేయడానికి దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/రామగిరి :** రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సింగరేణి సేవా సమితిఆధ్వర్యంలో2025 –26ఆర్థిక సంవత్సరానికి గాను నిర్వహించనున్న డిటిపి(కంప్యూటర్), స్పోకెన్ ఇంగ్లీష్, జూట్ బ్యాగ్స్ తయారీ మొదలగు నైపుణ్యాభివృద్ధి కోర్సుల శిక్షకురాలుగా పనిచేయడానికి ఆసక్తి, అర్హత, అనుభవం గల సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు, పరిసర గ్రామాల మహిళల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.దరఖాస్తుతో పాటు సంబంధిత విభాగంలో అనుభవ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డ్, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు జతచేసి రామగుండం3 ఏరియా జీ.ఎం.కార్యాలయంలోని పర్సనల్ విభాగం నందు వచ్చేనెల 8 తేదీ సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలని కోరారు. ఇతర వివరాలకై ఏరియా పర్సనల్ విభాగం నందు సంప్రదించాలని తెలిపారు.

## 'బతుకమ్మ పాటల పల్లకి' పుస్తకాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:**కరీంనగర్ వాస్తవ్యురాలు అనంతోజు పద్మశ్రీ రచించిన బతుకమ్మ పాటల పల్లకి పుస్తకాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ జానపదుల హృదయ స్పందనను పాటల రూపంలో రచించి బతుకమ్మ పాటల పల్లకి పుస్తకాన్ని వెలువరించిన కవయిత్రి అనంతోజు పద్మశ్రీ అభినందనీయురాలన్నారు. తెలంగాణ ప్రాంతీయ సంస్కృతిని పద్మశ్రీ అద్భుతంగా అక్షరబద్ధం చేశారని, తెలంగాణ సాంప్రదాయాలకు పట్టం కట్టే ఇటువంటి మరెన్ని రచనలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కవయిత్రి కుటుంబ సభ్యులు జూపాక మల్లేశం, శాలిని, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాల జిల్లాలో స్థానిక ఎన్నికల కోడ్ నియమావళి పాటించాలి

జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్



**ప్రజాపక్షం/జగిత్యాల:** జగిత్యాల జిల్లా స్థానిక ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో సోమవారం నుండి ఎన్నికల నిబంధనలు అములులో ఉన్నందున రాజకీయ పార్టీలకు సంబంధించిన గోడ వ్రాతలు గోడ పత్రికు ప్లెక్సీ బ్యానర్లు తొలగించవలసిందిగా ఆయా పార్టీల ప్రతినిధులను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ కోరారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికలు జరుగు ప్రాంతాల్లో అనుమతులు లేని సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. ఎన్నికల నిబంధనలకు లోబడి అనుమతులు తీసుకొని సమావేశాలు, గోడ వ్రాతలు గోడ పత్రికకు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగులు వేయడం జరుగుతుందని తెలిపారు. ఏదైన ఎన్నికల సమయంలో కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ నెంబర్ 9666234383కు సంప్రదించాలని సూచించారు. అన్ని రాజకీయ వర్గాల ప్రతినిధులు ఎన్నికల నియమావళి తూ.చ తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ బి.రాజాగౌడ్, జడ్పీ సీఈవో గౌతం రెడ్డి, డిపివో మదన్మోదన్, సంబంధిత అధికారులు, పలు రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సిపిని కలిసిన టిఎన్‌జిఓలు




**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:**తెలంగాణ ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు మంగళవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపిఎస్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా సిపిని శాలువా, సిపి మాట్లాడుతూ పుష్పగుచ్ఛం, మెమొంటో, స్వీట్లు అందజేసి సాంప్రదాయబద్ధంగా సన్మానించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల విశిష్టతను వివరించి, ప్రతి సంవత్సరం టిఎన్జీవోల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఉద్యోగులు అంగరంగా వైభవంగా నిర్వహిస్తారని తెలియజేశారు. దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశమంతా దేవుళ్ల దగ్గర పూలు పెడతారని, కానీ తెలంగాణలో పూలనే బతుకమ్మగా కొలుస్తారన్నారు. కుంటలు, వాగులు నిండి పాడిపశు పక్షాదులు ఆనందంగా ఉండగా రైతులు కష్టపడి పండించిన పంటలు పచ్చగా పెరిగి అందరికీ సుఖసంతోషాలు నింపాలని బతుకమ్మ పండుగ సందేశమని అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రాజేష్ భరద్వాజ్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఏవి రాజేశ్వర్‌రావు, 4వ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు కోట రామస్వామి, శంకర్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ అనవసరపు రాద్ధాంతం మానుకోవాలి

'సుడా' చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మార్క్‌ఫెడ్ గ్రౌండ్ వేదికగా జరిగే రాంలీలా కార్యక్రమాన్ని బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు రాజకీయం చేస్తామంటే ఊరుకునేది లేదని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హెచ్చరించారు. వినాయకచవితి పురస్కరించుకుని గణనాథుని విగ్రహం ఏర్పాటు విషయంలో మార్క్‌ఫెడ్ అధికారులకు కనీస సమాచారం ఇవ్వలేదని గేటుకు తాళం వేశారని, అందులో కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రమేయం లేదని పేర్కొన్నారు. ఈ విషయంలో రాజకీయం చేస్తూ కాంగ్రెస్ నాయకులను బాద్యులను చేయడమేమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ స్థలంలో ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించాల్సిందేనన్నారు. మున్సిపల్ నిధులు వెచ్చించి ఏర్పాట్లు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. అనవసరంగా రాద్ధాంతం చేసి లబ్దిపొందాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. అందరూ కలిసి ప్రోటోకాల్ పాటించి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. బిఆర్‌ఎస్ నాయకులు రాద్ధాంతం చేయడం మాని సహకరించాలన్నారు.

## రైల్వేస్టేషన్ అభివృద్ధి సమస్యలు పరిష్కరించాలి

అఖిలపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక డిమాండ్



**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయాలని, అపరిస్కృతమైన సమస్యలు పరిష్కరించాలని అఖిల రాజకీయ ప్రజాసంఘాల ఐక్య వేదిక నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం రోజున అఖిల పార్టీ రాజకీయ ప్రజాసంఘాల నేతల ఆధ్వర్యంలో కోరుట్ల రైల్వేస్టేషన్ నందు అనేక సమస్యలు పరిష్కరించాని ధర్నా చేపట్టి, ప్రభుత్వానికి అధికారులకు వినతిపత్రాలు అదించారు. నేతలు మాట్లాడుతూ రైల్వే స్టేషన్‌లో అసౌకర్యంగా ఉన్న స్థితిగతులను అభివృద్ధికి నోచుకొని సమస్యలను రైల్వే అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే పరిష్కరించాలని కోరారు. 9 సంవత్సరాల క్రితం వెలిసిన ఈ రైల్వే స్టేషన్‌కు వాటి నుండి ఉన్న కల్లూర్ రోడ్డు నుండి రైల్వే స్టేషన్‌కు వెళ్లే రహదారి మూసి వేయడంతో ప్రయాణికులకు వాహనదారులకు పిల్లలకు వృద్దులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే కల్లూర్ రోడ్డు నుండి ఐలాపూర్ వరకు రైల్వే స్టేషన్ ముందు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసి రహదారిని కొనసాగించాలని అధికారులను కోరారు. రైల్వే స్టేషన్ ముందుభాగం నిలువ ఉన్న అనేక కంకర కుప్పలను స్టేషన్ వెనుక భాగం వైపు మార్చి వేసి బల్లాస్థ లోడింగ్ ట్రాక్ పనులను వెనుక భాగం నుండే చేపట్టాలన్నారు. కమ్యూనిస్టు పార్టీ నేతలు చెన్న విశ్వనాథం, సుతారి రాములు, ఎండీ ముక్రం, చింతా భూమేశ్వర్, కొంచెం శంకర్, టిఆర్‌ఎస్ నేతలు సయ్యద్ అన్వర్, ఎండీ రహీం పాషా, భూపెల్లి నాగేష్, బిజెపి నేత బింగి వెంకటేష్, టీడిపి నేత గజ్జలి రజాగణేష్, సమాజ్వాద్ పార్టీ నేత గజ్జలి రాజ గణేష్, మాజ్వాద్ పార్టీ నేత ముజాహిద్, ఎంఐఎం నేత అబ్దుల్ రఫిక్, మైముక్ అలీ చెన్న రాజశేఖర్, అందే వంశీ కృష్ణ, పులగం గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# ప్రవర్తన నియమావళి, షెడ్యూల్‌పై అవగాహన






రాజకీయపార్టీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం

**ప్రజాపక్షం/కరీంనగర్:** స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్త నియమావళి, నామినేషన్, ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్బంగా మాట్లాడుతూ జిల్లాలో రెండు విడతల్లో జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు, రెండు విడతల్లో గ్రామ పంచాయతీలకు (సర్పంచ్,వార్డు సభ్యులు) ఎన్నికలు నిర్వహించనున్నామని తెలిపారు. మొత్తం నాలుగు విడతల్లో జిల్లాలో ఎన్నికలు ముగుస్తాయని అన్నారు. మొదటి విడతలో హుజురాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని (6 మండలాలు) ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్, శంకరపట్నం, వీణవంక, వి.సైదాపూర్ మండలాల్లో ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. రెండవ విడతలో కరీంనగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని (9 మండలాలు) చిగురుమామిడి, చొప్పదండి, గంగాధర, గన్నేరువరం, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, మానకొండూర్, రామడుగు, తిమ్మాపూర్ మండలాల్లో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరుగుతాయని అ న్నారు. మూడవ విడతలో కరీంనగర్ డివిజన్ ప రిధిలోని మానకొండూర్ మండలం మినహా అన్ని మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. నాలుగో విడతలో హుజురాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలు సహాల మానకొండూర్ మండల పరిధిలోని గ్రామ పంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎ న్నికలు ఉంటాయని అన్నారు. సర్పంచ్ వార్డు, సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ నిర్వహించిన అదే రోజు ఫలితాలు వెలువడతాయని అన్నారు. జడ్పిటిసి, ఎంపిటిసి ఓట్ల లెక్కింపు నవంబర్ 11న ఉంటుందని అన్నారు. ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలకు ప్రతి మూడు, నాలుగు మండలాలకు ఒక ఆర్వోను నియమిస్తున్నామని, మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. ఎన్నికల నిర్వహణకు జిల్లాలో ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశా, అంబేద్కర్ స్టేడియం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కౌంటింగ్ సెంటర్లు, స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అర్హతలు, ధరావత్తు వివరాలు, ఎన్నికల వ్యయం, నామినేషన్ ప్రక్రియ తదితర వివరాలను గురించి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే వివరించారు. అనంతరం పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జడ్పి సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, బిజెపి ప్రతినిధులు నాంపల్లి శ్రీనివాస్, బాస సత్యనారాయణ, వాసాల రమేష్, కాంగ్రెస్ ప్రతినిధులు సిరాజ్ హుస్సేన్,మడుపు మోహన్, బిఆర్ఎస్ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, సిపిఐ(ఎం) ప్రతినిధి మిల్కూరి వాసుదేవరెడ్డి, సిపి ఐ ప్రతినిధి కె.మణికంఠ రెడ్డి, ఏఐఎంఐఎం ప్రతినిధి సయ్యద్ బర్కత్ అలీ, టిడిపి ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య, బిఎస్‌పి ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సిద్ధం

పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**ప్రజాపక్షం/పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లాలో స్థానిక సంస్థలు (గ్రామ పంచాయతీలు, ఎంపిటిసి, జడ్పిటిసి) ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపిటిసి జడ్పిటిసి స్థానిక సంస్థలను రెండు విడతలలో, గ్రామ పంచాయతీ ఎన్నికలు రెండు విడతలలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ షెడ్యూల్ విడుదల చేసిందని, అదే ప్రకారం పెద్దపల్లి జిల్లాలో ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున గ్రామీణ ప్రాంతాల్లో ఎం.సి.సి కోడ్ అమలు కావడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మొత్తం 13 మండలాల్లో 263 గ్రామ పంచాయతీలు, 2432 వార్డులు, జిల్లా వ్యాప్తంగా 2432 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు, 273 పోలింగ్ లోకేషన్స్ ఏర్పాటు చేశారని తెలిపారు.ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 198728, మహిళలు 205439, ఇతరులు 14 మంది కలిపి మొత్తం 404181 మందికి ఓటు ఇవ్వడానికి అవకాశం ఉందని, ప్రతి విడతలో మండల వారీగా గ్రూప్ పంచాయతీ, ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల షెడ్యూల్‌కు అనుగుణంగా నామినేషన్, పరిశీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామన్నారు. స్థానిక సంస్థ ఎన్నికలకు సరిపడా ఏర్పాట్లు, ఇంచార్జి నియామకాలు, బ్యాలట్ బాక్స్‌లు, పోలింగ్ బూత్‌లు, పార్టీ ప్రతినిధులతో సంప్రదింపులు, షెడ్యూల్ వివరాల అనుసరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. అన్ని పార్టీల ప్రతినిధులు, ఎన్నిక ల అధికారులతో పాటు స్థానిక నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, నియమాల ప్రకారం ప్రశాంత వాతావరణంలో ని ర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం సన్నద్ధంగా ఉందని అన్నారుపోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేస్తున్నారని, పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయిస్తామని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. నరేందర్, సిఇఒ జడ్‌పి,వీర బుచ్చయ్య, పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యం

కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు కలిసికట్టుగా కష్టపడి పనిచేయాలని కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు పేర్కొన్నారు. బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించాలని పేర్కొన్నారు. పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ నేతలు కరీంనగర్ నియోజకవర్గంలో పేదలకు ఒక్క ఇల్లు మంజూరు చేయలేదని డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టించలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వమే పేదలకు అండగా ఉంటుందని, అందుకు నిదర్శనమే నాలుగువేల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అని పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్ రూరల్ మండలం చేగుర్తి, శ్రావణపల్లి, బహదూర్‌ఖాన్ పేట గ్రామాల్లో వెలిచాల రాజేందర్ రావు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలపై వారికి రాజేందర్‌రావు దిశా నిర్దేశం చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎంపిటిసిలుగా, ఎంపిపిలుగా, జడ్పిటిసిలుగా గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులంతా అహర్నిషలు పాటుపడాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎక్కడా నిర్లక్ష్యంగా ఉండవద్దని పకడ్బందీగా పార్టీ అభ్యర్థుల విజయానికి కష్టపడి కృషి చేయాలని సూచించారు. గెలుస్తామనే ధీమాతో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని, ఎన్నికలు పూర్తయ్యే వరకు జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు.ఎన్నికల కమిషన్ విధించిన నిబంధనలను ఎక్కడ ఉల్లంఘించవద్దన్నారు. నిబంధనల ప్రకారం మెలగాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, తద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి వారు ప్రత్యేక చొరవ చూపుతారని పేర్కొన్నారు.

## మరింత మెరుగ్గా పారిశుద్ధ్య పనులు

నగరపాలక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** నగర పారిశుద్ధ్య పనులను మరింత మెరుగ్గా చేయాలని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పారిశుద్ధ్యంలో భాగంగా మంగళవారం నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. డీమార్ట్ ఏరియా, బ్యాంకు కాలనీలో అధికారులతో కలిసి పారిశుద్ధ్య పనులను తనిఖీ చేసి పరిశీలించారు. మరో వైపు బతుకమ్మ నిమజ్జనం పాయింట్లను సందర్శించి పారిశుద్ధ్యంను పరిశీలించారు నగర వ్యాప్తంగా పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండాలని ఆదేశించారు. గార్బేజ్ పాయింట్ల వద్ద చెత్త కనబడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. బతుకమ్మ ప్రతి నిమజ్జనం పాయింట్ వద్ద పారిశుద్ధ్య పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అన్ని నిమజ్జనం పాయింట్లు పరిశుభ్రం చేయాలన్నారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కరీంనగర్ నగరంలో శుభ్రత, అందం, ట్రాఫిక్ సౌకర్యాలను కాపాడటానికి గల జంక్షన్లు, చౌరస్తాలు, పబ్లిక్ ప్రదేశాలలలో అనధికారికంగా బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు కట్టడం కఠినంగా నిషేధమని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ హెచ్చరించారు. ఇప్పటికే పలుమార్లు హెచ్చరించినప్పటికీ కొన్ని వ్యాపార సంస్థలు, వ్యక్తులు అనుమతి లేకుండా ఫ్లెక్సీలు, బ్యానర్లు కడుతున్నారని పేర్కొన్నారు. మంగళవారం ప్రత్యేక తనిఖీలలో అనధికారికంగా జంక్షన్లలో, చౌరస్తాలలో బ్యానర్లు, ఫ్లెక్సీలు తొలగించచారు. కట్టిన కొన్ని వ్యాపార సంస్థలకు రూ.15 వేలు జరిమానా విధించారు. ఇకపై ఇలాంటి చర్యలు జరిగితే భారీ జరిమానాలు విధించబడతాయని, చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు. వ్యాపారసంస్థలు, సంఘాలు, వ్యక్తులు అనధికారికంగా ఫ్లెక్సీలు, బ్యానర్లు, పోస్టర్లు కట్టరాదని హెచ్చరించారు.

## 26 జెడ్‌పిటిసి, 230 ఎంపిటిసిలకు ఎన్నికల ఏర్పాట్లు

సిద్దిపేట కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన జరుగుతుందని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ , జడ్పిసిఈఓ,అడిషనల్ డిసిపి, డిపిఓలతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపిటిసిలుహ,జడ్పిటిసిలు , గ్రామపంచాయతీ సాదరణ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు విడుతలుగా జిల్లాలో 26 మండలాల్లో 508 గ్రామపంచాయతీల్లో 4508 వార్డుల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. 26 జడ్పిటిసి, 230 ఎంపిటిసి స్థానాల్లో రెండు విడుతల్లో నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు మొదటి విడుతల్లో గజ్వేల్, జగదేవ్‌పూర్, మర్కూక్, ములుగు, వర్గల్, రాయపోల్, దౌల్తాబాద్ 7 మండలాల్లో 163 గ్రామపంచాయతీల్లో 1432 వార్డుల్లో ఎన్నికలు జరుగుతాయన్నారు. రెండవ విడుతలో నంగునూర్, సిద్దిపేట అర్బన్. సిద్దిపేట రూరల్, చిన్నకోడూరు. నారాయణారావుపేట, మిరుదొడ్డి. బెజ్జంకి, తొగుట, అక్బర్ పేట భూంపల్లి, దుబ్బాక 10 మండలాల్లో 182 గ్రామపంచాయతీల్లో 1644 వార్డుల్లో, మూడవ విడుతలో అక్కన్నపేట.దూల్‌మిట్ట. హుస్నాబాద్. కోహెడ. మద్దురు, కుకునూర్‌పల్లి, కొండపాక,చేర్యాల, కొమురవెల్లి మండలాల్లో 163 గ్రామపంచాయతీల్లో 1432 వార్డు లకు ఎన్నికలు నిర్వహించటం జరుగుతుందన్నారు. జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు రెండు విడుతల్లో, 508 గ్రామపంచాయతీలు 4508 వార్డుల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి విడుతలో సిద్దిపేట రూరల్, సిద్దిపేట అర్బన్,నారాయణరావుపేట, చిన్నకోడూరు,నంగునూరు, దుబ్బాక, అక్బర్‌పేటభూంపల్లి, మిరుదొడ్డి, దౌల్తాబా ద్, తొగుట,చెర్యాల, కొమురవెల్లి. రాయపోల్, దూల్‌మిట్ట. మద్దూరు, మొ త్తం 15 జడ్పిటిసి స్థానాలకు 125 ఎంపిటిసి స్థానాల్లో జరుగుతాయన్నారు. రెం డవ విడుతలో గజ్వేల్, కొండపాక, కుకునూర్‌పల్లి, జగదేవోపూర్. ములుగు, వర్గల్, మర్కూక్, హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, బెజ్జంకిలోని 11 జడ్పిటిసి, 105 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నోటిఫికేషన్ వెలువడిన నాటి నుండి ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో పటిష్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ఇందుకోరకు జిల్లాలో 16 జిల్లా నోడల్ అధికారులు, 92 మంది జోనల్ స్థాయి, అధికారులు 26 ఫ్లయింగ్ స్క్వాడ్, 26 ఎంసిసి బృందాలు చేసినట్లు తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్. జడ్పి సిఈఓ రమేశ్, డిపిఓ దేవకిదేవి, అడిషనల్ డిసిపి కుషాల్కర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:**రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీగా ప్రశాంతంగా నిర్వహించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపిఎస్ అధికారులను ఆదేశించారు. ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని సూచించారు. మంగళవారం కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో సిపి అధ్యక్షతన పోలీసు అధికారులతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అంశాలపై సమీక్షించారు.

**ఎన్నికల కోడ్ అమలు, ఏర్పాట్లు :**ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో తక్షణం ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని సిపి తెలిపారు. అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందని, నవంబర్ 11 వరకు ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుందని వివరించారు. కమిషనరేట్ కేంద్రంలో వెంటనే ఎలక్షన్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని, దీనికి అనుభవజ్ఞులైన అధికారులను, సిబ్బందిని కేటాయించామని తెలిపారు. ఈ సెల్ కమిషనరేట్ వ్యాప్తంగా అధికారుకలు సమన్వయకర్తగా వ్యవహరిస్తుందన్నారు. అతి త్వరలో ఆరు అంతర్‌జిల్లా చెక్ పోస్టు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని, ఈ చెక్ పోస్టుల వద్ద ముమ్మర వాహన తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గత ఎన్నికల సంఘటనలను దృష్టిలో ఉంచుకుని, ఎన్నికల నేరస్థులను రౌడీ షీటర్లను ఆయా రెవెన్యూ అధికారుల ముందు బైండ్ ఓవర్ చేయాలని సూచించారు. సరైన ఆధారాలు లేకుండా రూ.50 వేలు కంటే ఎక్కువ నగదును వెంట తీసుకెళ్లరాదని, ఈ నిబంధన ఉల్లంఘిస్తే అట్టి మొత్తాన్ని సీజ్ చేయాలని సిపి ఆదేశించారు. నామినేషన్ల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని సిపి సూచించారు. ఎన్నికల హ్యాండ్‌బుక్ లోని ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని, అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్‌కు కేటాయించే పోలీసు అధికారులకు అవసరమైతే శిక్షణ కూడా అందిస్తామని చెప్పారు.

## నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు

రాజన్న సిరిసిల్ల కలెక్టర్ హరిత



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారులు నిస్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ హరిత ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్( ఎంసిసి)పై వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరిత హాజరై మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత ఎలాంటి రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన కూడదని స్పష్టం చేశారు. విధుల్లో భాగంగా ఎఫ్ఎస్, ఎస్ఎస్టీ లు సీజ్ చేసినప్పుడు తప్పనిసరిగా వీడియో ఫుటేజ్ తీసుకోవాలని, ఏ మాత్రం నిర్లక్షం ప్రదర్శించవద్దని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత రూ. 50 వేల కంటే ఎక్కువ డబ్బు తరలిస్తే పట్టుకొని, వీడియో తీసి పంచనామా చేయాలని, అనంతరం పట్టుకున్న డబ్బుకు సంబంధించి రసీదు అందజేయాలని సూచించారు. ఎన్నికల ప్రచారం, ర్యాలీలకు అనుమతి ఇవ్వడం, వాటిని పరిశీలించడంపై వివరించారు. ఆయా మండలాల నోడల్ ఆఫీసర్లు తమ నివేదికను ప్రతి రోజు పంపించాల్సి ఉంటుందని తెలిపారు. ఎంసీసీ నోడల్ ఆఫీసర్ గా డీఆర్డీఓ శేషాద్రి నియమించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో జిల్లా సరిహద్దుల వద్ద చెక్ పోస్టులు ఉంటాయని తెలిపారు.సమావేశంలో వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, డీపీఓ షర్ఫుద్దీన్, ఎన్నికల మాస్టర్ ట్రైనర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి పది తులాల వెండి ప్రతిమ

**ప్రజాపక్షం/రామగిరి :** ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలంలో కొలువైన అమ్మవారు దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భక్తుల కోరికలు తీర్చే తల్లిగా, వరములిచ్చే అమ్మగా ప్రాచుర్యం పొందిన మన అమ్మవారి ఖ్యాతి పక్క మండలం రామగిరి భక్తుల నమ్మకం తో , లక్కారం గ్రామ నివాసి అయిన దొరి శృతి కుమార్ గౌడ్ 10తులలా దుర్గాదేవి వెండి ప్రతిమ ను అందించారు. ఆ యొక్క అమ్మవారి ప్రతిమకు పురోహితులు గడియారం వేణు మాధవ్ గారు అభిషేకం చేసి , ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఈ యొక్క పూజా కార్యక్రమంలో చత్రపతి శివాజీ యువసేన నాయకులు, భవానిలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడ

## జాతీయ క్రీడా అవార్డుల దరఖాస్తుకు క్రీడాశాఖ ఆహ్వానం




ఖేల్ రత్నా, అర్జున అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ప్రకటన జారీ చేసింది. అక్టోబర్ 28వ తేదీలోగా ఆ దరఖాస్తులను అందజేయాలని ప్రభుత్వం కోరింది. ప్రతి ఏడాది క్రీడా అవార్డులను రాష్ట్రపతి అందజేస్తారు. రాష్ట్రపతి భవన్‌లో ఈ వేడుక జరుగుతుంది. క్రీడల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లకు ఖేల్ రత్నా, అర్జున అవార్డులను అందజేస్తారు. అయితే ఈ ఏడాది ఏ రోజున ఈ వేడుకను నిర్వహిస్తారన్న విషయాన్ని మాత్రం ఇంకా క్రీడా శాఖ వెల్లడించలేదు. అర్హులైన క్రీడాకారులు, కోచ్‌లు, సంస్థలు దరఖాస్తు చేసుకోవాలని మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ స్పోర్ట్స్ శాఖ కోరింది. వెబ్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు నింపాలన్నది. మేజర్ ధ్యాన్ చంద్ అవార్డును ప్రతి ఏడాది కేవలం ఒక్క క్రీడాకారుడికి మాత్రమే ఇస్తారు. అర్జున, ద్రోణాచార్య, రాష్ట్రీయ ఖేల్ ప్రోత్సాహన్ అవార్డులను కూడా ప్రజెంట్ చేస్తారు.

## పాక్ క్రికెటర్ల మాటలకు బ్యాట్‌తోనే బదులిచ్చా..

### 'వైల్డ్ సెలబ్రేషన్'కు కారణమదే!: తిలక్ వర్మ

ఒకేఒక్క ఇన్నింగ్స్ చాలు ఒక క్రికెటర్ పేరు చరిత్రలో నిలవడానికి. పదిహేడో సీజన్ ఆసియాకప్ ఫైనల్లో అచ్చం అలాంటి ఇన్నింగ్సే ఆడాడు తిలక్ వర్మ. టాపార్డర్ కుప్పకూలడంతో పాకిస్థాన్ ఆటగాళ్లు విజయంపై ధీమాతో ఉన్న సమయంలో క్రీజులోకి వచ్చిన ఈ తెలుగ బ్బాయి కలకాలం గుర్తిండిపోయేలా బ్యాటింగ్ చేశాడు. ఒత్తిడిని చిత్తు చూస్తూ.. ఒంటిచేత్తో భారత్‌ను గెలిపించాడు. సోమవారం రాత్రి హైదరాబాద్ చేరుకున్న తిలక్ దాయాదితో బిగ్ ఫైట్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. టైటిల్ పోరులో పాకిస్థాన్‌ను 150లోపే కట్టడి చేసిన భారత్ అలవోకగా గెలుస్తుందనుకున్నారంతా. కానీ, ఆరంభంలోనే మూడు వికెట్లు పడడంతో అందరిలో కంగారు మొదలైంది. 'కుర్రాళ్లు నిలబడుతారా? పాక్ బౌలర్లపై ఎదురుదాడి చేస్తారా?' అనే సందేహాల నడుమ 'నేనున్నాగా' అంటూ తిలక్ వర్మ సూపర్ ఇన్నింగ్స్ ఆడాడు. ఆసియా కప్ హీరోగా అందరి ప్రశంసలు అందుకుంటున్న ఈ లెఫ్ట్ హ్యాండర్ మ్యాచ్ సమయంలో పాక్ క్రికెటర్లు ఏకాగ్రతను దెబ్బతీయాలని ప్రయత్నించారని నోటికి పనిచెప్పినా తాను మాత్రం ప్రశాంతంగా ఉన్నానని వెల్లడించాడు.



### 140 కోట్ల మంది ప్రతినిధిని

'ప్రధాని నరేంద్ర మోడీ ఫైనల్లో పాక్‌పై విజయాన్ని 'ఆపరేషన్ సిందూర్'గా అభివర్ణించాడు. అయితే.. 'ఆపరేషన్ తిలక్' అనడం మాత్రం చాలా పెద్ద విషయం. ఆటలో మేము దేశానికి ప్రాతినిధ్యం వహిస్తాం. సరైన సమయంలో నాకు జట్టును గెలిపించే అవకాశం లభించింది. దేశం గర్వపడేలా చేసినందుకు చాలా సంతోషిస్తున్నా. ఛేదనలో 20 పరుగులకే మూడు వికెట్లు పడడంతో అందరిలోనూ కొంచెం టెన్షన్ కనిపించింది. అదే అవకాశమని పాక్ ఆటగాళ్లు రెచ్చిపోవాలనుకున్నారు.

నేను ఒక చెత్త షాట్ ఆడి ఔటయ్యానంటే జట్టు వెనకంజ వేసేలా చేసినట్టే. 140 కోట్ల మంది భారతీయులకు నేను ప్రాతినిధ్యం వహిస్తున్నాని మరువలేదు. అందుకే.. ఎలాగైనా టీమ్‌ను గెలిపించాలనుకున్నా. అందుకు ఏం చేయాలో అది మాత్రమే ఆలోచించాను. పాక్ క్రికెటర్లు స్లెడ్జింగ్ చేసినా.. బ్యాటుతోనే బదులివ్వాలని అనుకున్నా. మ్యాచ్ గెలిచిన తర్వాత దాయాది ఆటగాళ్లకు వైల్డ్ సెలబ్రేషన్‌తో గట్టిగా రిప్లై ఇచ్చాను. మీరంతా టీవీల్లో చూశారుగా' అని తిలక్ వెల్లడించాడు. మంగళవారం తిలక్ తన కోచ్‌తో కలిసి జాతీయ పతాకాన్ని చేతబూని టీమిండియా విజయాన్ని సెలబ్రేట్ చేసుకున్నాడు.

## అర్ధ శతకాలతో మెరిసిన దీప్తి, అమన్‌జోత్..

### శ్రీలంక లక్ష్యం 270



స్వదేశంలో జరుగుతున్న వన్డే వరల్డ్ కప్ ఆరంభ పోరులో భారత జట్టు ప్రత్యర్థికి భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. మిడిలార్డర్ తడబడినా అమన్‌జోత్ కౌర్ (57), దీప్తి శర్మ(53)లు అర్ధ శతకాలతో చెలరేగి జట్టుకు పోరాడగలిగే స్కోరందించారు. శ్రీలంక స్పిన్నర్ ఇనొకా రణవీర (4–46) విజృంభణతో ఒక దశలో124కే ఆరు వికెట్లు పడి ఆలౌట్ అంచున నిలిచిన టీమిండియా ఇన్నింగ్స్‌కు ఇరుసులా నిలిచారిద్దరూ. ఏడో వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పి ఆదుకున్నారు. ఆఖరి బంతికి దీప్తి ఔట్ కాగా భారత్ 47 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 269 పరుగులు చేసింది. వర్షం అంతరాయాల నడుమ సాగిన వరల్డ్ కప్ ఆరంభ పోరులో భారత జట్టు భారీ స్కోర్ చేసింది. అలాగని ఫామ్‌లో ఉన్న ఓపెనర్ స్మృతి మంధాన (8), ప్రతీకా రావల్ (37) రాణించలేదు. మిడిలార్డర్ అయినా నిలబడతారనుకుంటే చేతులెత్తేశారు. అయినా సరే టీమిండియా ప్రత్యర్థి శ్రీలంకు 270 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగలిగిందంటే అందుకు కారణం అమన్‌జోత్ కౌర్ (57), దీప్తి శర్మ(53). ఈ ఇద్దరి అద్భుత పోరాటంతో పుంజుకుంది టీమిండియా. మంధాన ఔటయ్యాక ప్రతీకతో కలిసి ఇన్నింగ్స్ నిర్మించింది హర్లీన్ డియోల్ (48). అర్ధ శతకానికి చేరువైన ఆమెను ఔట్ చేసిన ఇనొకా రణవీర తర్వాతి బంతికే జెమీమా రోడ్రిగ్స్ (0)ను క్లీన్ బౌల్డ్ చేసింది. దాంతో.. హ్యాట్రిక్‌పై నిలిచింది. కానీ, దీప్తి శర్మ(53) వికెట్‌ను కాపాడుకుంది. కానీ, సింగిల్ రాగా క్రీజులోకి వచ్చిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (21) కట్ షాట్ ఆడబోయి వికెట్ కీపర్ సంజీవని చేతికి చిక్కింది. దాంతో.. 120–3తో పటిష్టంగా ఉన్న టీమిండియా 124–5కు చేరింది. ఆ మరసటి ఓవర్లో రీచా ఘోష్(2) సైతం డియోల్ మాదిరిగానే కవర్స్‌లో ఆడబోయి చేతికి క్యాచ్ ఇచ్చింది. అంతే.. చూస్తుండగానే ఆరు వికెట్లు పడ్డాయి.

**సెంచరీ భాగస్వామ్యంతో..**

టెయిలెండర్లతో కలిసి దీప్తి శర్మ జట్టుకు పోరాడగలిగే స్కోర్ అందించే బాధ్యత తీసుకుంది. ఆమెకు అమన్‌జోత్ కౌర్ (57) అండగా నిలవడమే కాదు భారీ షాట్లతో లంక బౌలర్ల లయను దెబ్బతీసింది. కవిష ఓవర్లో సిక్సర్‌తో జట్టు స్కోర్ 170 దాటించింది. వీలుచిక్కినప్పుడల్లా బౌడరీలు బాదుతూ.. వీరిద్దరూ 78 బంతుల్లో 86 పరుగుల జోడించారు. దాంతో, భారత్ మరోసారి వర్షం అంతరాయం కలిగించే సమయానికి 40 ఓవర్లకు 210 రన్స్ చేయగలిగింది. బౌండరీ లైన్ వద్ద డైవ్ చేస్తూ క్యాచ్ అందుకోవడంతో సెంచరీ (103) భాగస్వామ్యానికి తెరపడింది. వర్షం కారణంగా 47 ఓవర్లకు కుదించడంతో హర్మన్‌ప్రీత్ సేన 8 వికెట్లు కోల్పోయి 269 రన్స్ చేసింది.

# మహిళ ఫోకస్

ఆమె ఒక తల్లి, ఒక అమ్మమ్మ, ఒక బామ్మ, ఒక అనుభవజ్ఞురాలు, ఒక జ్ఞానభాండాగారం. అయితే, మన దేశంలోనూ, ప్రపంచవ్యాప్తంగా కూడా, మహిళలు తమ వృద్ధాప్యంలో ఎదుర్కొంటున్న సమస్యలు కోకల్లలు.



## వృద్ధాప్యాన్నీ తీర్చిదిద్దుకోవాలి

చదువు.. ఉద్యోగం.. ఇల్లు.. పిల్లలు.. ఇలా నాలుగైదు శతాబ్దాలు తీరిక లేకుండా గడిపే చాలా మంది, తమ చివరి రోజులను ఏ విధంగా గడపాలనే విషయాన్ని మాత్రం విస్మరిస్తూ ఉంటారు. నిజానికి ఒక దేశం లేదా సమాజం ఎంత అభివృద్ధి చెందిందో తెలుసుకోవడానికి ఒక సులభమైన కొలమానం ఏదైనా ఉంది అంటే, అది ఆ సమాజంలో వృద్ధులను, ముఖ్యంగా వృద్ధ మహిళలను ఎలా గౌరవిస్తున్నారో చూడటం. వృద్ధ మహిళ అంటే కేవలం ఒక వయోవృద్ధురాలు కావాల్సిన అవసరం లేదు. ఆమె ఒక తల్లి, ఒక అమ్మమ్మ, ఒక బామ్మ, ఒక అనుభవజ్ఞురాలు, ఒక జ్ఞాన భాండాగారం. అయితే, మన దేశంలోనూ, ప్రపంచవ్యాప్తంగా కూడా, మహిళలు తమ వృద్ధాప్యంలో ఎదుర్కొంటున్న సమస్యలు కోకల్లలు. వృద్ధాప్యాన్ని ఏ విధంగా గడపాలనే విషయంపై ముందు జాగ్రత్తలు తీసుకోకపోవడమే ఇందుకు ప్రధాన కారణం. జీవితంలో ఎక్కువ భాగం కుటుంబానికి, పిల్లలకు అంకితం చేసిన వారు, వయసు పెరిగిన తరువాత తాము ఆధారపడే స్థితికి వస్తారు. ఈ దశలో వారిని ఎదుర్కొంటున్న సమస్యలు ఆరోగ్య పరమైనవి లేదా ఆర్థిక పరమైనవి... సామాజిక పరమైనవి లేదా మానసిక పరమైనవి అయి ఉంటాయి. భద్రతా పరమైన సమస్యలు కూడా ఉండడంలో ఆశ్చర్యం లేదు. వీటిని ఒక సమగ్ర దృష్టితో పరిశీలించి, ఆచరణ సాధ్యమైన పరిష్కారాలు కనుక్కోవడం సమాజం మొత్తం బాధ్యత. అయితే, ఎవరికివారు ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవడం కూడా అవసరమే. మహిళలు వృద్ధాప్యంలో ఎదుర్కొనే ప్రధాన సమస్యలో అనారోగ్యం ప్రథమ స్థానాన్ని ఆక్రమిస్తుంది. పురుషులకు కూడా వృద్ధాప్యంలో ఈ సమస్య ఉండదనికాదు. కానీ, మహిళలకే సమస్యలు అధికం. శారీరక నిర్మాణం నుంచి తీవ్రమైన మానసిక, శారీరక ఒత్తిళ్ల వరకూ వారి ఆరోగ్యాన్ని దెబ్బతీసే అంశాలు ఎన్నో ఉన్నాయి. వయసు పెరిగేకొద్దీ శరీరంలోని ప్రతీ అవయవం క్రమంగా బలహీనమవుతుంది. ఎక్కువగా వచ్చే ఆరోగ్య సమస్యల్లో ఆస్టియోపోరోసిస్ ఒకటి. ఎముకలు బలహీనమై విరిగిపోవడాన్ని ఆస్టియోపోరోసిస్ అంటారు. కీళ్ళ నొప్పులు, కదలికలో ఇబ్బందులు కలిగించే ఆర్థరైటిస్, గుండె జబ్బులు, రక్తపోటు, మధుమేహం, చూపు, వినికిడి సమస్యలు కూడా ఎక్కువగా వేధిస్తాయి. స్తన, గర్భాశయ కేన్సర్ సోకే అవకాశాలు కూడా అధికమే. ఈ సుమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వృద్ధ మహిళల కోసం ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలి. ఉచిత లేదా తక్కువ ధరలో ఆరోగ్య పరీక్షలు, ఔషధాలు అందించాలి. వృద్ధ మహిళలకు ప్రత్యేక ఆరోగ్య బీమా పథకాలు అమలు చేయాలి. కుటుంబ సభ్యుల నుంచి కూడా వీరికి సంపూర్ణ మద్దతు అవసరం. సకాలంలో మందులు ఇవ్వడం, వైద్యుల వద్దకు తీసుకువెళ్ళడం చేయాలి. అదే విధంగా యోగా, ప్రాణాయామం, తేలికైన వ్యాయామాలపై అవగాహన కల్పించాలి. ఆరోగ్య సమస్యలతో పాటు ఒంటరితనం మానసిక ఒత్తిడిని పెంచుతుంది.



కొందరికి డిప్రెషన్, ఆత్మహత్యా భావాలు రావచ్చు. కాబట్టి, కుటుంబ సభ్యులు వారితో రోజూ మాట్లాడాలి. అలాంటి పరిస్థితులు లేకపోతే, వృద్ధాప్యంలో మహిళలే ఏదో ఒక వ్యాపకాన్ని సృష్టించుకోవడం మంచిది. వృద్ధాశ్రమాలను శిక్ష స్థలాలుగా కాకుండా మానసిక మద్దతు కేంద్రాలుగా అభివృద్ధి చేయడం, వృద్ధ మహిళలకు కౌన్సెలింగ్ సేవలు అందించడం కూడా అవసరమే. అదే సమయంలో వృద్ధ మహిళలు ప్రతి చిన్న విషయాన్నీ భూతద్దంలో చూస్తూ, విమర్శించుకోవడం మానుకోవాలి. మారుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, ముందుగా తాము మారాలి. కనీసం మారేందుకు ప్రయత్నం చేయాలి. పోలికలు.. విమర్శలను మానుకొని, సాధ్యమైనంత వరకూ అందరితో కలిసిపోవడానికి కృషి జరపాలి. అందుకు కోసం తామే ఒక ప్రణాళిక లేదా వ్యూహాన్ని సిద్ధం చేసుకొని అమలు చేయాలి. ఎవరో వస్తారని.. ఏదో చేస్తారని.. ఎదురుచూసి మోసపోవద్దన్న మహాకవి శ్రీశ్రీ మాటలను గుర్తుచేసుకుంటూ, చివరి అంకాన్ని ఆనందమయంగా తీర్చిదిద్దుకోవాలి.

### ఆర్థిక సమస్యలు



వృద్ధాప్యంలో చాలా మంది మహిళలకు ఆదాయం ఉండదు. వారు జీవితమంతా గృహిణులుగా పని చేసి ఉంటే, ఆర్థికంగా పూర్తిగా భర్తపై ఆధారపడి ఉంటారు. భర్త మరణించిన తర్వాత పరిస్థితి మరింత క్లిష్టం అవుతుంది. పింఛన్ లేకపోవడం.. వారసత్వ ఆస్తిపై హక్కులు దక్కకపోవడం... పూర్తిగా పిల్లలపై ఆధారపడడం వంటి సమస్యలు చుట్టుముట్టి వేధిస్తాయి. మహిళలకు ఆర్థిక స్వావలంబన గురించి పదే పదే ప్రకటనలు చేస్తున్న ప్రభుత్వాలు, కనీసం వృద్ధ మహిళల పరిస్థితినైనా గమనించి, వారికి చేయూతనిచ్చే చర్యలు చేపట్టాలి. వృద్ధాప్య పింఛన్‌లను పెంచడమేకాక, వాటిని సమయానికి చెల్లించాలి. భర్త చనిపోయిన మహిళల కోసం ప్రత్యేక ఆర్థిక భృతి పథకాలు అమలు చేయాలి. ఆస్తి హక్కులపై అవగాహన కల్పించడం. హస్తకళలు, వంటలు, పశుపోషణ వంటి చిన్న స్థాయి ఉపాధి అవకాశాలు అందించాలి. స్వయం సహాయక సంఘాల్లో వృద్ధ మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలి. అయితే, ఎవరిపైనా ఆధారపడకుండా, సాయం అందినా, ఆందకపోయినా తమంతట తాము నిలబడే రీతిలో మహిళలు ముందు నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకొని, ఆచరించాలి. ఒకవేళ ఆలస్యమైనా, ఇప్పటికైనా చివరి మజిలీని తీర్చిదిద్దుకునే ప్రయత్నం చేయాలి.

### వెంటాడే సామాజిక సమస్యలు

మన సమాజంలో వృద్ధ మహిళల పట్ల తరచూ నిర్లక్ష్యం కనబడుతుంది. వారి మాటలకు విలువ ఇవ్వకపోవడం, వారిని పనికిరాని వారిగా భావించడం ప్రధాన సమస్యలుగా చెప్పుకోవాలి. ఒంటరితనం, నిర్లక్ష్యానికి గురికావడం, కుటుంబ నిర్ణయాల్లో భాగస్వామ్యం లేకపోవడం వంటి సమస్యలు వేధిస్తుంటాయి. ఇక స్నేహితులు, సహచరులు మరణించడం వల్ల కలిగే మానసిక ఒత్తిడి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం ఉంది. సమాజంలో గుణాత్మక మార్పులు వస్తేనే వృద్ధులైన మహిళలకు కొంతైనా ఊరట లభిస్తుంది. మొదటగా కుటుంబాలు వారిని నిర్ణయాలలో భాగస్వామ్యం చేయాలి. అప్పుడే తాము నిర్లక్ష్యానికి గురవుతున్నామనే మానసిక ఒత్తిడి నుంచి వారు బయటపడతారు. వారి కోసం ప్రత్యేక సాంస్కృతిక, సాహితీ కార్యక్రమాలు నిర్వహించాలి. వారు జీవితంలో నేర్చుకున్న అనుభవాలను తెలుసుకొని, భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి. భారతీయ సాంస్కృతిక సంప్రదాయంలో వృద్ధ మహిళలకు గౌరవం ఉండేది. తల్లికి అత్యున్నత స్థానం కల్పించారు. కానీ ఆధునిక జీవన శైలి కారణంగా ఆ గౌరవం తగ్గిపోతోంది. పాశ్చాత్య దేశాలలో వృద్ధులకు ప్రత్యేక హోమ్స్ ఉన్నా, మన దేశంలో కుటుంబం ప్రధాన భరోసాగా ఉంటుంది. ఈ రెండు మోడళ్ళ మధ్య సమతౌల్యం అవసరం. ఈ సామాజిక రుగ్మతలు హఠాత్తుగా పుట్టుకురాలేదు కాబట్టి, వాటిని ముందుగానే తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఎవరికి వారే పరిష్కరించుకునేందుకు కృషి జరపాలి.

## మిత్రపక్షంతో కలిసి అన్ని స్థానాల్లో పోటీచేసేందుకు సిద్ధం : యానాల



**ప్రజాపక్షం/ఆలేరు :** సాధారణ ఎన్నికలలో మిత్రపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీతో కలిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి కోరారు. సిపిఐ జిల్లా నాయకుడు చెక్కా వెంకటేష్ అధ్యక్షతన ఆలేరు నియోజకవర్గం లోని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, మండల కార్యదర్శుల సమావేశంలో ఆలేరు పట్టణంలో మంగళవారం నిర్వహించారు. సమావేశంలో దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల షెడ్యూల్ వచ్చినందున నియోజకవర్గంలోని పార్టీ గ్రామ శాఖలన్నీ సిద్ధం కావాలని, బలమున్నచోట్ల సర్పంచ్ ఎంపిటిసిలకు పోటీ చేయడానికి ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోదా శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, చెడే చంద్రయ్య, కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేశ్, కళ్లెం కృష్ణ, కొల్లురి రాజయ్య, ఉప్పల ముత్యాలు, పేరబొయిన మహేందర్, చిగుళ్లలింగం, మండల కార్యదర్శులు కలిపెలి మహేందర్, గదగాని మాణిక్యం, చౌడబోయిన కనకయ్య, మారపాక వెంకటేష్, అనంతుల రామచంద్రయ్య, అన్నమైన వెంకటేష్, జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, గుర్రం రాజమణి, జక్క దయాకర్ రెడ్డి, ఆలేటి బాలరాజు, గోరేటి రాములు, ఇంజ హేమలత, మూలపోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## అండగా ఉండే కమ్యూనిస్టులను ఆదరించాలి : విజయసారధి

**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** సిపిఐ మహబూబాద్ మండలం అత్యవసర కౌన్సిల్ సమావేశం లింగ్య నాయక్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసినందున మహబూబాబాద్ మండలంలో 8 గ్రామపంచాయతీలు, 3 ఎంపిటిసి, మహబూబాబాద్ మండల జడ్పిటిసి స్థానాల్లో పోటీ చేయడానికి సన్నద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ వారి కష్టసుఖాల్లో అండగా ఎప్పటికీ నిలబడే సిపిఐ అభ్యర్థులను ఆదరించాలని, అవకాశం కల్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.అజయ్ సారధి రెడ్డి, కాట్లోజు పాండురంగా ఛారీ, తండా సందీప్, బానోత్ లింగ్య నాయక్, కొమ్ము నారాయణ, పెరుగు కుమార్, చింత కుంట్ల వెంకన్న, తండా సతీష్, పొలగాని శ్రీను, కౌసల్య, శేఖర్, వినయ్, గురుస్వామి పాల్గొన్నారు. బుధవారం సిపిఐ మహబూబాద్ జిల్లా ఎన్నికల అత్యవసర సమావేశం సిపిఐ జిల్లా కార్యాలయంలో నిర్వహిస్తున్నామని విజయసారథి తెలిపారు.



## 'స్థానికం'లో సత్తా చాటుదాం

### చారిత్రక సభకు భారీ సన్నాహాలు

### నూతన స్ఫూర్తిని నింపిన జాతీయ మహాసభలు

### సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం

**ప్రజాపక్షం/ఖమ్మం:** స్థానిక సమరంలో సత్తా చాటుదామని, అందుకు పార్టీ నాయకత్వం, కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. ఎన్నికలు జరుగుతాయా లేదా అన్నమీ మాంసను పక్కనపెట్టి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో నిమగ్నం కావాలని ఆయన సూచించారు. సిపిఐ ఖమ్మం జిల్లా సమితి సమావేశం మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏపూరి లతాదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బాగం హేమంతరావు మాట్లాడుతూ ఇప్పటికే స్థానిక ఎన్నికల వాయిదాతో గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు నిధుల లేమితో ఢీలా పడ్డాయన్నారు. ఈ పరిస్థితిలో ఎన్నికల నిర్వహణను సిపిఐ స్వాగతిస్తుందన్నారు. స్థానిక నాయకత్వం ఆయా రిజర్వేషన్లకు అనుగుణంగా పనిచేయడంతో పాటు కలిసొచ్చే రాజకీయ పార్టీలతో కలిసి సంప్రదింపులు జరపాలన్నారు. ఎంపిటిసిలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, జెడ్పిటిసిల విషయంలో నిరంతరం నాయకత్వంతో సంప్రదిస్తూ ముందుకు సాగాలని ఆయన సూచించారు. పార్టీ శతజయంతి ఉత్సవ ముగింపు సభ డిసెంబర్ 26న జరగనుందని ఈ చారిత్రక సభకు భారీ సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల ఐదున చారిత్రిక సభకు సంబంధించి సన్నాహాకల్లో భాగంగా ఆహ్వాన సంఘ సమావేశం జరుగుతుందన్నారు. ఆహ్వాన సంఘ సమావేశానికి జాతీయ ప్రధాన కార్యదర్శి రాజాతో పాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి కేంద్ర కార్యవర్గ సభ్యులు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కార్యవర్గ సభ్యులు హాజరు కానున్నారని బాగం తెలిపారు. ఎస్‌ఆర్ గార్డెన్స్‌లో జరిగే ఆహ్వాన సంఘ సమావేశం సందర్భంగా శత వసంత ఉత్సవ ముగింపు సభ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 21 నుంచి 25 వరకు పంజాబ్ రాష్ట్రం చండీఘర్‌లో జరిగిన సిపిఐ జాతీయ మహాసభలు గొప్పస్ఫూర్తిని నింపాయన్నారు. పంజాబ్ రాష్ట్ర సమితి అద్భుతమైన ఏర్పాట్లు చేయడంతో పాటు ఒక స్ఫూర్తిదాయకమైన మహాసభను నిర్వహించిందన్నారు. పార్టీ నిర్మాణ పరమైన పలు కీలక నిర్ణయాలను ఈ మహాసభలు తీసుకున్నాయని ముఖ్యంగా యువతరాన్ని ప్రోత్సహించే విధంగా పలువురికి అవకాశం కల్పించడంతో పాటు సీనియర్ నాయకులు సైతం బాధ్యతల నుంచి తప్పుకుని ఆదర్శంగా నిలిచారని బాగం హేమంతరావు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కార్యక్రమాల నివేదికతో పాటు ఖమ్మం జిల్లాలో పోటీ చేయాల్సిన స్థానాల వివరాలను సమావేశంలో ప్రవేశపెట్టారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో సురవరం సుధాకర్‌రెడ్డి, బి.అయోధ్య తదితర కమ్యూనిస్టు యోధులకు నివాళులర్పించారు.



## మిత్రధర్మం పాటించాలి

### సిపిఐ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి సుధాకర్

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐని ఆదరించాలని, అలాగే కాంగ్రెస్ పార్టీ మిత్రధర్మం పాటించి సిపిఐ పోటీ చేసే స్థానాల్లో బలపర్చాలని పార్టీ జిల్లా కార్యదర్శి సుధాకర్ కోరారు. మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో పార్టీ కార్యవర్గ సమావేశం రాజిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య, జిల్లా కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల సంఘం మోగించిన ఎన్నికల నగరాలో భాగంగా స్థానిక ఎన్నికల్లో ప్రజలతో సత్సంబంధాలు ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించే వారినే ఎంపిటిసి, జడ్‌పిటిసి, సర్పంచ్, వార్డు సభ్యులుగా ఎన్నుకోవాలని ఓటర్లను కోరారు. చదువు, తెలివి ఉన్న యువకులు, సమస్యలు పరిష్కరించి ప్రజాప్రతినిధుల, అధికారులను ఒప్పించి నిధులు తెచ్చే యువతను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు సజావుగా నిర్వహించి కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామపంచాయతీకి రావల్సిన గ్రాంట్‌ను విడుదల చేయించుకుంటేనే గ్రామాలు అభివృద్ధి అవుతాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లాలో కాంగ్రెస్ మిత్రధర్మం పాటించి సిపిఐ పోటీ చేసే స్థానాల్లో బలపర్చాలని సమావేశంలో ఆయన కోరారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఓమయ్య, నాయకులు రాజేశ్వర్, స్వరూప, రాణి, రఘురాం పాల్గొన్నారు.



## అన్నిస్థానాల్లో పోటీకి సన్నద్ధం



### కలవెన శంకర్

**ప్రజాపక్షం/ చెన్నూర్ :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేసేందుకు సిపిఐ సిద్ధంగా ఉందని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవెన శంకర్ తెలిపారు. మంగళవారం చెన్నూరులో సిపిఐ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి స్థానిక ఎన్నికల్లో పోటీపై నియోజకవర్గ, పట్టణ నాయకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గంలో సిపిఐకి బలమైన పట్టు ఉందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిటిసి, సర్పంచ్, జడ్‌పిటిసి, వార్డు సభ్యుల స్థానాల్లో పోటీకి వ్యూహరచన చేస్తున్నామని కలవెన శంకర్ తెలిపారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా స్థాయి వరకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజల మద్దతుతో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. నాయకులతో స్థానాల వారీగా అభ్యర్థుల ఎంపిక, పార్టీ బలాన్ని మరింత పెంచే అంశాలపై చర్చించి స్థానిక సంస్థలకు సిద్ధం అవుతామన్నారు.

**కలవెన శంకర్‌కు సన్మానం...** ఇటీవల చండీగఢ్‌లో జరిగిన సిపిఐ 25వ జాతీయ మహాసభలో జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన కలవెన శంకర్‌ను చెన్నూరుకు వచ్చిన సందర్భంగా సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నేన్నెల సమ్మయ్య, సుంకరి చందు, బడికేల మదునయ్య, సుత్రాల నారాయణ, గుండం లక్ష్మినారాయణ, రంజిత్, వేంకటి తదితరులు పాల్గొని శంకర్‌ను శాలువాతో సత్కరించారు.

## ఎన్నికలకు సిద్ధంకండి

### బాల్‌నర్సింహ్మా

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ :** స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బాల్‌నర్సింహ్మా, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మణచారి భవనంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశం టి.నర్సింహ్మా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్‌నర్సింహ్మా మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఐ సిద్ధంగా ఉందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లావ్యాప్తంగా సిపిఐ మండల పరిషత్, జిల్లాపరిషత్, గ్రామపంచాయతీ, వార్డుమెంబర్లు పోటిచేయడానికి పార్టీ శ్రేణులు సన్నధం కావాలని పిలుపు నిచ్చారు. సిపిఐ అభ్యర్థులను గెలిపిస్తే బడుగు, బలహీనవర్గాల పక్షాన పోరాడుతామన్నారు. నిరుపేదలకు ఇండ్లు ఇప్పించడం, తాగు, సాగునీరు అందించే విధంగా ప్రభుత్వాలపై పోరాటాలు చేస్తామన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా ఒత్తిడి తీసుకొచ్చి రైతుల పక్షాన పోరాడుతామన్నారు. గ్రామాలలో ఎలాంటి అవినీతి జరగకుండా సిపిఐ నిరంతరం పోరాడుతుందని బాల్‌నర్సింహ్మా తెలిపారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు హెచ్.ఆనంద్ జి, రాష్ట్ర సమితి సభ్యులు ఆర్.ఇందిరమ్మ, కొమ్ము భరత్, జిల్లా కౌన్సిల్ సూర్యశంకర్‌గౌడ్, మర్యాద వెంకటయ్య, బొల్లెద్దుల శ్రీనివాసులు, పి.కృష్ణాజి, రవీందర్, తుమ్మల శివుడు, రవీందర్, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.





# స్థానికం
REGIONAL NEWS
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

## ఘనంగా బతుకమ్మ సంబరాలు
### డిబిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతుల ప్రదానోత్సవం

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని వరంగల్‌క్రాస్‌రోడ్‌లో గల శ్రీసాయిబృందావన కాలనీలో బతుకమ్మ సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. బతుకమ్మలకు దండి భాస్కర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులను ప్రధానోత్సవం చేశారు. దీనికి సిపిఐ నాయకులు, ట్రస్ట్ సభ్యుడు దండి రంగారావు ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు. అలాగే వెంకటసుధానగర్‌రోడ్ నెంబర్ 5లో శ్రీదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత మండపం వద్ద అన్నదానం చేశారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంపటి సురేందర్, కాలనీవాసులు



పద్మావతిగిరిజ అమ్మ, శేషుకుమారి, గుడివాడ శ్రీనివాసరావు, జంపాల కిరణ్‌సాయి, కృష్ణారంజిత్, నరసింహచారి, వెంపటి రాము, జూసెట్టి రామకృష్ణ, సల్లోజి ఉదయ్‌కుమార్, వెంపటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని స్థానాలలో పోటీ చేయనున్న సిపిఐ




ప్రజాపక్షం/అశ్వాపురం: మండలంలోని సిపిఐ కార్యాలయంలో మంగళవారం సిపిఐ మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. కొద్ది రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని, చెపుతూ రాబోవు ఎంపీటీసీ, జెడ్‌పిటిసి, పంచాయితీ ఎన్నికల్లో అన్ని స్థానాలలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోటీ చేయనున్నట్లు తెలిపారు. పొత్తుల్లో భాగంగా కమ్యూనిస్టు పార్టీ తోటి కలిసి వచ్చే లౌకిక శక్తుల తోటి కలిసి పని చేస్తామని, లేనియెడల కమ్యూనిస్టు పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందన్నారు. సిపిఐ అశ్వాపురం మండల కార్యదర్శి అనంతనేని సురేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు వేల్పుల మల్లికార్జున్, రాయపూడి రాజేష్, ఈనపల్లి పవన్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు నాగభూషణం, వెంకటనర్సమ్మల విగ్రహావిష్కరణ
### విగ్రహావిష్కరణకు రానున్న కూనంనేని

ప్రజాపక్షం/బోనకల్‌: సిపిఐ సీనియర్ నాయకులు, అమరజీవి బుంగా నాగభూషణం, ఆళ్లపాడు గ్రామ మాజీ సర్పంచ్, సిపిఐ సీనియర్ నాయకురాలు బుంగ వెంకటనర్సమ్మల విగ్రహాల ఆవిష్కరణను మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో నేడు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆవిష్కరించనున్నారు. సిపిఐ బలోపేతానికి కృషి చేసిన వారిలో బుంగ నాగభూషణం ఒకరు.ఆళ్లపాడు వాగుపై వంతెన నిర్మాణం, రహదారుల అభివృద్ధిలో కీలక భూమిక పోషించారు. సిపిఐ బలోపేతానికి కృషి చేసిన అమరులు బుంగ నాగభూషణం, బుంగ వెంకటనర్సమ్మ దంపతుల విగ్రహాలను ఆవిష్కరించి, నిరంతరం మననం చేసుకోవడంతో పాటు స్ఫూర్తిని పొందాలని సిపిఐ ఆళ్లపాడు గ్రామ శాఖ భావిస్తుంది. రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతో పాటు సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, టిపిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్‌కుమార్, టిడిపి పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ వాసిరెడ్డి రామనాథం, మాజీ జడ్పిటీసీ, సిపిఎం జిల్లా నాయకులు చింతలచెర్వు కోటేశ్వరరావు పాల్గొని ప్రసంగించనున్నారు.

## షెడ్యూల్ కులాలకు తీవ్ర అన్యాయం

ప్రజాపక్షం/అశ్వాపురం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్థానిక జెడ్‌పిటిసి, ఎంపిటిసి రిజర్వేషన్ ప్రక్రియలో షెడ్యూల్ కులాలకు తీవ్ర అన్యాయం జరిగిందని మాల జన సమితి పినపాక నియోజకవర్గ అధ్యక్షులు చిట్టి సురేష్ అన్నారు. బీసీల రిజర్వేషన్‌ల విషయంలో 2024లో మాత్రం 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్ కేటాయించడం దుర్మార్గమని, ఎస్సీలకు ఉన్న 15శాతం రిజర్వేషన్ నిన్న ప్రకటించిన స్థానిక రిజర్వేషన్‌లలో కనబడలేదన్నారు. జిల్లాలో మొత్తం 22 జెడ్‌పిటిసిలకు గాను 1 జెడ్‌పిటిసి, ఎంపీపీ అయితే అసలు లేదని, జిల్లా మొత్తం 233 ఎంపిటిసిలకు గాను 5 ఎంపిటిసిలను కేటాయించడం ఏ ప్రాతిపదికనా చేసారో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎలక్షన్‌లలో ఓటమి భయంలో ఇటువంటి కుట్రలు పన్నుతున్నదని దీనిని ప్రజలందరూ గమనిస్తున్నారని, ఇకనైనా షెడ్యూల్ కులాల విషయంలో ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు.

## జిల్లాలో అందించిన సేవలకు ధన్యవాదాలు
### కలెక్టర్‌ను కలిసిన ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది జిల్లాలో అందించిన సేవలకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ధన్యవాదాలు తెలిపారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం మూడునెలలుగా జిల్లాలో సేవలను అందించి తిరిగి హైదరాబాద్ వెళ్తున్న సందర్భంగా కలెక్టరేట్‌లో మంగళవారం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం కలిశారు. జిల్లాలో అందించిన సేవలకు ధన్యవాదాలు తెలిపారు. మూడు నెలల పాటు జిల్లాలో ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం ఉండడంతో జిల్లా యంత్రాంగం ధైర్యంతో ఉందని భారీ వర్షాల సందర్భంగా చింతకానిలో వరద సమయంలో నదిలో చిక్కుకున్న సంఘటన సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడటం జరిగిందన్నారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం ఆపదమిత్రలకు శిక్షణ అందించి ఆపద సమయంలో తీసుకోవాల్సిన మేళకువలు అందించి నిష్ణాతులను చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేపు, ఇల్లెందులో దసరా జమ్మి వేడుకలు
### ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోరం కనకయ్య



ప్రజాపక్షం/ఇల్లెందు: మైసూర్‌ను తలపించేలా ప్రతీ ఏటా ఓ సాంప్రధాయంగా ఇల్లెందులో నిర్వహించే దసరా జమ్మి వేడుకలు ఈనెల 2వ తేదీన స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియేల్, పులి సైదులు పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటైన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ మేరకు ఇల్లెందు పట్టణ దసరా జమ్మి వేడుకల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా పాల్గొంటారని, అందరిని అలరించేందుకు సినీ ప్రముఖులు హైపర్ ఆది, వినోద్, సన్ని, కెవ్వు కార్తీక్, గాయకులు సిగ్మా హాజరుకానున్నారని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దసరా జమ్మి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఇల్లెందు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాణోత్ రాంబాబు, పట్టణ కార్యదర్శి మహమ్మద్ జాఫర్, నాయకులు ఎం.సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీను, జానీ, చెన్నూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా 'స్థానిక' ఎన్నికల నిర్వహణ
### స్థానిక సంస్థల ఎన్నికలపై కలెక్టర్ మీడియా సమావేశం





ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం జిల్లాలో జెడ్పిటిసి, ఎంపిటిసి, గ్రామ పంచాయతీల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలను రెండు విడతలలో, గ్రామ పంచాయత ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని దాని ప్రకారమే ఖమ్మం జిల్లాలో ఎన్నికలు జరుగుతాయన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున గ్రామీణ ప్రాంతాల్లో ఎంసిసి కోడ్ అమలు జరుగుతుందన్నారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 20 మండలాల్లో 571 గ్రామ పంచాయతీలు, 5,214 వార్డులు, 99 షెడ్యూల్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, 461 నాన్ షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, జిల్లా వ్యాప్తంగా 5,214 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లను, 737 పోలింగ్ లోకేషన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంపిసి కోడ్ అమల్లో భాగంగా 20 ఎఫ్ఎస్‌టి, 16 ఎస్ఎస్‌టి టీములను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 20 జెడ్పిటిసి స్థానాలకు గాను నాలుగు ఎస్టి, నాలుగు ఎస్సి, ఎనిమిది బిసి, నాలుగు అన్ రిజర్వ్డు కేటగిరికి కేటాయించామని, 283 ఎంపిటిసి స్థానాల్లో 50 ఎస్టి, 58 ఎస్సి, 103 బిసి, 72 అన్ రిజర్వ్డు కేటగిరికి కేటాయించామన్నారు. 20 ఎంపిపి స్థానాల్లో ఐదు ఎస్టి, నాలుగు ఎస్సి, ఎనిమిది బిసి, మూడు అన్ రిజర్వ్డు, 571 గ్రామ పంచాయతీ స్థానాల్లో 171 ఎస్టి, 110 ఎస్సి, 190 బిసి, 100 అన్ రిజర్వ్డు కేటగిరికి కేటాయించామన్నారు. జులై 10 వరకు నమోదైన ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 3,88,243, మహిళలు 4,14,425, ఇతరులు 22 మంది కలిపి మొత్తం 8,02,690 మంది ఓటు వేసే అవకాశం ఉందన్నారు. ప్రతి విడతలో గ్రామ పంచాయతీ, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల షెడ్యూల్‌కు అనుగుణంగా నామినేషన్, పరిశీలన, పోలింగ్ తేదీలను నిర్ణయించామన్నారు. పోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేవో పరిశీలిస్తారన్నారు. పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయిస్తామన్నారు. మండల కేంద్రాల్లో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. స్క్రూటినీ చేసిన తర్వాత అప్పీల్‌కు అవకాశం కల్పించి డిస్పోజల్ కొరకు ఒక రోజు కేటాయించడం జరిగిందన్నారు. సోమవారం నుండి ఎంసిసి అమల్లోకి వచ్చిందని ఎన్నికల నియమావళిని తప్పకుండా పాటించాలన్నారు. పోలింగ్ బందోబస్తు కూడా తగినంత ఉందని ప్రశాంత ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజ, జెడ్పిసిఈవో దీక్షారైనా, డిపివో ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయ నేతలు సహకరించాలి

ఖమ్మం జిల్లాలో స్థానిక సంస్థల (గ్రామ పంచాయతీలు, ఎంపిటిసి, జెడ్పిటిసి) ఎన్నికలను పారదర్శకంగా నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో స్థానిక సంస్థ ఎన్నికలను పారదర్శకంగా ఎన్నికల నియమావళి ప్రకారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల ప్రక్రియ రెండు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మూడు విడతల్లో నిర్వహించనున్నామని ప్రతి విడతలో ఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌కు అనుగుణంగా నామినేషన్ పరిశీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన నుండి వెంటనే అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజ, జెడ్పిసిఈవో దీక్షారైనా, డిపివో ఆశాలత, డివిజనల్ పంచాయతీ అధికారులు రాంబాబు, విజయలక్ష్మి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సన్మార్గంలో నడిచేందుకే ఉత్సవాలు
### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : పండుగ ఉత్సవాలు యువతను సన్మార్గంలో నడిపేందుకు, ప్రజల మధ్య ఐక్యతను పెంచేందుకు దోహదపడతాయని కొత్తగూడెం ఎమ్మెల్యేకూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణ,పరిసర గ్రామాల్లో దేవిశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన మహాఅన్నదానను ప్రారంభించి మండపాల్లో ప్ర త్యేక పూజా కార్యక్రమాలను తిలకించారు. నియోజకవర్గ వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు ఉత్సాహంగా జరుపుకున్నారని, అదే స్థాయిలో దసరా ఉత్సవాలు, జమ్మిపూజ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉత్సవాల నిర్వహణ బాధ్యతను యువత నిర్వర్తించడం అభినందనీయమని, గతంకంటే రెట్టింపు ఉత్సాహంతో గణేష్, దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు జరుపుతుండటం శుభ పరిణామం అన్నారు. పండుగ ఉత్సవాల్లో సంతోషంలో పేదలను భాగస్వాములగా చేయాలని, ఇందుకు ఉన్నత వర్గాలు ముందు వరుసలో నిలవాలని చెప్పారు.పేదల ఆకలి తీర్చేందుకు కృషి చేయడం అభినందనీయం అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యు లు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, ఎస్‌కే ఫహీ మ్, యూసుఫ్, గద్దం ప్రభాకర్, సతీష్‌బాబు, రాకేష్ పాల్గొన్నారు.

## భారీగా గంజాయి పట్టివేత
### ఒకరు రిమాండ్, ముగ్గురు పరారీ



ప్రజాపక్షం/బూర్గంపాడు: మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ గ్రామ శివారు నందు సోమవారం బూర్గంపాడు ఎస్ఐ మేడ ప్రసాద్ తన సిబ్బందితో కలిసి సుమారు కోటి 246,500లక్షల విలువల 24 కేజీల గంజాయిని కారుతో తరలిస్తుండగా పట్టుకొని ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయంపై సంబంధిత పాల్వంచ సిఐ సతీష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చింతూరు నుండి హర్యానాకు హెచ్ఆర్ 33 బి 6330 కారులో అక్రమంగా గంజాయి తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ ప్రసాద్ తన సిబ్బందితో కలిసి మోరంపల్లిబంజర్ గ్రామం వద్ద పట్టుకుని కారును స్వాధీనం చేసుకుని, నిందితుని వద్ద నుండి సుమారు 204.930 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. నిందితుడు హర్యానా రాష్ట్రానికి చెందిన సంజీవ్‌కుమార్ తన యజమాని అయిన ప్రిన్స్ కుమార్ ఆదేశాల ప్రకారం ఆంధ్రా రాష్ట్రం నుండి చింతూరు వైపు వెళ్లి అక్కడ ప్రధానకార లఖన్, అంతాల్ అనే ఇద్దరు వ్యక్తుల వద్ద గంజాయి కార్లు లోడ్ చేసుకుని తిరిగి హర్యానా వెళుతుండగా పట్టున్నామని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని అన్నారు. మిగిలిన ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారని తెలిపారు. ఎస్ఐ మేడ ప్రసాద్, అదనపు ఎస్ఐ నాగబిక్షం, సిబ్బంది పాల్గొన్నారు.


## నిష్పక్షపాతంగా ఎన్నికలు
### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెంః ఎ న్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లాలో జరుగనున్న జెడ్పిటిసి, ఎంపిటిసి, గ్రామపంచాయితీ రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించి మంగళవారం ఐడిఓసిలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎస్‌పి రోహిత్ రాజ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రిల్ శ్రేష్ట, అదనపు కలెక్టర్ వేణుగోపాలరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జెడ్పి సిఇఓ నాగలక్ష్మి, జిల్లా పంచాయితీ అధికారి చంద్రమౌళి, జిల్లా ఉపాధి అధికారి శ్రీరామ్ పాల్గొన్నా రు. జెడ్పిటిసి, ఎంపిటిసి ఎ న్నికలు రెండు దఫాలుగా, గ్రామ పంచాయితీ ఎన్నికలు మూడు దఫాలుగా ని ర్వహిస్తారన్నారు. అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు తప్పకుండా పాటించాలని, ప్రజలను ప్రభావితం చేసే పోసర్లు, బ్యానర్లు, ఇతర రాతలు ఉంటే తొలగించాలని చెప్పారు. ఏఇఆర్‌ఓలు, నోడల్ అధికారులు, తహశిల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, పాల్గొన్నారు.

## క్రీడా వసతుల కల్పన
### స్టేడియాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : క్రీడాకారులకు అవసరమైన వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో టేబుల్ టెన్నిస్ ఇండోర్ స్టేడియాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు.టెన్నీస్ ఇండోర్ స్టేడియంతో పాటు సింథటిక్ ట్రాక్‌లను కూడా మైదానంలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించేలా అవసరమైన ఏర్పాట్లు చేస్తుందన్నారు. క్రీడా వసతులను సద్వినియోగం చేసుకుని క్రీడాకారులు రాణించాలన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మేయ ర్ పునుకొల్లు నీరజ, నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మి నారాయణ, ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, నృంతరావు టెన్నీస్ అసోసియేషన్ బాధ్యులు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, కార్పొరేటర్ చావా మాధురి నారాయణరావు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
### బిఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశం



ప్రజాపక్షం/ రఘునాథపాలెం : స్థానిక సంస్థల ఎన్నికల్లో రఘునాథపాలెం మండలంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని పార్టీ మండల అధ్యక్షులు అజ్మీర వీరునాయక్ తెలిపారు. మంగళవారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నివాసంలో రఘునాథపాలెం మండల పార్టీ ముఖ్య నాయకులతో స్థానిక ఎన్నికలపై సన్నాహక సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. రైతు భరోసా, రుణమాఫీ వంటి హామీలు అమలు పట్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని వాటిని ప్రజలకు వివరించాలన్నారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామాల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని దానిని సద్వినియోగం చేసుకుని బిఆర్ఎస్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు. నోటిఫికేషన్ విడుదలైన వెంటనే సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి అభ్యర్థుల ఎంపికపై అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని ఎవరు పోటీ చేసినా గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మద్దినేని వెంకటరమణ, మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి, సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షులు మాధంశెట్టి హరిప్రసాద్, నాయకులు నున్నా శ్రీనివాసరావు, కొంటెముక్కుల వెంకటేశ్వర్లు, ఉప్పెర్ల కొండలరావు, చెరుకూరి బిక్షమయ్య, మాజీ మంత్రి పిఏ రవికిరణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జెడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థుల వివరాలను ఈ సమావేశంలో సేకరించారు.

# 471 పంచాయతీలు... 4,168 వార్డులు




### భద్రాద్రిలో మూడు విడతల్లో ఎన్నికలు

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : జిల్లాలో స్థాని క ఎన్నికల హడావిడి మొదలైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఆ శావాహుల్లో ఆనందం వెల్లువిరుస్తుండగా, కొందరు నిరాశకు గురయ్యారు. స్థానిక ఎన్నికల నిర్వహణ ప్రక్రియ అక్టోబర్ 9న ప్రా రంభమైన నవంబర్ 9న ముగియనుంది. ఇందు లో భాగంగా గ్రామపంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు జరుపనుండగా రెండు విడతల్లో ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలు జరుపనున్నారు.

**ముచ్చటగా మూడు సార్లు :** జిల్లా వ్యాప్తంగా ఉన్న 471 గ్రామపంచాయితీల గానూ 4168 వార్డుల్లో మూడు దఫాలుగా ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం 4242 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసింది. తొలి విడత ఎన్నికలు అశ్వాపురం, భద్రాచలం, బూర్గంపాడు, చర్ల, దుమ్ముగూడెం, కరకగూడెం, మణుగూరు, పినపాక మండలాల్లో అక్టోబర్ 17వ తేదిన నిర్వహించనుండగా, ఈ 8 మండలాలకు కలిపి 159 గ్రామపంచాయితీలు , 1436 వార్డులు ఉండగా 1510 పోలింగ్ కేం ద్రాలు సిద్ధం చేశారు. ఇక మూడో విడతలో ఆళ్లపల్లి, గుండాల, జూలూరుపాడు, లక్ష్మీ దేవిపల్లి, సుజాతనగర్, ఇల్లెందు ఏడు మండలాల్లో అక్టోబర్ 25న ఎన్నికలు నిర్వహించనుండగా, 156 గ్రామ పంచాయితీల పరిధిలో 312 వార్డులు ఉండగా. మొత్తం 312 పోలింగ్ బూత్ లు సి ద్ధం చేశారు. భద్రాచలం, చర్ల, దుమ్ముగూ డెం, ఆ ళ్లపల్లి, అశ్వాపురం, బూర్గంపాడు, గుం డాల,కరకగూడెం,మణుగూరు, పినపాక, జూ లురుపాడు మ ండలాల్లోని 206 గ్రామపంచాయితీ ల్లో గల 11 జెపిటిసిలు, 113 ఎంపిటిసి స్థానాల కు ఎన్నికల జరగనుంది. ఇందు కోసం 602 పోలింగ్ బూ తులు సిద్ధం చేశారు. అన్నపురెడ్డిపల్లి, అశ్వారావుపేట,చంద్రుగొండ, ద మ్మపేట, ములకలపల్లి, చుంచుపల్లి, లక్ష్మీ దేవిప ల్లి, పాల్వంచ, సుజాతనగర్, జూజాతనగర్, ఇ ల్లెందు మం డలాల్లో రెండో ద ఫా ఎన్నికలు అక్టోబ ర్ 31న ఉం ZRను న్నాయి. 11 జెడ్పిటిసిలు, 120 ఎ ంపిటిసీ స్థానాలు ఉన్న 265 గామపంచాయితీల్లో 669 బూతుల్లో ఓట్లు వేయనున్నారు. 471 గ్రాం చాయితీలకు గా నూ 22 జడ్పిటిసిలు, 233 ఎంపిటిసిలకు ఎన్నికల జరగనుండగా 1271 బూతులు ఇందు కోసం వినియోగించనున్నారు.

**భద్రాద్రిలో తొలిసారి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించిన తర్వాత తొలిసారిగా భద్రాచలంలో పరిషత్ ఎన్నికలతో పాటు పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసిన క్షణం నుండి ఇక్కడ ఎన్నికల కోలాహారం మొదలైంది.

**ఆశా,నిరాశ :** స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఆశా వాహుల్లో ఆశలు చిగురించ గా, మరి కొందరిలో నిరాశ అలుముకుంది. రాజకీయాలపై మక్కువ ఉన్న అనేక మంది యువత పోటీలో ఉందామనుకున్నప్పటికీ రిజర్వేషన్లు తారుమారు కావడంతో నోట్లో వెలగకాయ పడిన చందంగా ఉంది. ఇక రాజకీయ పార్టీలు మాత్రం మరి కొన్ని చోట్ల బుజ్జగింపులు మొదలయ్యాయి.

# స్థానికం
REGIONAL NEWS
వరంగల్, హన్మకొండ, జనగాం, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్

## ట్రైనీ డిప్యూటీ కలెక్టర్‌గా తౌటం రోహిత్‌నేత



**ప్రజాపక్షం/కమలాపూర్‌:** ఇటీవలటీజీపీఎస్‌సి ప్రకటించిన గ్రూప్‌ 1 ఉద్యోగాల భర్తీలో రాష్ట్రంలో 13వ ర్యాంకు సాధించిన హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రం పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన తౌటం రోహిత్ నేత డిప్యూటీ కలెక్టర్‌ గా ఎన్నిక కాబడి ట్రైనింగ్ నిమిత్తం హన్మకొండ జిల్లాకు పోస్టింగ్‌ ఇవ్వగా కలెక్టర్ స్నేహ శబరీష్ వద్ద రిపోర్ట్ చేశారు. కమలాపూర్ కు చెందిన తౌటం రోహిత్ నేత తండ్రి తౌటం సురేందర్ పోలీస్ డిపార్ట్‌మెంట్ లో హెడ్ కానిస్టేబుల్‌ గా విధులు నిర్వహిస్తుండగా, తల్లి రాధిక గృహిణిగా ఉన్నారు. ఏకైక సోదరి సౌమ్య ఉన్నత విద్యాభ్యాసం కోసం యూఎస్ఏ కి వెళ్లారు. రోహిత్ స్కూల్ విద్యాభ్యాసం అంతా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో జరగగా, ఇంటర్మీడియట్, బిటెక్ హైదరాబాద్‌లో చదివారు. బిటెక్ పూర్తి కాగానే ఒక సంవత్సరం పాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసి పేద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో జాబ్ వదిలి రెండు సంవత్సరాలు సివిల్స్, గ్రూప్ 1 కోసం కఠోర శ్రమ చేసి డిప్యూటీ కలెక్టర్ గా ఉద్యోగం సాధించారు.



## సిపిఐని గెలిపించాలి : రమేష్

**ప్రజాపక్షం/జఫర్‌గఢ్‌:** నిరంతరం బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం కృషి చేసే ఎర్రజెండాను ప్రజలు ఆదరించి గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జువారి రమేష్ అన్నారు. మంగళవారం మండల పార్టీ కమిటీ సమావేశం పెండ్యాల సమ్మయ్య అధ్యక్షతన జరుగగా ఆయన హాజరై మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు ప్రజలను చైతన్య పరుస్తూ కార్మికుల కోసం, మహిళల హక్కుల కోసం పోరాడిన ఎర్రజెండా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలలో పోటీ చేయనుందని ప్రజలు పార్టీని ఆదరించి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ యాకూబ్ పాషా, బుచ్చయ్య, జాఫర్, చంద్రమౌళి, ప్రభాకర్, సాయిలు, యాకయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## వేతనాల విడుదలపై ఎఐటీయుసి హర్షం

**ప్రజాపక్షం/ములుగు:** పంచాయతీ కార్మికులకు, మున్సిపల్ కార్మికులకు తదితర సిబ్బందికి రావాల్సిన పెండింగ్ వేతనాల విషయంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం మూలాన నాలుగు నెలల వేతనాలు చెల్లించినందున ప్రభుత్వానికి అలాగే ప్రభుత్వ అధికారులకు ఏఐటీయూసి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తి కార్మికుల వేతనాలు చెల్లించే విషయంలో అలాగే కనీస వేతనాలు సాధించుకునే విషయంలో ఏఐటియూసి ఆధ్వర్యంలో జరిగే పోరాటాలలో మున్సిపల్, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొని సాధించుకోవాలని కోరారు.

## ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

### స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ప్రజాపక్షం/స్టేషన్ ఘన్ పూర్/జాఫర్‌గఢ్:** తనకున్న ఏకైక లక్ష్యం నియోజకవర్గ అభివృద్ధి, ఏకైక ఎజెండా ప్రజల సంక్షేమం మాత్రమేనని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అవకాశం ఇస్తే ఘనపూర్ ను మున్సిపాలిటీ చేస్తానని, నిధులు తీసుకువచ్చి మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చానని ఇచ్చిన మాట ప్రకారం జనవరిలోనే మున్సిపాలిటీ చేశానని, మున్సిపాలిటీ అభివృద్ధికి 50 కోట్లు మంజూరు తీసుకువచ్చానని వెల్లడించారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలలో ఎక్కువ నిధులు మనకే వచ్చాయని తెలిపారు. మనపై ఉన్న ప్రేమతో ఎక్కువ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీ కార్యాలయ భవనం, టౌన్ హాల్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, సిసి రోడ్లు, డ్రైన్లు, రోడ్డు వెడల్పు వంటి పనులకు 50కోట్ల నిధులు మంజూరు అయ్యాయని ఈ పనులు అన్నింటిని ఏడాదిలో పూర్తి చేస్తానని వీటితో పాటు 100 పడకల ఆస్పత్రి, డివిజనల్ ఆఫీస్, డిగ్రీ కళాశాల ఏర్పాటుతో ఘనపూర్ మున్సిపాలిటీ రూపురేఖలు మారుతాయన్ని పేర్కొన్నారు. దేవాదుల 3వ దశ ప్యాకేజీ 6 పనులను కాంట్రాక్టర్లు చేయలేమని వదిలేసారని, దీంతో నాలుగు నియోజకవర్గాల పరిధిలో 78వేల ఎకరాలకు సాగు నీరు అందించవచ్చని ఈ పనులను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లగానే వెంటనే సవరించిన అంచనాలతో 1001 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. దీని ద్వారా జఫర్ గడ్ మండలంలో ఉప్పుగల్ చెరువు, జఫర్ గడ్ పెద్ద చెరువును రిజర్వాయర్ గా చేసుకోబోతున్నామని, ఒక్క జఫర్ గడ్ మండలంలోనే 10వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. ఏడాది కాలంలో దేవాదుల పెండింగ్ పనులు, గండి రామారం కుడి కాలువ, లిఫ్ట్ పనులను పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గానికి ఏం కావాలి, ప్రజలకు ఏం చేయాలి అనే ఆలోచనతోనే పని చేస్తున్నాని అన్నారు. నియోజకవర్గ రైతులకు సాగు నీరు, విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నానని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే జరుగుతుందని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని వెల్లడించారు. పనిలేని వారి మాటలు నేను పట్టించుకోనని, నా లక్ష్యం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం మాత్రమేనని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని, అందరూ ఒకే పార్టీ వారు ఉంటేఅభివృద్ధిసులువుగా అవుతుందని అందుకే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని నియోజకవర్గ ప్రజలను విజ్ఞప్తి చేశారు. దేశంలో ఏ పార్టీ, ఏ ప్రభుత్వం తీసుకోని సాహసోపేత నిర్ణయం సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్నారని అన్నారు. బిసి లకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి, గవర్నర్ కు పంపించినట్లు తెలిపారు. బిసిలపై ప్రేమ ఒలకబోసే పార్టీలు బిసి రిజర్వేషన్లకు మద్దతు తెలపాలని కోరారు. బిఆర్ఎస్, బీజేపీ పార్టీలతో పాటు అన్ని రాజకీయ పక్షాలు ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించాలని, ఎవరైనా కోర్టుకు వెళ్లినా కేసులు ఉపసంహరించుకోవాలని కోరారు. జనాభా ప్రాతిపదికన అవకాశాలు రావాలని, అనవసరపు మెలికలు పెట్టి బిసిల అవకాశాలను దెబ్బతీయవద్దని విజ్ఞప్తి చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ దేవస్థాన కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మౌనికను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలి

### ములుగు జిల్లా ఎస్‌పి డాక్టర్ శబరీష్




**ప్రజాపక్షం/ములుగు:** కష్టపడి ఉద్యోగం సాధిస్తామనడానికి డిఎస్‌పి ఉద్యోగం సాధించిన మౌనికనే స్ఫూర్తి అని ములుగు జిల్లా ఎస్‌పి డాక్టర్ శబరీష్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో ములుగు జిల్లాలోని మల్లంపల్లి మండలానికి చెందిన గ్రూప్ వన్ డిఎస్‌పి ఉద్యోగాన్ని సాధించిన మౌనికని, వారి తల్లి దండ్రులను జిల్లా పోలీస్ అధికారుల సమక్షంలో ములుగు జిల్లా ఎస్‌పి డాక్టర్ శబరీష్ పి ఐపిఎస్ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ మొదటగా కష్టపడి ఉద్యోగం సాధించిన మౌనికని అభినందించారు. అదేవిధంగా ఎల్లవేళలా తనకు వెన్నుదున్నుగా ఉండి తనను ప్రోత్సహించిన తన తల్లిదండ్రులను అభినందించారు. ఏ విధంగా అయితే ఉద్యోగం కోసం కష్టపడ్డారో ఉద్యోగంలో కూడా అదే విధంగా కష్టపడి విజయం సాధించాలని, తమ తల్లిదండ్రుల ఆశలు సాధించాలని ఆకాంక్షించారు.

## 'ఇనుగుర్తి' అభివృద్ధిలో ముందుంటా

### రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర




**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ఇనుగుర్తి మండల అభివృద్ధిలో ముందుంటానని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఇనుగుర్తి మండల కేంద్రానికి పోలీస్ స్టేషన్ ను మంజూరు చేస్తూ జీవో నం.116 ని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. కేసముద్రం, నెల్లికుదురు మండలాల నుండి మొత్తం 13 గ్రామాలను ఇనుగుర్తి పోలీస్ స్టేషన్ పరిధి లోకి మారుస్తూ ఉత్తర్వులు ఇచ్చిందన్నారు.స్థానిక సంస్థల నేపథ్యంలో నూతన పోలీస్ స్టేషన్ మంజూరు పట్ల ఇనుగుర్తి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కాగా తన స్వస్థలం ఇనుగుర్తి గ్రామాన్ని మండలంగా సాధించడంలో గత ప్రభుత్వంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ని ఒప్పించి మెప్పించి ఇనుగుర్తి మండలాన్ని సాధించడంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన వంతు కృషి చేశారు. మండలం ఏర్పడిన తొలినాళ్లలోనే కావలసిన రావలసిన అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ సంబంధిత శాఖలకు లేఖలు రాశారు. ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణానికి, పలు గ్రామాలకు రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు,కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలకీ తన ఎంపీ నిధులు కేటాయిస్తూ మండల అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కంకణ బద్ధులై పని చేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పిలుపునిచ్చారు. భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే గండ్ర ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు బాకీ పడ్డ కాంగ్రెస్ బాకీ కార్డు ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ, రానున్న స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని.కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలి అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం 22 నెలల్లో అన్ని వర్గాల ప్రజలకు ఎంత బాకీ పడ్డదో కాంగ్రెస్ బాకీ కార్డు ద్వారా ప్రజలకు తెలియచేసి ఓటు కోసం మీ ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీసి అడిగేలా వారిని చైతన్యవంతులను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు, జిల్లాలో 193ఎంపీటీసీ, 18 జడ్పిటిసి స్థానాలకు ఎన్నికల నిర్వహణ నిమిత్తం ఆర్వోలు 22మంది,అసిస్టెంట్ ఆర్వోలు 22మందిని నియమించి ఇప్పటికే శిక్షణ పూర్తి చేశామన్నారు. ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలకు 1066 పోలింగ్ కేంద్రాలు ప్రభుత్వ గెజిట్ ప్రకారం రెండు దఫాలుగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. హైదరాబాదు నుండి రాష్ట్ర ఎన్నికల కమీషనర్ అన్ని జిల్లాల కలెక్టర్లు ఎస్పీలు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.182మంది ఆర్వోలు, అసిస్టెంట్ ఆర్వోలు 578 మందిని నియమించి, 4110 పోలింగ్ కేంద్రాల ద్వారా ఎన్నికలు నిర్వహించడం కోసం సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు తెలిపారు.ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె. అనిల్ కుమార్, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, సంబంధిత అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## బిసిలను మోసగిస్తున్న కేంద్రం

**ప్రజాపక్షం/ తొర్రూరు :** జనాభాలో అత్యధికులైన బీసీలను కేంద్ర ప్రభుత్వం మోసగిస్తుందని ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రం విశ్రాంతి భవనంలో బీసీ సంఘం నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. బహుజన కులాల ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా చైర్మన్ డాక్టర్ చందా మల్లయ్యతో కలిసి వెంకటనారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 79సంవత్సరాలు అవుతున్నా 52శాతం జనాభా ఉన్న బీసీలకు రాజ్యాంగపరంగా, రాజకీయపరంగా న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సర్దార్ పటేల్, జేబీ వంటి నాయకులు బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకించారన్నారు. ప్రధాని మోదీ బీసీలకు సామాజిక రాజకీయ న్యాయం చేయలేదన్నారు. తెలంగాణలో గత ప్రభుత్వం బీసీలను అణగదొక్కి ఈడబ్ల్యూఎస్ అమలు చేసిందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు శాసనసభ ఆమోదించిన బిల్లులకు గవర్నర్ ఆమోదముద్ర వేసేలా ఒత్తిడి తేవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీసీ మేధావులు, సంఘాలు కోరుతున్నాయని చెప్పారు.

## అధికారుల పాత్ర కీలకం.. పొరపాట్లకు ఆస్కారం ఇవ్వొద్దు

### ములుగు కలెక్టర్ దివాకర టిఎస్




**ప్రజాపక్షం/ములుగు:** రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ లోకల్ బాడీ ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ఏఎస్‌పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్‌రావు, ఆర్‌డిఓ వెంకటేష్, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఇతర వస్తువుల సీజ్ చేసిన సందర్భాలలో అన్ని బృందాలు సమన్వయం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని చెక్ పోస్టులలో వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగా పకడ్బందీగా జరిగేలా చూడాలని అన్నారు. నోడల్ అధికారులు ప్రతి రోజు రిపోర్టులు నిర్ణిత ఫార్మాట్‌లో సమర్పించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదలైన తర్వాత నామినేషన్ పత్రాలు స్వీకరణ నుండి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. మాన్ పవర్ మేనేజ్‌మెంట్, బ్యాలెట్ బాక్సుల మేనేజ్‌మెంట్, ట్రాన్స్‌ఫోర్ట్ మేనేజ్‌మెంట్, శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, మెటీరియల్ మేనేజ్‌మెంట్, ఎక్స్‌పెండిచర్ మానిటరింగ్, మీడియా కమ్యూనికేషన్, హెల్ప్‌లైన్, కంప్లైంట్స్ రెడ్రెస్సల్, వెబ్‌కాస్టింగ్ తదితర విభాగాల వారీగా సంబంధిత నోడల్ అధికారులు, జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎలాంటి అంతరాయం లేకుండా జరిగేందుకు ప్రతి విభాగానికి నోడల్ అధికారులను నియమించాలని, ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. జిల్లా ప్రజలందరూ ఎన్నికల నియామవళిని పాటించి శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిపిఓ దేవ్‌రాజ్, సిపిఓ ప్రకాష్, ఆర్‌టిఓ శ్రీనివాస్, ఎల్‌డిఎం జయప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి

### వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**ప్రజాపక్షం/ వరంగల్ :** రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా, నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన లతో కలసి ఆర్డీఓ లు, ప్రత్యేక అధికారులు, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని.. అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆర్డీఓ లు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, ఎన్నికల ప్రత్యేక అధికారులు, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన రాహిత్యంతో సిఎం రేవంత్ పాలన

### మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్



**ప్రజాపక్షం/ కమలాపూర్:** స్థానిక రిజర్వేషన్లు, ఎన్నికల పై చట్టపరమైన అవగాహన లేక రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ ఆరోపించారు. కమలాపూర్ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ... బీహార్, మహారాష్ట్ర తరహాలో రిజర్వేషన్ల పై ఎన్నికలు నిర్వహిస్తే హైకోర్టు ఎన్నికలను రద్దు చేసిందని, అదే తరహాలో ఇక్కడ ఎన్నికలు నిర్వహిస్తే ఎలా అని ప్రశ్నించారు. సర్పంచ్ అభ్యర్థులు డబ్బులు ఖర్చులు పెట్టకండని, ఈ ఎన్నికలు ఇప్పుడే ఉండక పోవచ్చని అన్నారు. పోటీ చేసే అభ్యర్థులు తొందరపడి దసరాకు దావత్ లు ఇవ్వకండని ఆయన అన్నారు. ఇది రాజ్యాంగబద్ధంగా లేదని, కోర్టు కొట్టేస్తే పరిస్థితి ఏంటని..? రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది వార్డు సభ్యుల నుంచి ఎంపిటిసిల వరకు పోటీ చేయనున్నారని తెలిపారు. రెండు సంవత్సరాలుగా స్థానిక ఎన్నికలు ప్రభుత్వం నిర్మించక పోవడంతో గ్రామాలు వల్లకాడిగా మారయాని ఆరోపించారు. స్థానిక ఎన్నికలపై సరైన మార్గదర్శకాలు ప్రజలకు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో రేవంత్ సర్కార్ డ్రామాలు ఆడుతుందని ఎద్దేవా చేశారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు బిజెపి ప్రభుత్వం అనుకూలంగా ఉందని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఖర్చుపెట్టిన అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతారని, కాబట్టి పూర్తి బాధ్యత మాదే అని ప్రభుత్వం ప్రకటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఎంపి కడియం కావ్యకు అభినందన

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ లోని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అహర్నిశలు కృషి చేసి వరంగల్‌లో సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ మంజూరు తీసుకొచ్చారు.ఉద్యోగులు, పెన్షనర్లు కృతజ్ఞతలు తెలిపారు. వెల్నెస్ సెంటర్ సాధనలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య చేసిన కృషి ఫలించింది. ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యుల కష్టాలను గుర్తించిన కావ్య కేంద్ర మంత్రిత్వ శాఖలతో సమన్వయం జరిపి సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్‌ను వరంగల్‌కు తీసుకురావడంలో ఎంపీ కృషి ఫలితమిచ్చింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఇప్పటివరకు హైదరాబాద్‌లోని సీజీహెచ్ఎస్ సెంటర్లకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేది.

## ఎన్నికల నిర్వహణకు స్ట్రాంగ్ రూమ్

### జయశంకర్ కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో జిల్లా కేంద్రంలో స్ట్రాంగ్ ఏర్పాటు కోసం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాల భవనాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ ఆశ్రమ పాఠశాలలోని భవనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. స్ట్రాంగ్ రూము ఏర్పాటుకు కిటికీలు, వెంటిలేటర్లను పూర్తిగా మూసివేయాలని సూచించారు. స్ట్రాంగ్ రూముకు రంగులు వేయించాలని, విద్యుత్ సౌకర్యం ఉండేలా చర్య లు తీసుకొని సీసీ కెమెరాలు అమర్చాలనితెలిపారు.నిరంతరం పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ కొరకు హాల్ ను ఉపయోగించుకోవాలనితెలిపారు. సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్‌అండ్‌బి ఈఈ రమేష్, భూపాలపల్లి ఎంపీడీవో నాగరాజు పాల్గొన్నారు.

## పల్లెల్లో ఎన్నికల జాతర




### అమల్లోకి ఎన్నికల కోడ్
### రూ.50వేల నగదు దాటితే సీజ్

**ప్రజాపక్షం/హనుమకొండ :** తెలంగాణ పల్లెలో ఎన్నికల జాతర ప్రారంభమైంది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేశారు. రాష్ట్రంలోని 31 జిల్లాలోని 565 మండలాల్లో మొత్తం 5 దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ల ప్రక్రియ ఈనెల 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజు నుంచే ప్రారంభమవుతుంది. మొత్తం ఐదు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచు, వార్డుసభ్యుల ఎన్నికలు జరుగుతాయి. ఈ ప్రక్రియ నవంబరు 11తో ముగుస్తుంది. ఇక రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నుంచే ఎన్నికల కోడ్ తక్షణమే అమలులోకి వచ్చింది. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉండనుంది. ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ఆంక్షలు ఉంటాయి. ఎన్నికల సందర్భంగా అక్రమ నగదు రవాణా అరికట్టేందుకు అధికారులు కఠిన నిబంధనలు అమలు చేస్తారు. నేటి నుంచి ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఒక సామాజన్య వ్యక్తి రూ. 50 వేల వరకు మాత్రమే నగదు తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది. ఎన్నికల కమిషన్ సూచించిన దాని కంటే ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా సరైన పత్రాలు లేకపోతే ఆ నగదును అధికారులు సీజ్ చేస్తారు. ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే ఎన్నికల అధికారులు ఐటీ, జీఎస్టీ అధికారులకు సమాచారం అందించి ఆ డబ్బును కోర్టులో జమ చేస్తారు. తక్కువ మొత్తంలో దొరికిన డబ్బును రెవెన్యూ అధికారుల వద్ద జమ చేస్తారు. ప్రజాప్రతినిధులు, సాధారణ ప్రజలు ఎన్నికల నిబంధనలను పాటించాలని, అనవసర ఇబ్బందులు లేకుండా ఉండేందుకు నగదుకు సంబంధించిన తగిన ధృవపత్రాలను వెంట ఉంచుకోవాలని ఎన్నికల అధికారులు సూచించారు. సరైన పత్రాలు ఉంటేనే అనుమతి అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్ల వంటి ముఖ్యమైన అవసరాలకు పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లే వారు తప్పనిసరిగా ఆధారాలు వెంట ఉంచుకోవాలన్నారు. అధికారులకు బ్యాంకు లావాదేవీల్లో నగదు డ్రాచేసిన అకౌంట్ పుస్తకం లేదా ఏటీఎం చిట్టి, వ్యాపార లావాదేవీల్లో వస్తువులు లేదా ధాన్యం విక్రయించిన డబ్బు అయితే దానికి సిబంధించిన బిల్లులు, ఆస్తి లావాదేవీల్లో భూమి విక్రయించిన సొమ్ము అయితే దానికి సంబంధించిన డాక్యుమెంట్లు, వ్యాపారం లేదా సేవల ద్వారా వచ్చిన డబ్బు అయితే లావాదేవీల పూర్తి వివరాలు సమర్పించాలని సూచిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రశాంత నిర్వహణకు ప్రజలంతా సహకరించాలని కోరుతున్నారు.

# రీల్



పవన్ కళ్యాణ్ నడిచిన ఓజీ చిత్రం సక్సెస్ అయిన సందర్భంగా పవన్ కళ్యాణ్‌తో సహా దర్శకుడు సుజిత్, సంగీత దర్శకుడు థమన్ ఇతర యూనిట్ సభ్యులను అభినందించిన చిరంజీవి.

## 21న 'థామా' విడుదల



ఆయుష్మాన్ ఖురానా, రష్మిక హీరో హీరోయిన్లుగా తెరకెక్కిన సినిమా 'థామా'. హారర్ కామెడీగా రూపొందిన ఈ సినిమాకు ఆదిత్యా సర్పోత్దార్ దర్శకత్వం వహించారు. పరేష్ రావల్, నవాజుద్దీన్ సిద్ధిఖీ కీలక పాత్రలు పోషించారు. మాడాక్ ఫిల్మ్స్ సమర్పణలో దినేష్ విజన్, అమర్ కౌశిక్ నిర్మించారు. ఈ చిత్రం అక్టోబరు 21న విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో హీరో ఆయుష్మాన్ ఖురానా మాట్లాడుతూ బేతాళ్‌కి హెడ్ థామా. రష్మికతో ఫస్ట్ టైం కలిసి నటించడం చాలా ఆనందంగా ఉంది. రష్మిక బ్రిలియంట్ పెర్ఫార్మర్. ఈ సినిమాని తమిళనాడు, ఊటీలో కూడా షూట్ చేసాము అన్నారు. అందరూ 21 అక్టోబర్‌న థియేటర్స్‌కి వచ్చి ఈ సినిమాను చూసి ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను. హీరోయిన్ రష్మిక మందన మాట్లాడుతూ హారర్ కామెడీ ఫిలిమ్స్‌లో చాలా మంచి కాన్సెప్ట్ ఉంటుంది. కథకు చాలా ప్రాధాన్యత ఉంటుంది. ఈయూనివర్స్‌కి ఆడియన్స్ నుంచి చాలా మంచి ఆదరణ ఉందన్నారు.

## కాంతార: చాప్టర్ 1 బ్లాక్ బస్టర్ అవుతుంది

### ప్రీరిలీజ్ ఈవెంట్‌లో జూనియర్ ఎన్టీఆర్

కాంతారతో పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ అందుకున్న రిషబ్ శెట్టి తాజాగా కాంతార: చాప్టర్ 1తో రాబోతున్నారు. ఈ చిత్రాన్ని ఆయన స్వయంగా దర్శకత్వం వహించి, నటించారు. హోంబలే ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రం అక్టోబర్ 2న దసరాకు విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. జూనియర్ ఎన్టీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ మాట్లాడుతూ.. మా అమ్మమ్మ నాకు చిన్నప్పుడు నుంచే కొన్ని కథలు చెప్పడం మొదలు పెట్టింది. అప్పుడు నిజంగా జరుగుతుందా ఈ కథ నిజమేనా కాదా ? ఇలా ఎన్నో డౌట్లు. కానీ అవి బాగా నచ్చేవి. ఆవిడ చెప్పినప్పుడల్లా చాలా ఇంట్రెస్ట్ వచ్చేది. ఆ పింజుర్లి, గుడి ఘాట్ చిన్నప్పుడు నుంచి నాటుకు పోయింది. కానీ ఏనాడు అనుకోలేదు. చిన్నప్పుడు నేను విన్న ఆ కథల గురించి ఒక దర్శకుడు సినిమా తీస్తాడని. అతను మరెవరో కాదు నా బ్రదర్ రిషబ్ శెట్టి. నేను చిన్నప్పుడు విన్న కథ తెరపై చూసినప్పుడు నాకు మాటలు రాలేదు అన్నారు.

హీరో, దర్శకుడు రిషబ్ శెట్టి మాట్లాడుతూ ఎన్టీఆర్ నాకు ఫ్రెండు, బ్రదర్. ఆయనతో మాట్లాడుతున్నప్పుడు నాకు ఒక





బ్రదర్ తో ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. ఈ వేడుక హైదరాబాదులో జరుపుకోవడం, ఈ వేడుకకు ఎన్టీఆర్ రావడం చాలా ఆనందంగా ఉంది. తెలుగు ఆడియన్స్‌కి హృదయపూర్వక నమస్కారాలు. ఈ వేడుకకి వచ్చిన ఎన్టీఆర్‌కి థాంక్యూ సో మచ్. ఈ సినిమాకి మీరందరూ సపోర్ట్ చేసి మంచి విజయాన్ని అందించాలని కోరుకుంటున్నాను. తప్పకుండా అక్టోబర్ 2న ఈ సినిమాని అందరూ థియేటర్స్‌లో చూసి ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మైత్రి మూవీ మేకర్స్ నిర్మాత రవి, మైత్రి డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి, హీరోయిన్ రుక్మిణి వసంత్, కాస్ట్యూమ్ డిజైనర్ ప్రగతి శెట్టి, హోంబలే ఫిల్మ్స్ కో ఫౌండర్ చలువే గౌడ, పాటల రచయిత రాంబాబు గోసాల పాల్గొన్నారు.

## జనవరి 9న 'రాజా సాబ్'

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్‌లో రూపొందుతున్న 'రాజా సాబ్' ట్రైలర్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ కోసం రెబల్ ఫ్యాన్స్ పలు థియేటర్‌లలో హంగామా చేశారు. ప్రభాస్ ను ఒక హిప్నాటిస్ట్ ఓ భారీ హవేలీలోకి తీసుకెళ్తడంతో ట్రైలర్ ప్రారంభమవుతుంది. అక్కడ అనూహ్య ఘటనలు చోటు చేసుకుంటాయి. దానికి కారణం తాత (సంజయ్ దత్). సైకలాజికల్ గా అన్ని విద్యలు తెలిసి, ప్రేతాత్మలను నియంత్రిస్తూ బ్రెయిన్‌తో గేమ్ ఆడుకునే ఆ తాత శక్తిని ఎదుర్కోవడం అసాధ్యం. అభీ దేఖ్ లీజియో...' అంటూ ఆ దుష్టశక్తిని ఎదుర్కొనేందుకు రాజా సాబ్ గా హవేలీలోకి అడుగుపెడతాడు ప్రభాస్. వచ్చే ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 9న 'రాజా సాబ్' సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.



## పూలవనం (మొదటి పేజీ తరువాయి)

సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ విమలక్క, డిప్యూటీ మేయర్ శ్రీలత తదితరులు.. బతుకమ్మ పాటలకు మహిళలతో కలిసి నృత్యం చేశారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపి అనిల్ కుమార్ యాదవ్ తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా సచివాలయంపై 3డి మ్యాప్ లేజర్ షో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... బతుకమ్మ వేడుకలకు గిన్నిస్ రికార్డులు వచ్చేలా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కొంతమంది గతంలో బతుకమ్మ వేడుకల్లో డిస్కో డ్యాన్స్‌లు ఆడేవాళ్లు. డిస్కో డ్యాన్స్‌ల సంప్రదాయం ఇప్పుడు లేదు. పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలను కొనసాగిద్దాం అని పేర్కొన్నారు. కాగా, అందంగా అలంకరించిన బతుకమ్మలను పెద్ద ప్రదర్శనగా వెళ్లి 'గంగమ్మ ఒడి'కి చేర్చారు. బతుకమ్మ చుట్టూ,చప్పట్లు కొడుతూ, ఆట, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ట్యాంక్ బండ్ వద్ద 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో...' అంటూ బతుకమ్మ ఆడగా, వేలాది మంది ఒగ్గు కళాకారులు, డోలు చప్పుళ్లతో చేపట్టిన పలు సాంస్కృతిక కార్య క్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్య పర్యాటక ప్రాంతాలను వివరిస్తూ 'తెలంగాణ జరూర్ ఆనా' అంటూ హిందీలో పాటను ఆలపించారు. పలువురు కళాకారులు, మహిళలు డప్పుల దరువు వేశారు. డప్పులతో దరవుతో చేసిన పలు విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ట్యాంక్‌బండ్ వద్ద జరిగిన బతుకమ్మను వీక్షించేందుకు ట్యాంక్‌బండ్‌పైన ప్రత్యేక స్క్రీన్సను ఏర్పాటు చేశారు. ''తెలంగాణ బతుకమ్మా...ఓ..ఓ...విశ్వమంతా ఖ్యాతిగాంచెనే.. నా ఆడ బిడ్డల బతుకమ్మా.... '' అంటూ పల్లె నర్సింహా పాడిన పాటకు మహిళలు కూడా గొంతు కలిపారు.







## 'గత వైభవ' టీజర్ రిలీజ్



ఎస్ఎస్ దుశ్యంత్, అశికా రంగనాథ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఎపిక్ ఫాంటసీ డ్రామా 'గత వైభవ'. సింపుల్ సుని దర్శకత్వంలో సర్వెగర సిల్వర్ స్క్రీన్స్, సుని సినిమాస్ బ్యానర్స్ పై దీపక్ తిమ్మప్ప, సుని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్ ని రిలీజ్ చేశారు. చరిత్ర, పురాణాల నేపథ్యంలో రూపొందిన టీజర్ ఇది. ఎస్ ఎస్ దుశ్యంత్, అశికా రంగనాథ్ నటన ఆకట్టుకునేలా ఉంది. డైరెక్టర్ సింపుల్ సుని కథని విజువల్ వండర్‌గా ప్రజెంట్ చేశారు.

## హైలెస్సోలో సుడిగాలి సుధీర్





సుడిగాలి సుధీర్‌గా అందరికీ సుపరిచితుడైన సుధీర్ ఆనంద్ బుల్లితెర, వెండి తెర రెండింటిలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. అతని కొత్త చిత్రం ప్రారంభమైంది. ప్రసన్న కుమార్ కోట దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వజ్ర వారాహి సినిమాస్ బ్యానర్‌పై శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. ఇది వారి బ్యానర్‌కు ప్రొడక్షన్ నంబర్ 1, సుధీర్ ఆనంద్‌కు హీరోగా ఐదవ చిత్రం. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రంలో శివాజీ విలన్‌గా కనిపించబోతున్నారు. ఈ చిత్రానికి హైలెస్సో అనే ఆకట్టుకునే టైటిల్ పెట్టారు.

## ప్రియురాలికోసం యుద్ధం చేసే కథ 'శశివదనే'



రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్ జంటగా నటించిన చిత్రం 'శశివదనే'. గౌరీ నాయుడు సమర్పణలో ఏజీ ఫిలమ్స్ కంపెనీ, ఎస్.వి.ఎస్ స్టూడియోస్ బ్యానర్స్‌పై అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోడల సినిమాను నిర్మించారు. సాయి మోహన్ ఉబ్బన దర్శకత్వం వహించారు. అక్టోబర్ 10న రిలీజ్ కానున్న ఈ మూవీ ట్రైలర్‌ను విడుదల చేశారు.

'గల గల పారే గోదావరి గట్టుతో కళ కళలాడే అందమైన పల్లెటూరులో ఓ అమ్మాయిని చూడగానే తొలి చూపులోనే అబ్బాయికి ప్రేమ పడుతుంది. ప్రేమ ఆ చూపుతో మొదలైంది.. కాలం బొమ్మలా ఆగిపోయిందిఆమెతో పా నా మనసు కూడా మాయమైంది' అనే డైలాగ్ లతో ట్రైలర్ ఆకట్టుకుంటోంది.







## 3,98,982 మంది

(మొదటి పేజీ తరువాయి)

తుది ఓటరు జాబితాను విడుదల చేసినట్టు తెలిపారు. తుది జాబితా ప్రకారం నియోజకవర్గంలో 407 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం 3,98,982 మంది ఓటర్లు ఉన్నారని చెప్పారు. ఓటర్లు తమ పేర్లను ఈసిఐ వెబ్‌సైట్, సిఈఓ వెబ్‌సైట్, ఈఆర్ఓ కార్యాలయం, ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా పరిశీలించుకోవచ్చునని తెలిపారు. జులై 1, 2025 నాటికి 18 ఏళ్లు పూర్తిచేసుకున్న అర్హులందరూ ఇప్పటికీ ఓటరుగా నమోదు కాకపోతే ఫారం6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని కర్ణన్ సూచించారు. అదనంగా ఏర్పాటైన పోలింగ్ కేంద్రాల కారణంగా కొంతమంది ఓటర్లను సమీప పోలింగ్ కేంద్రాలకు మార్చినట్టు వెల్లడించారు. నామినేషన్ల చివరి తేదీ వరకు ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, అభ్యంతరాల కోసం ఫారం6, ఫారం7, ఫారం8 ద్వారా అవకాశం ఉంటుందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ కేంద్రానికి బూత్ లెవెల్ ఏజెంట్లను తప్పనిసరిగా నియమించాలని జిల్లా ఎన్నికల అధికారి కర్ణన్ సూచించారు. అనంతరం తుది ఓటరు జాబితా ప్రతులను పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ ఎన్. రవి కిరన్‌తో పాటు ముఠా జయసింహ, ఎ.శ్రీనివాస్ గుప్త(బిఆర్ఎస్), కె.సందేశ్ కుమార్ (బిఎస్‌సి), పొన్న వెంకటరమణ(బిజెపి), విజయ్ ముల్లంగి(ఆప్), ఎం.శ్రీనివాస్ రావు(సిపిఐ(ఎం), పి.రాజేశ్ కుమార్(కాంగ్రెస్), కె. జోగేందర్ సింగ్, బి.వై.శ్రీకాంత్(టిడిపి), సయ్యద్ ఖలీలుద్దీన్(ఎఐఎంఐఎం), తదితర పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



















Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com